# దారి దీపం

DAARI DEEPAM - RNI Title Code : APTEL 16175

మాసపత్రిక

సంపుటి 4 - సంచిక 2 | నవంబరు 2025 | వెల : రూ. 25



## భారత రాజ్యాంగ దినోత్సవం

### 2025 నవంబరు 26

ప్రత్యేక సంచిక

# SRI VENKATA KRISHNA EDUCATIONAL SOCIETY

OLD TOWN, TANUKU - 534 211. West Godavari District, A.P. Website : svke.net




## S.K.S.D. GROUP OF INSTITUTIONS

**S.K.S.D. MAHILA KALASALA UG AND PG (AUTONOMOUS)** Estd: 1982

Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram

Accredited by NAAC with "B++" Grade (4th Cycle)

Phone: 08819-222154 Email: womens.sksd@gmail.com

Courses Offered UG : B.A Honours—Economics

B.Com Honours – Computer Applications

BCA Honours

B.Sc Honours: Computer Science, Artificial Intelligence, Mathematics, Statistics, Physics, Chemistry, Botany, Microbiology, Zoology

Courses Offered PG : M.Sc., Organic Chemistry, M.Sc., Microbiology

**S.K.S.D. MAHILA KALASALA JUNIOR**

Estd: 1982

Affiliated to Board of Intermediate Education, AP

Phone: 08819 – 224243

Email: sksdmahilajunior@gmail.com

Courses offered:

GENERAL : MPC, BiPC, CEC, MEC, HEC,

VOCATIONAL : A&T, CSE, MPHW (F), CGT

**S.D. COLLEGE OF INFORMATION TECHNOLOGY (Co-Education)**

Estd: 2001

Phone: 08819 – 229742

Email: sditco@yahoo.co.in

Approved by AICTE, New Delhi

Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram

Courses offered: MCA, MBA

**SAROJINI DEVI COLLEGE OF D.Ed., (Co-Education)**

Estd: 2012

Phone: 08819 – 297245

Email: sarojinidevided@gmail.com

Approved by NCTE, Bangalore

Affiliated to C & DSE., Govt of A.P.,

Courses offered: D.El.,Ed.,

**VIVEKANANDA E.M., HIGH SCHOOL**

Affiliated to CBSE, New Delhi. Affiliation No: 130505 - Phone: 08819 – 241450/51/52

website: vgstnk.org Email: vgs.sksd@gmail.com Courses offered: Nursery to X




# Indian Public School

Nursery to x Class, Tanuku, 94403 09540, 88854 27774

డాక్టర్ హుస్సేన్ అహ్మద్ గారిచే తణుకులో **Indian English Medium School** ౨౦౦౨ సంవత్సరంలో స్థాపించడం జరిగింది. స్టేట్ సిలబస్‌తో నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యా బోధన. నైతిక విలువలతో కూడిన, కార్పోరేట్ స్థాయి విద్య. మధ్య తరగతి వారికి అందుబాటులో ఫీజులు.

“ఇది కేవలం విజయం కాదు.... నాణ్యమైన భవిష్యత్తుకు పునాది!”



# HARVEST
## CENTRE FOR LEARNING
## SENIOR SECONDARY +2
## JUNIOR COLLEGE

### మా విద్యార్థులు సాధించిన IIT, NIT, IIIT సీట్లు


**B.SAI CHARAN**
IIT- HYDERABAD
CSE


**B.SIDDHARTH**
IIT-MADRAS
ESE


**D SRINIVAS GOWTHAM REDDY**
IIT- HYDERABAD
MECHANICAL ENG.


**M NAGA YASWANTH**
IIT- HYDERABAD
COMPUTATIONAL ENG.


**N. CH. JASWANTH SAI**
IIT- GOWAHATI
ENG. IN PHYSICS


**P CHRISH SATWIK**
IIT- MADRAS
ENG. IN DESIGN


**B SANJAY**
IIT- ROORKEE
ECE


**B.MOKSHAGNA**
IIT- DHANBAD
CHEMICAL ENG.


**G.GANESH**
IIT- BHUVANESWAR
METALLURGY


**V.CHARAN GOPAL SWAMY**
IIT- KHARAGPUR
MINING


**P PREM VARDHAN**
IIT- PATNA
CIVIL


**N.RAGHAVENDRA NAVANEETH**
IIIT- HYDERABAD
CSE


**G.SAI KUMAR**
IIIT- HIMACHAL PRADESH
CSE


**N.V.SAI SRIKAR**
IIIT- NAGPUR
ECE


**N.PRAGNA SAI**
NIT-WARANGAL
BIO-TECHNOLOGY


**B.PRANEETHA**
NIT-WARANGAL
CHEMICAL ENG.


**P.MADHULIKA**
NIT-WARANGAL
CIVIL ENG.


**V. SAI DEEPAK**
NIT-WARANGAL
BIO-TECHNOLOGY


**N.HAMIKA**
NIT- NAGPUR
ARCHITECTURE


**N.VINDHYA**
NIT- SURATHKAL
CIVIL ENG.


**V. DEVARAJU**
NIT- ALAHABAD
CSE


**A.RAHUL SANJAY**
NIT- BHOPAL
MECHANICAL


**K.PRAVARDHAN**
NIT- TADEPALLIGUDEM
CIVIL ENG.


**J.SHIVAJI**
NIT- PUDUCHERRY
MECHANICAL


Near Mamata General Hospital, Khammam. 08742-295442, 92489 77752,60
harvestkhammam@gmail.com www.harvestpublicschool.com

నవంబరు - 2025

పేజీలు : 60

# దారి దీపం

మాసపత్రిక

సంపుటి : 4 - సంచిక : 2

డి.వి.వి.యస్.వర్మ

- సంపాదకులు

సంపాదక వర్గం

కొప్పర్తి వెంకటరమణమూర్తి

మందలపర్తి కిషోర్

డి.సోమసుందర్

డా॥ బి.రమేష్ చంద్రబాబు

వెల : 25 రూపాయలు

## ఈ సంచికలో..

**Part-1 :**

1) పీఠిక పఠనం - పీఠిక ప్రతిజ్ఞ - సంపాదకీయం 6

2) వైరుధ్యాల జీవితాల్లోకి అడుగు పెడుతున్నాం

- డా బి.ఆర్.అంబేడ్కర్ చారిత్రాత్మక ప్రసంగం 7

3) రాజ్యాంగ ముసాయిదా కమిటీ 14

4) రాజ్యాంగ రచనలో మహిళలు 16

5) రాజ్యాంగ సభ విశేషాలు 17

6) రాజ్యాంగ పరిషత్ కమిటీలు 18

7) ఇతర దేశాల నుంచి స్వీకరించినవి 18

**Part-2 :**

8) నెహ్రూ రాజ్యాంగ లక్ష్యాల తీర్మానం 19

9) రాజ్యాంగానికి పీఠిక ఒక ఆత్మ - మాడభూషి శ్రీధర్ 20

10) భారత రాజ్యాంగం - సంగ్రహ చిత్రం 22

11) భారత రాజ్యాంగంలోని షెడ్యూళ్లు 27

12) రాజ్యాంగ సంస్థలు - చట్టబద్ధ సంస్థలు 28

13) ముఖ్యమైన రాజ్యాంగ సవరణలు 33

**Part-3 :**

14) భారతదేశంలో ప్రాథమిక హక్కులు 34

15) అధికరణ 51-ఏ ప్రకారం ప్రాథమిక విధులు 36

16) ప్రభుత్వాలకు నిర్దేశించిన ఆదేశిక సూత్రాలు 37

17) భారత రాజ్యాంగ రచనా కాలక్రమం 38




18) యూనియన్ - రాష్ట్రాల అధికార విభజన 39

**Part-4 :**

19) రాజ్యాంగ పీఠికే సంగీత ఝరి - మల్లేపల్లి లక్ష్మయ్య 41

20) భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాలు

- కె.ఎస్.లక్ష్మణరావు 43

21) భారత రాజ్యాంగం-లౌకికతత్వం - ఫైజాన్ ముస్తఫా 46

22) రాజ్యాంగంలో సామ్యవాదం - యస్.మనోరమ 48

23) మన రాజ్యాంగంలో భారతీయత...!

- యోగేంద్ర యాదవ్ 49

24) భారత రాజ్యాంగం.. బౌద్ధం - పిళ్యా కుమారస్వామి 51

**Part-5:**

25) శ్రమ జీవుల 'ప్రజా రిపబ్లిక్' ఉద్యమం

- డి.వి.వి.యస్.వర్మ 54

26) దేశభక్తి - పాడుదమా స్వేచ్ఛా గీతం

- గురజాడ అప్పారావు, గంటేడ గౌరునాయుడు 56

**మీ విరాళాలను ఈ క్రింది అకౌంట్‌కు పంపండి**

దారి దీపం
మాసపత్రిక

**Daari Deepam**
Union Bank of India
Branch : TANUKU

**A/C No : 0554 1101 0000 054**
**IFSC code : UBIN0805548**
మీ పేరు విరాళం వివరాలను..
డాక్టర్ బి.రమేష్ చంద్రబాబు
నంబరుకు విధిగా
వాట్సాప్ మెస్సేజ్ పెట్టండి.
ఫోన్ నెంబరు 93971 14495

**వివరాలకు సంప్రదించండి :**

డా॥ బి.రమేష్ చంద్రబాబు, 34-15-1,
దొడ్డిపట్ల వారి తోట వీధి, తణుకు - 534211,
ప.గో.జిల్లా, ఏపీ - ఫోన్ : 93971 14495

దారి దీపం గత సంచికల కోసం :
**DVVSVARMA.COM**

Printer, Publisher and Owner Bhupatiraju Ramesh Chandrababu, Published from 34-15-1, Doddipatla Vaari Thota Veedhi, Tanuku - 534 211, AP. Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, 520 004. Editor : DVVS Varma.

సంపాదకీయం



### నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవం

# పీఠిక పఠనం - పీఠిక ప్రతిజ్ఞ

1947 ఆగస్టు 15లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. స్వతంత్ర భారతానికి తనదైన ఒక రాజ్యాంగం కావాలి. దీనికోసం రాజ్యాంగ సభ 1946 డిసెంబరు 9న ఏర్పడింది. రాజ్యాంగ ముసాయిదాపై 165 రోజులు చర్చించారు. మొత్తం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టింది. ముసాయిదా రచనా కమిటీకి డాక్టర్ అంబేద్కర్ చైర్మన్‌గా సారధ్యం వహించారు. ముసాయిదాకు 7,635 సవరణలు, ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 సవరణలను చర్చించి పరిష్కరించారు. వివిధ దేశాల రాజ్యాంగాల నుంచి ఉత్తమమైన వాటిని స్వీకరించారు. ఇంతటి రాజ్యాంగ మధనం జరిగి ఏకాభిప్రాయంతో 1949 నవంబరు 26 భారత రాజ్యాంగానికి ఆమోదముద్ర వేశారు. ప్రపంచంలో ఒక అతి పెద్ద రాజ్యాంగానికి రూపుదిద్దారు.

భారతదేశం వివిధ ప్రాంతాలు, భాషలు, వివిధ మతాలు, వేల సంఖ్యలో కులాలు ఉపకులాలు వున్న దేశం. ఇలాంటి దేశ ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగ రూపకల్పన చేయడం అంత తేలిక కాదు. జనాభా ప్రాతిపదికగా ప్రతి రాష్ట్రానికి అధికారంలో ప్రాతినిధ్యం పొందడానికి అనువైన పార్లమెంటరీ పద్ధతిని రూపొందించారు. రాష్ట్రాల హక్కులను కాపాడడానికి స్పష్టమైన అధికార విభజన చేశారు. ప్రజలకు ప్రాతినిధ్యం వహించే లోక్‌సభతోపాటు రాష్ట్రాల సభగా రాజ్యసభను ఏర్పాటుచేశారు. 22 భాషలను జాతీయ భాషలు చేశారు. మత విశ్వాసాలతో నిమిత్తం లేకుండా దేశ పౌరులందరికీ ప్రాథమిక హక్కులను కల్పించే లౌకిక రాజ్యాంగాన్ని తెచ్చారు. ఓటు హక్కు తో అందరినీ అధికార నిర్ణయంలో సమానత్వాన్ని కల్పించారు. ఇలా దేశంలో భిన్నత్వాన్ని కాపాడుతూ ఏకత్వాన్ని సాధించే రాజ్యాంగ రచన చేశారు.


రాజ్యాంగ పీఠికలో ప్రకటించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అన్న మూడు అంశాలు అవిభాజ్యాలు. సమానత్వం లేని స్వేచ్ఛ నిరుపయోగం అవుతుంది. సౌభ్రాతృత్వం లేని స్వేచ్ఛ, సమానత్వాలు అర్ధరహితం అవుతాయి. మన రాజకీయ పక్షాలు ఈ అంశాలను ఆకళింపు చేసుకోవాలి. కాని దేశ రాజకీయం పక్కదారి పట్టి అధికారమే పరమావధిగా నడుస్తున్నది. రాజ్యాంగం దేశ ప్రజలను ఐక్యం చేసే పద్ధతులను రూపొందిస్తే దానికి విరుద్ధంగా ఓట్లకోసం కుల, మత, ప్రాంతీయ, భాషాపరమైన విద్వేషాల చుట్టూ విభజన రాజకీయం సాగిస్తున్నారు. “రాజ్యాంగం ఎంత మంచిదైనా అది అమలు చేయాల్సిన వారు చెడ్డవారైతే అది చెరుపు చేస్తుందని “నవంబరు 26న రాజ్యాంసభలో డా అంబేద్కర్ చేసిన హెచ్చరికను మనం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

ఈ నేపథ్యంలో నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని అర్థవంతంగా సామూహిక “పీఠిక పఠనం-పీఠిక ప్రతిజ్ఞ “దినంగా నిర్వహించుకోవాలి. అన్ని విద్యాసంస్థలు విద్యార్థులకు రాజ్యాంగ విలువలను పరిచయం చేయడానికి పూనుకోవాలి. పౌర సమాజ సంస్థలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు రాజ్యాంగ విలువలకు విస్తృతప్రచారం సాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ❑

**- డి.వి.వి.యస్.వర్మ, సంపాదకులు, 85006 78977**

# వైరుధ్యాల జీవితాల్లోకి అడుగు పెడుతున్నాం

**రాజ్యాంగ ముసాయిదా పూర్తయిన సందర్భంగా**
**1949 నవంబరు 25న డా బి.ఆర్.అంబేడ్కర్ చారిత్రాత్మక ప్రసంగం**



## అధ్యకా..

1946 డిసెంబరు 9న మొట్ట మొదటగా సమావేశమైన నాటి నుంచి ఈ రాజ్యాంగ రచనా సభ నేటికి 2 సంవత్సరాల 11 నెలల 17 రోజులపాటు చర్చించింది. ఈ కాలంలో 11 సమావేశాలు జరిగాయి. మొదటి ఆరు సమావేశాల్లో ఆబ్జెక్టివ్స్ రిజల్యూషన్(ఆశయాల తీర్మానం), ప్రాథమిక హక్కులు, యూనియన్ (కేంద్ర రాజ్యాంగం, యూనియన్ అధికారాలు, ప్రొవిన్షియల్ (రాష్ట్రాల) రాజ్యాంగం, మైనార్టీలు, షెడ్యూల్ ఏరియాలు, షెడ్యూలు తెగలపై వివిధ కమిటీల నివేదికలు చర్చించాం.

ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది, పదకొండు సమావేశాల్లో ముసాయిదా రాజ్యాంగం గురించి చర్చించాం. ఈ 11 సమావేశాలు 165 రోజులు జరిగాయి. ఇందులో 114 రోజులు మనం ముసాయిదా రాజ్యాంగం గురించి మాట్లాడుకున్నాం. 29 ఆగస్టు 1947న ఈ రాజ్యాంగ రచనా సభ డ్రాఫ్టింగ్ కమిటీని ఎన్నుకొంది. డ్రాఫ్టింగ్ కమిటీ మొదటి సమావేశం ఆగస్టు 30న జరిగింది. 141 రోజులపాటు రాజ్యాంగ ముసాయిదా తయారు చేసేందుకు కృషి సల్పింది. రాజ్యాంగ సలహాదారు రూపొందించిన 243 ఆర్టికల్స్, 13 షెడ్యూళ్ల ప్రతిపై డ్రాఫ్ట్ కమిటీ కసరత్తు చేసింది. రాజ్యాంగ సభకు 315 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్ తొలి రాజ్యాంగ ముసాయిదాను సమర్పించింది. మొత్తం 7,635 సవరణలు ముందుంచగా అందులో 2.473 సవరణలు సభలో చర్చించాం.

రాజ్యాంగ రచనకు మా కమిటీ ఎక్కువ సమయం తీసుకుందని, ప్రజాధనం వృథా అవుతోందని విమర్శలు వస్తున్నందున నేను ఈ వాస్తవాలను వెల్లడించాల్సి వస్తోంది. రోమ్ తగలబడుతోంటే నీరో ఫిడేలు వాయిస్తున్నట్టుందన్న పై విమర్శలో సత్యమేమైనా వుందా ? ఇక, ఇతర దేశాల రాజ్యాంగ రచనకు ఆయా దేశాల రాజ్యాంగ రచనా సభలు తీసుకున్న సమయాన్ని లెక్కిద్దాం. అమెరికాలో 25 మే 1787న మొదలుపెట్టి నాలుగు నెలల కాలంలో అంటే 17 సెప్టెంబరు 1787 కల్లా రాజ్యాంగ రచన ముగించారు. కెనడాలో 10 అక్టోబరు 1864న మొదలై మార్చి 1867కు రాజ్యాంగ చట్టం చేశారు. ఇందుకు పట్టిన కాలం 2 సంవత్సరాల 5 నెలలు. మార్చి 1891లో ప్రారంభిస్తే 9 జూలై 1900 నాటికి, అంటే 9 సంవత్సరాలకు గాని ఆస్ట్రేలియా రాజ్యాంగం రూపొందలేదు. 1908లో ప్రారంభించి ఒక సంవత్సర కాల శ్రమతో 1909 సెప్టెంబరు 20 నాటికి దక్షిణాఫ్రికా తన రాజ్యాంగాన్ని రచించుకొంది. అమెరికా, దక్షిణాఫ్రికా రాజ్యాంగాల రూపకల్పనకంటే అధిక సమయం తీసుకున్నప్పటికీ, మనం కెనడా, ఆస్ట్రేలియా రాజ్యాంగాల రచనా కాలంతో పోల్చుకుంటే తక్కువ సమయం తీసుకున్నట్టే లెక్క. సమయంతో పోల్చే సందర్భంలో కూడా రెండు అంశాలను మనం పరిగణనలోకి తీసుకోవాలి.

**అందులో ఒక అంశం :** అమెరికా, కెనడా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల రాజ్యాంగాలు మన దేశ రాజ్యాంగంకన్నా చిన్నవి. మన రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్ వుండగా అమెరికా రాజ్యాంగంలో కేవలం ఏడు ఆర్టికల్స్ మాత్రమే వున్నాయి. అందులో మొదటి నాలుగు ఆర్టికల్స్‌లో 21 సెక్షన్స్ మాత్రం వుంటాయి. కెనడా రాజ్యాంగం 147 ఆర్టికల్స్, ఆస్ట్రేలియా రాజ్యాంగం 128 ఆర్టికల్స్, దక్షిణాఫ్రికా రాజ్యాంగం 153 ఆర్టికల్స్ కలిగి వున్నాయి.

**రెండో అంశం :** కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా, దక్షిణాఫ్రికా రాజ్యాంగ రచనాకర్తలు సవరణల సమస్యను ఎదుర్కొనలేదు. ఆ రాజ్యాంగాలు ప్రతిపాదించగానే ఎటువంటి సవరణల

సమస్యలు లేకుండా యథాతథంగా ఆమోదించారు. మరోవైపు మన రాజ్యాంగం 2,473 సవరణల చర్చను ఎదుర్కోవలసి వచ్చింది. అందువల్ల రాజ్యాంగ రచన ఆలస్యమైందన్న ఆరోపణ అసంబద్ధమైనది. ఇంత త్వరగా రాజ్యాంగ రచన పూర్తయినందుకు ఈ సభ తనను తాను అభినందించుకోవాలి.

డ్రాఫ్టింగ్ కమిటీ రచనా నాణ్యత విషయం గురించి వస్తే, నజీరుద్దీన్ అహ్మద్ అభిప్రాయంలో నాసిరకం, తక్కువస్థాయి. ఈ అభిప్రాయం కలిగి వుండే హక్కు ఆయనకుంది. డ్రాఫ్టింగ్ కమిటీకంటే తనకెక్కువ సామర్థ్యముందని ఆయన అభిప్రాయం. ఈ సభ డ్రాఫ్టింగ్ కమిటీలో ఆయననూ ఒక సభ్యునిగా ఎన్నుకొంటే మేం ఆయనను సాదరంగా ఆహ్వానించేవాళ్లం. కమిటీలో ఆయన లేకపోవడమన్నది మా తప్పు కాదు.

డ్రాఫ్టింగ్(రచనా) కమిటీని డ్రిఫ్టింగ్ (నీళ్లలో ఎటుబడితే అటు కొట్టుకొనిపోతున్న) కమిటీగా వర్ణించి ఆయన తన అసమ్మతిని తెలిపారు. అయితే నేర్పరితనంతో కూడిన వేగానికి(డ్రిఫ్ట్), నేర్పు లేని వేగానికి(డ్రిఫ్ట్) తేడా వుంది. పరిస్థితులకు అనుగుణంగా నేర్పుగానే ఈ కమిటీ కదిలింది. తెలియనిచోట కాక తెలిసిన చోటే చేపలవేట చేసింది. ఎటుబడితే అటు కొట్టుకుపోకుండా అన్వేషణతోనే కొనసాగింది. ఆయన ఏ ఉద్దేశంతో ఆ వ్యాఖ్య చేసినా దాన్ని మేం అభినందనగానే స్వీకరిస్తున్నాం. అనవసరమైన సవరణ ప్రతిపాదనలను తొలగించి అవసరమైన ప్రతిపాదనలను కమిటీ స్వీకరించింది. అలా చేయకపోవడం బాధ్యత రాహిత్యం, అగౌరవమైన చర్యే కదా ! అలా చేయడం పొరపాటైతే ఆ పొరపాటు సరిదిద్దుకొనేందుకు మాకు అభ్యంతరం ఏమీ లేదు.

ఒక్క సభ్యుడు మినహా మిగిలిన రాజ్యాంగ సభ అంతా మా కమిటీ పనితీరుపై సంతృప్తికరంగా అభినందనీయంగా వున్నందుకు సంతోషిస్తున్నాం. ఓ వైపు యావత్ సభ, మరోవైపు మా కమిటీ సభ్యుల అభినందనల వెల్లువ నన్ను ముంచెత్తింది. వారికి ఏ విధంగా కృతజ్ఞతలు చెప్పాలన్నా, నాకు సరైన మాటలు దొరకటం లేదు. షెడ్యూల్డు కులాల ప్రయోజనాలు పరిరక్షించే ఏకైక ప్రయోజనంతోనే నేను ఈ సభలో అడుగుపెట్టాను. అత్యంత బాధ్యతాయుతమైన పనులను నాకప్పగిస్తారని ఊహించలేదు. డ్రాఫ్టింగ్ కమిటీలో సభ్యునిగా ఎన్నుకున్నప్పుడు ఆశ్చర్యపడ్డాను. కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నప్పుడు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యాను. నిజానికి డ్రాఫ్టింగ్ కమిటీలో నాకంటే సమర్థుడైన మిత్రుడు అల్లాడి కుప్పుస్వామి అయ్యర్ వున్నారు. అయినప్పటికీ నా మీద నమ్మకం, విశ్వాసం వుంచి దేశానికి సేవ చేసేందుకు నన్ను ఎన్నుకొన్న ఈ సభకు నేనెంతగానో కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను (కరతాళ ధ్వనులు).

డ్రాఫ్టింగ్ కమిటీ కోసం ముసాయిదా ప్రతిని తయారు చేసిన రాజ్యాంగ సలహాదారు బి.ఎన్.రావుకు కూడా ఈ అభినందనల్లో వాటా చెందాలి. 141 రోజులపాటు విభిన్న దృక్పథాలను సహనంతో పరిశీలించి వాటిని సర్దుబాటు చేసుకునే సమర్థతతో, నిజాయితీతో నూతన సూత్రాలను ఎప్పటికప్పుడు ఆవిష్కరించిన మా డ్రాఫ్టింగ్ కమిటీలోని సభ్యులకు అభినందనలు చెందాలి.

చీఫ్ డ్రాఫ్ట్స్‌మన్ (ముఖ్య రాయసగాడు) ఎస్.ఎన్.ముఖర్జీకి మరింతగా ఈ అభినందనలు చెందాలి. అత్యంత క్లిష్టమైన ప్రతిపాదనలను సులభతరం చేసి లీగల్ సూత్రాల ప్రకారం వాటిని రూపకల్పన చేసిన ఆయన ప్రతిభ అనితరసాధ్యం. ఆయన నిరంతర కృషీవలుడు. ఈ సభ సేకరించుకొన్న విలువైన వ్యక్తి. ఆయన సహాయం లేకుంటే ఈ రాజ్యాంగ రచనకు మరిన్ని సంవత్సరాలు పట్టేది. ముఖర్జీ సిబ్బందిని ఈ సందర్భంగా మనం గుర్తించి గౌరవించాలి. అర్ధరాత్రులు దాటాక వారు చేసిన కష్టతరమైన శ్రమ గురించి నాకు తెలుసు. వారి శ్రమకు, సహకారానికి ధన్యవాదాలు (కరతాళ ధ్వనులు). ఇందులోని సభ్యులు ఒక గుంపుగా కాక, ఎగుడుదిగుడు రాళ్లతో కూడిన ఒక రోడ్డు పక్క కాలిబాటగా కాక, ఎవరికి వారే అన్న తీరున కాక.. వుండటంతో మా శ్రమ తప్పింది. లేకపోతే అయోమయ వాతావరణం నెలకొనేది. సభా కార్యక్రమాలు పద్ధతిగా, క్రమశిక్షణగా నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ సహకరించింది. అందువల్ల అభినందనలు ఆ పార్టీకి కూడా చెందాలి. పార్టీ క్రమశిక్షణకు సభ్యులందరూ లొంగి వుండకపోతే సభా కార్యకలాపాలు సజావుగా సాగేది కాదు. పార్టీ క్రమశిక్షణ సభ్యులను 'అవును' అని ఆమోదించే వారిగా మలచింది.

అదృష్టవశాత్తు తిరుగుబాటుదారులు వున్నారు. వారు కామత్, డా॥ పీఎస్ దేశముఖ్, సిధ్వ, ప్రొ॥ సక్సేనా, పండిట్ ఠాకూర్, దాస్ భార్గవ, ప్రొ॥ కె.టి.షా, పండిట్ హృదయనాథ్ కుంజ్రూలు. వారు లేవనెత్తిన అంశాలు సైద్ధాంతికమైనవి. వారు లేవనెత్తిన అంశాలు నేను అంగీకరించలేదంటే ఆ సలహాలు విలువైనవి కావని మాత్రం అర్థం కాదు. సభ నిర్వహణలో వారందించిన సేవలకు ధన్యవాదాలు. ఈ సందర్భంగా రాజ్యాంగాన్ని కేవలం యాంత్రికంగా ఆమోదించడం కాకుండా రాజ్యాంగ మౌలిక ఆదర్శాలను గురించి సవివరంగా పరిశోధించి చర్చించే అవకాశం కలిగింది.

చివరగా సభ కార్యకలాపాలను సజావుగా నిర్వహించిన సభాధ్యక్షులకు కృతజ్ఞతలు. ఈ సందర్భంగా మీరు చూపిన చొరవ, సమన్వయం సభికులెవరూ మర్చిపోలేరు. కొన్ని సందర్భాల్లో డ్రాఫ్టింగ్ కమిటీ సవరణలకు సాంకేతిక అంశాలు అడ్డు వచ్చిన సందర్భాల్లో నేనెంతో ఆందోళనకు గురయ్యాను. అయితే రాజ్యాంగ రచనా పద్ధతిని న్యాయ సాంకేతిక అంశాలు అడ్డుకోనివ్వకుండా సభాధ్యక్షులు చూపిన చొరవకు ధన్యవాదాలు. రాజ్యాంగానికి మద్దతుగా అన్ని అంశాలనూ సవివరంగా నా మిత్రుడు సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, టి.టి.కృష్ణమాచార్యులు మాట్లాడారు. కాబట్టి ఇక నేను ఆ అంశాల జోలికి పోను.

ఎందుకంటే ఒక రాజ్యాంగం ఎంత మంచిదయినా, అది అమలు చేయాల్సిన వారు చెడ్డ వారైతే అది చెడుపు చేస్తుంది. అదేవిధంగా ఒక రాజ్యాంగం ఎంత చెడ్డదైనా దాన్ని అమలు చేసేవారు మంచివారైతే, ఆ రాజ్యాంగం మంచే చేస్తుంది. రాజ్యాంగ ప్రవృత్తిపై పూర్తిగా రాజ్యాంగ ఆచరణ ఆధారపడి వుండదు. రాజ్యం యొక్క ముఖ్య అంగాలైన చట్టసభ వ్యవస్థ, అధికార వ్యవస్థ, న్యాయవ్యవస్థల గురించి రాజ్యాంగం చెబుతుంది. రాజకీయ పార్టీలు, వ్యక్తులు, వారి కోరికలు, రాజకీయాల వంటి అంశాలపైన రాజ్యం యొక్క ఈ ముఖ్య అంగాల పని తీరు ఆధారపడి వుంటుంది.

భారత ప్రజలు, వారి ఆకాంక్షలు. ఆశయాలు ఎలా వుండగలవో ఎవరు చెప్పగలరు ? తమ ఆశయాల సాధన కోసం వారు విప్లవ పద్ధతులను అవలంభిస్తారా ? ఒక వేళ వారు విప్లవ మార్గం అనుసరిస్తే, రాజ్యాంగం ఎంత మంచిదైనా అది కూలిపోతుందని చెప్పడానికి ప్రవక్తలేం దిగి రావాల్సిన అవసరం లేదు. ప్రజలు, రాజకీయ పార్టీలు అనుసరించే పద్ధతులు, మార్గాల గురించి తెలియకుండా రాజ్యాంగంపై ఎటువంటి తీర్పులూ తీర్చడం వ్యర్థం.

ప్రధానంగా కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీలు రెండూ రాజ్యాంగాన్ని ఖండించాయి. వారు రాజ్యాంగాన్నెందుకు ఖండిస్తున్నారు ? నిజంగా ఈ రాజ్యాంగమంత చెడ్డదా ? 'కాదు' అని చెప్పేందుకు నేను సంశయించను. శ్రామికవర్గ నియంతృత్వ సూత్రం ఆధారంగా రాజ్యాంగం కావాలన్నది కమ్యూనిస్టు పార్టీ ఆదర్శం. సోషలిస్టులకు రెండు అంశాలు కావాలి. సోషలిస్టులు అధికారంలోకి రాగానే ఎటువంటి పరిహారమూ చెల్లించకుండా వ్యక్తిగత ఆస్తినంతా జాతిపరం లేదా సమాజపరం చేయాలన్నది సోషలిస్టులు కోరే మొదటి అంశం. రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కులు పరిపూర్ణంగా వుండాలని, వాటికి ఎటువంటి పరిమితులు వుండకూడదని, అలా వుంటే ఒకవేళ వారు అధికారంలోకి రాలేకపోయినా, ఆ అపరిమిత స్వేచ్ఛను ఉపయోగించి కేవలం విమర్శించడానికే పరిమితం కాకుండా రాజ్యాన్ని కూలదోయవచ్చన్నది వారు ఆశించే రెండో అంశం. పైకారణాలతో వారు రాజ్యాంగాన్ని ఖండిస్తున్నారు. రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థలో కేవలం పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతి మాత్రమే ఉన్నతాదర్శ పద్ధతి అని నేను చెప్పబోవడం లేదు. పరిహారం ఇవ్వకుండా వ్యక్తిగత ఆస్తిని స్వాధీనం చేసుకోకూడదనే సూత్రం అత్యంత పవిత్రమైనదని, ఆ పద్ధతి నుంచి వైదొలగాల్సిన అవసరం లేదని నేను చెప్పలేదు. ప్రాథమిక హక్కులు పరిపూర్ణంగా వుండకూడదని, వాటిపై విధించిన పరిమితులు తొలగించకూడదని కూడా నేను చెప్పలేదు. నేను చెప్పాలనుకుంటుందల్లా రాజ్యాంగంలో పొందుపరచిన సూత్రాలు ప్రస్తుత తరానికి సంబంధించిన దృక్పథాలు, లేదా, ఒకవేళ ఈ ప్రకటన అతిశయోక్తి అనుకుంటే, ఇవి ఈ

**మన దేశంలో ప్రజాస్వామ్యం చాలా కాలం నుంచి లేకపోవడం వల్ల ప్రజాస్వామ్య భావన కొత్తగా వచ్చినట్లు భావించి, మన దేశంలాంటి దేశంలో ఈ ప్రజాస్వామ్యం నియంతృత్వంగా మారే ప్రమాదం వుంది. కొత్తగా జన్మించిన ఈ ప్రజాస్వామ్య శిశువు తన రూపాన్ని కోల్పోయి నియంతృత్వానికి చోటిచ్చే పరిస్థితి వుంది. ఏ మాత్రం పొరపాటు జరిగినా నియంతృత్వం వచ్చే ప్రమాదమే అత్యధికంగా కనబడుతోంది.**

రాజ్యాంగ రచనా సభ సభ్యుల అభిప్రాయాలు. ఈ అభిప్రాయాలను రాజ్యాంగంలో చేర్చినందుకు డ్రాఫ్టింగ్ కమిటీని ఎందుకు నిందిస్తారు? రాజ్యాంగ సభ సభ్యులను ఎందుకు నిందించాలి? అమెరికా రాజ్యాంగాన్ని రూపొందించటంలో ముఖ్యపాత్ర వహించిన రాజనీతిజ్ఞుడు థామస్ జెఫర్సన్ వెలిబుచ్చిన బలమైన అభిప్రాయాలు రాజ్యాంగ రూపశిల్పులు విస్మరించరానివి.

ఒక సందర్భంలో జెఫర్సన్ ఇలా అన్నారు : **"ఒక హక్కుగా ప్రతీ తరం ఒక ప్రత్యేక జాతిగా ఒకే విధంగా కలిసివుంటుంది. అయితే ఆ తరం మరొక దేశాన్ని.. ప్రజలను చూసే విధంగా తన తరువాతి తరాన్ని చూడకూడదు".** మరో సందర్భంలో ఆయనిలా అన్నారు : **జాతి కోసం ఏర్పరచిన సంస్థలు ప్రజలకు జవాబుదారీగా వుండాల్సినపుడు ఎట్టి పరిస్థితుల్లో వాటిని కదిలించకూడదు. మార్చకూడదు. ఎందుకంటే వాటిని నిర్వహించేవారు ప్రజల విశ్వాసం కోసం పనిచేస్తున్నారని చెప్పడం అభినందనీయమే. కానీ అది జాతి వ్యతిరేకం. కానీ మన పూజారులు, లాయర్లు, గత తరం వారు ఈ భూమిపై మహోన్నతులని, కనుక వారి చట్టాలను శిరసావహించాలనే సిద్ధాంతాన్ని మనపై రుద్దుతారు. వాటిని మార్చరాదంటారు. అదే విధంగా మనమూ చట్టాలను చేసి తరువాతి తరం వారిపై రుద్దుతాము. వాటిని వారు మార్చవీల్లేదంటాం. దీనర్థం ఏమంటే ఈ భూమి చనిపోయిన వారికే చెందినది కాని, బతికున్నవారికి చెందినది కాదని"** జెఫర్సన్ చెప్పింది పాక్షిక సత్యం కాదు. సంపూర్ణ సత్యమని నేనంటాను. నిస్సందేహంగా, ఈ సూత్రాన్నుంచి మన రాజ్యాంగ సభ వైదొలిగితే నిందకేకాదు, ఖండనకు అర్హమౌతుంది. అయితే మనం ఈ సూత్రాన్నుంచి వైదొలగలేదు. ఇందుకోసం మనం రాజ్యాంగ సవరణ నిమిత్తం చేసిన ఆర్టికల్‌ను చూడాలి. కెనడా తరహాలో ఈ రాజ్యాంగమే అంతిమం. ఖచ్చితం అనే ముద్ర వేయకుండా సంయమనం పాటిస్తూ, అమెరికా, ఆస్ట్రేలియాల తరహాలో అసాధారణ విషయాలు, పరిస్థితులు నిర్వహించేందుకు సవరణ వీలు కల్పించే విధంగా అవకాశమిస్తూ, రాజ్యాంగాన్ని సవరించేందుకు సుగ

మమైన పద్ధతి ఏర్పరచాం.

ప్రపంచంలో ఎక్కడైనా మన రాజ్యాంగ సభ ఏర్పరచిన విధంగా సులభతరమైన రాజ్యాంగ సవరణ విధానం వుందేమో చూపాలని నేను విమర్శకులకు సవాలు విసురుతున్నాను. రాజ్యాంగంలోని ఒక అంశాన్ని నేను ప్రస్తావించదలచుకున్నా. కేంద్రీకృత రాజ్యంగా తీర్చిదిద్దామని, రాష్ట్రాలను మునిసిపాలిటీల స్థాయికి దిగజార్చామని తీవ్రమైన ఫిర్యాదు చేశారు. ఈ విమర్శ సరైనది కాదు. ఇది వాస్తవాన్ని వక్రీకరించడమే. రాజ్యాంగం ఏం ఆశిస్తుందో తెలుసుకోవడంలో విఫలం చెందడమే. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు ఏ ప్రాథమిక సూత్రంపై ఆధారపడి ఏర్పడతాయో అర్థం చేసుకోగలగాలి. సమాఖ్య సిద్ధాంతం ప్రాథమిక సూత్రమేమంటే, చట్టసభలు – అధికార వ్యవస్థలు కేంద్ర, రాష్ట్రాల మధ్య కేవలం చట్టాల ద్వారా విభజించబడవు. అవి రాజ్యాంగాన్ని బట్టి తమ వ్యవస్థల అధికారాన్ని పంచుకుంటాయి. రాజ్యాంగం చేసిందదే. మన రాజ్యాంగం ప్రకారం ఏ రాష్ట్రమూ తన చట్టసభల, అధికార వ్యవస్థల కోసం కేంద్రంపై ఆధార పడదు. ఈ వ్యవహారంలో కేంద్రమూ, రాష్ట్రాలూ సమానంగానే వుంటాయి. ఇటువంటి రాజ్యాంగాన్ని కేంద్రీకృత వ్యవస్థ ప్రోత్సహించలేదని ఎలా అనగలరు ? అయితే రాజ్యాంగం కేంద్రానికి అత్యధికంగా చట్టసభలు, అధికార వ్యవస్థల పని తీరుకు ఆస్కారమిచ్చిందని, ఇది ఇతర సమాఖ్య రాజ్యాంగాలు ఇచ్చిన అధికారాలకంటే అధికమని అనిపించవచ్చు. అవశేష అధికారాలు(రెసిడ్యుయరీ పవర్స్) కేంద్రానికే ఇచ్చారని, రాష్ట్రాలకు ఇవ్వలేదని అనిపించవచ్చు. అయితే సమాఖ్య స్వభావసారం ఇది కాదు. సమాఖ్య స్వభావసారంలో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఇంతకుముందు నేను చెప్పినట్లు కేంద్రమూ, రాజ్యాంగ విభాగాలలో చట్టసభల, అధికార వ్యవస్థల విభజన. ఈ సూత్రం మన రాజ్యాంగంలో పొందు పరచబడింది. ఇందులో ఏ సందేహమూ లేదు. అందువల్ల కేంద్ర పెత్తనంలో రాష్ట్రాలు వున్నాయన్నది అపోహ మాత్రమే. ఈ విభజన రేఖను కేంద్రం అతిక్రమించలేదు. అదే విధంగా న్యాయ వ్యవస్థ కూడా. ఎందుకంటే ఈ విధంగా ఒక మంచి వాక్యముంది – అదేమంటే : **“కోర్టులు మార్చగలవు. కాని, అవి ప్రత్యామ్నాయం కాలేవు. అవి ఇంతకు ముందటి వ్యాఖ్యానాలను తిరగ రాయగలవు. కొత్త చర్చ చేయగలవు. నూతన దృక్పథాలను ప్రవేశపెట్టగలవు. చిన్న కేసులను వేరు చేయగల గీతలను మార్చగలవు. అయితే దాటి పోలేని అడ్డుగోడలు కోర్టులకూ వున్నాయి. ప్రత్యేకించి ఇవ్వబడ్డ అధికారాలను తిరిగి అటూ ఇటూ కేటాయించి మార్చేందుకు వాటికి వీలుండదు. ఒకరికి సంపూర్తిగా కేటాయించిన అధికారాలను మరొకరికి కోర్టులు బదలాయించలేవు”.**

సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రీకృత రాజ్య వ్యవస్థ అన్న మొదటి చర్చ వీగిపోయింది. రాష్ట్రాలపై కేంద్ర పెత్తనం అనేది

**‘ఏ వ్యక్తీ తన గౌరవాన్ని కోల్పోయి, ఏ స్త్రీ తన శీలాన్ని కోల్పోయి. ఏ దేశమూ తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయి కృతజ్ఞతలు చెల్లించకూడదు. ఈ హెచ్చరిక ఇతర దేశం కన్నా భారతదేశానికి ఎంతగానో అవసరం. ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని విధంగా భారతదేశ రాజకీయాల్లో భక్తి, నాయకారాధన విపరీతంగా రాజ్యమేలుతున్నాయి. మతంలో భక్తి ఆత్మకు మోక్షం కలిగించవచ్చు. కానీ రాజకీయాల్లో భక్తి, నాయకారాధన దిగజారుడుతనానికి, నియంతృత్వానికి దారి తీస్తుంది.**

రెండో ఆరోపణ. ఈ ఆరోపణ పరిశీలించదగ్గది. కేంద్రానికి ఇటువంటి అధికారాలు ఇచ్చామని రాజ్యాంగాన్ని ఖండించే ముందు కొన్ని అంశాలను గమనంలో వుంచుకోవాలి. మొదటిది. ఈ అధికారాలు రాజ్యాంగంలో సాధారణ స్వభావంగా పొందుపర్చిన అధికారాలు కావు. ఎమర్జెన్సీ (అత్యవసర) కాలంలోనే ఉపయోగించే అధికారాలివి.

ఇక గుర్తుంచుకోవాల్సిన రెండో అంశం : అత్యవసర సమయాల్లో కేంద్రానికి ఇటువంటి అధికారాలు ఉండటాన్ని మనం నివారించగలమా ? అత్యవసర సమయంలో కూడా కేంద్రానికి ఇటువంటి అధికారాలుండటం అంగీకరించని వారు ఈ విషయంలో సమస్య ప్రాతిపదిక ఏమిటో స్పష్టమైన అవగాహన కలిగి వుండాలి. ఈ సమస్య గురించి 1935 డిసెంబరు “రౌండ్ టేబుల్” పత్రికలో ఒక రచయిత ఇలా స్పష్టంగా వివరించారు.

**“హక్కులు, అధికారాల సమ్మిళితంగా రాజకీయ వ్యవస్థలుంటాయి. ఇక్కడ ప్రశ్నేమంటే ఎవరి హక్కులు, అధికారాలు, అవి ఎంత వరకూ, ఏ స్థాయి వరకూ.. పౌరుడు విధేయంగా రుణపడి వుండవల్సిందేనా ? సాధారణ పరిస్థితులలో ప్రశ్న తలెత్తదు. ఒక వ్యక్తి ఒక చోట ఒక అధికారానికి లొంగి, మరోచోట నియమిత పద్ధతుల్లో మరో అధికారం వద్ద తన పని తాను చేసుకుంటూ వుంటాడు. సంక్షోభ సమయంలో, ఎవరి అధికారం కోసం వారి హక్కుల సంఘర్షణ తలెత్తవచ్చు. అప్పుడు నిజమైన (అంతిమ) విధేయతను విభజించలేమని స్పష్టంగా తెలుస్తుంది. చట్టాలను న్యాయపరంగా వ్యాఖ్యానించి, విధేయత సమస్యను నిర్ధారించి నిర్ణయించలేం. వాస్తవాలకు పరిమితమై చట్టం వ్యవహరించాలి. లేకపోతే చట్టం భ్రష్టుపడుతుంది. లాంఛనాలన్ని తొలగించి వేస్తే చివరకు మిగిలే ప్రశ్నేమిటంటే, పౌరుని అవశేష విధేయతను శాసించే అధికారమేమిటని ? కేంద్రమా ? లేక అందులో భాగమైన రాష్ట్రమా ?”** అసలు సమస్యకు ఆయువు పట్టేమిటన్న ప్రశ్నకు మనమిచ్చే సమాధానమే ఈ సమస్యకు పరిష్కారం.

అత్యవసర సమయంలో పౌరుని అవశేష విధేయత కేంద్రంపట్లే వుండాలని, రాష్ట్రాల పట్ల కాదని అత్యధిక ప్రజల అభిప్రాయంగా వుంటుంద నటంలో ఎటువంటి సందేహమూ లేదు. ఎందుకంటే ఏకీకృత లక్ష్యంతో దేశ ఆసక్తుల కోసం పనిచేయగలిగేది కేంద్రమే కాబట్టి. అందువల్లే అత్యవసర సమయాల్లో కేంద్రానికి కొన్ని విశేష అధికారాలు ఇవ్వడంలో అర్థముంది. ఈ అత్యవసర సమయ అధికారాలు రాష్ట్రాలపై విధించే బాధ్యత ఏమిటి ? వారి రాష్ట్ర ప్రాంతీయ ఆసక్తులను పరిగణనలోకి తీసుకుంటూనే, మొత్తంగా జాతి అభిప్రాయాలనూ, అసక్తులనూ పరిగణించాల్సి వస్తుంది. అంతకంటే మరేం వుండబోదు. ఈ సమస్యను అర్థం చేసుకోలేని వారే ఆరోపణలు చేస్తారు. నా మస్తిష్కం ఈ దేశ భవిష్యత్తు గురించి ఆలోచిస్తోంది. అందువల్ల నా భావాలను వెలిబుచ్చేందుకు నేను ఈ అవకాశాన్ని వినియోగించుకుంటున్నాను. 26 జనవరి, 1950 నుంచి భారతదేశం స్వతంత్ర దేశం కాబోతోంది. (కరతాళ ధ్వనులు) ఈ దేశ స్వాతంత్ర్యం భవిష్యత్లో ఎలా వుండబోతుంది ? ఏం కాబోతుంది ? స్వతంత్రాన్ని ఈ దేశం నిలబెట్టు కోగలుగుతుందా ? లేక తిరిగి స్వతంత్రం కోల్పోతుందా ? నా మదిలో మెదిలిన తొలి ప్రశ్న ఇదే. మన దేశం ఇంతకు ముందు స్వతంత్ర దేశం కాదని కాదు. ఒకప్పుడు వున్న స్వాతంత్ర్యాన్ని మన దేశం కోల్పోయింది. రెండోసారి కూడా ఈ దేశం స్వతంత్రాన్ని కోల్పోతుందా? ఈ ప్రశ్నే నన్ను భవిష్యత్తు పట్ల ఉద్వేగంగా అలోచింపజేసేట్లు చేసింది. గతంలో దేశం స్వాతంత్రం కోల్పోయిందన్న వాస్తవమే కాక ఆ స్వాతంత్రం కొందరు వ్యక్తుల శీలం లేని వ్యక్తిత్వం, ద్రోహాల కారణంగా జరిగిందన్న వాస్తవం నన్ను చలింపజేస్తోంది.

మహ్మద్ బిన్ ఖాసిం సింద్‌లపై దండయాత్ర చేసినపుడు దహర్ రాజు సేనాధిపతులు ఖాసిం ప్రతినిధులిచ్చిన లంచాలు మరిగి రాజుకు ద్రోహం చేశారు. జయచంద్రుడు మహ్మద్ ఘోరీని స్వయంగా ఆహ్వానించి పృథ్వీరాజును ఓడించేందుకు తానూ, సోలంకి రాజులు సహాయపడుతామని వాగ్దానం చేశాడు. హిందువుల కోసం శివాజీ పోరాడుతున్న సమయంలో ఇతర మరాఠా రాజులు మొగల్ చక్రవర్తుల సరసన చేరారు. బ్రిటీషు వారు సిక్కులపై దండెత్తినప్పుడు వారి సేనాధిపతి గులాబ్‌చంద్ ఉలుకూ పలుకూ లేకుండా చూస్తూ వుండిపోయాడు. 1857లో దేశంలో బ్రిటీషు వ్యతిరేక స్వతంత్ర సమరం మొదలైనప్పుడు సిక్కులు మౌన ప్రేక్షకులుగా చూస్తూ నిలబడ్డారు. చరిత్ర మరలా దానంతటదే పునరావృతం అవుతుందా ? ఈ ఆలోచన నన్ను ఉద్విగ్నుణ్ణి చేస్తోంది. మన పురాతన కులాలూ, వర్గాలు వంటి శత్రువులతోపాటు ఇప్పుడు భిన్న, వ్యతిరేక రాజకీయ ఆసక్తులు కలిగిన రాజకీయ పార్టీలు తోడవడంతో, ఆ వాస్తవ పరిస్థితులను గమనించి నాలో ఉద్విగ్నత మరింత బలపడుతోంది. భారతీయుడు తన దేశం

**భారతీయుడు తన దేశం కంటే కులాన్ని అధికంగా గౌరవిస్తాడా? లేక కులం కంటే దేశాన్ని అధికంగా గౌరవిస్తాడా? ఏమో నాకు తెలియదు. కానీ, రాజకీయ పార్టీలు దేశం కంటే తమ కులాన్నే అధికంగా గౌరవిస్తే, మన దేశ స్వాతంత్రం చిక్కుల్లో పడి, రెండోసారి, బహుశా ఎప్పటికీ తన స్వాతంత్ర్యాన్ని కోల్పోడం మాత్రం ఖాయం. ఈ పరిస్థితి రాకుండా మనం నిరంతరం జాగరూకతతో వ్యవహరించాలి. చివరి రక్తపుబొట్టు ధారపోసైనా సరే మనం మన స్వాతంత్రాన్ని పరిరక్షించుకోవాలి**

కంటే కులాన్ని అధికంగా గౌరవిస్తాడా ? లేక కులం కంటే దేశాన్ని అధికంగా గౌరవిస్తాడా ? ఏమో నాకు తెలియదు. కానీ, రాజకీయ పార్టీలు దేశంకంటే తమ కులాన్నే అధికంగా గౌరవిస్తే, మన దేశ స్వాతంత్రం చిక్కుల్లో పడి, రెండోసారి, బహుశా ఎప్పటికీ తన స్వాతంత్ర్యాన్ని కోల్పోడం మాత్రం ఖాయం. ఈ పరిస్థితి రాకుండా మనం నిరంతరం జాగరూకతతో వ్యవహరించాలి. చివరి రక్తపు బొట్టు ధారపోసైనా సరే మనం మన స్వాతంత్రాన్ని పరిరక్షించుకోవాలి.

26 జనవరి, 1950 నుంచి ఇండియా ప్రజాస్వామ్య దేశం అవుతోందంటే అర్థం. ఈ దేశంలో ప్రజల చేత, ప్రజల వలన, ప్రజల కొరకు ప్రభుత్వం ఏర్పడబోతోందని అర్థం. ఈ ఆలోచనే మరలా నా మస్తిష్కంలోకి వస్తోంది. ఈ దేశ ప్రజాస్వామ్య రాజ్యాంగానికి ఏం కాబోతోంది ? ఈ రాజ్యాంగాన్ని దేశం నిలబెట్టుకుంటుందా లేక కోల్పోతుందా? ఇది నాకు వెనువెంబడి వచ్చిన రెండో ఆలోచన. ఈ ఆలోచన మొదటి ఆలోచన వలే నన్ను ఉద్విగ్నభరితుణ్ణి చేస్తోంది. భారతదేశానికి ప్రజాస్వామ్యం గురించి ఇంతకుముందు చరిత్రలో తెలియదని కాదు. ఒకప్పుడు మన దేశం నిండా గణతంత్ర రాజ్యాలుండేవి. ఏకచ్ఛత్రాధిపత్య రాజ్యాలు ఉన్నప్పటికీ అవి కూడా ఎన్నికలతోనో లేదా అతి కొద్దిగానో వున్న రాజ్యాలు. అవి పరిపూర్ణమైన రాజ్యాలు కావు, పార్లమెంట్ గురించి పార్లమెంటరీ సంప్రదాయాల గురించి చరిత్రలో ఈ దేశానికి తెలియదని కాదు.

బౌద్ధ బిక్కు సంఘాల అధ్యయనాలు తెలిపేదేమంటే దేశ చరిత్రలో కేవలం పార్లమెంటే కాదు (నిజానికి బౌద్ధ సంఘాలే వాటంతటకవి పార్లమెంట్లు), నేడు ఆధునిక కాలంలో అనుసరిస్తున్న పార్లమెంటరీ సంప్రదాయ పద్ధతులన్ని ఆ నాడు వుండేవి. సీటింగ్ అరేంజ్‌మెంట్, మోషన్స్, రిజల్యూషన్స్, కోరం, విప్, బాలట్ ఓటింగ్, సెన్సూర్ మోషన్, రెగ్యులరైజేషన్, రెస్ జుడికటా, ఓట్ కౌంటింగ్.. వంటి నేటి పార్లమెంటరీ పద్ధతులను ఆనాడు బౌద్ధ సంఘాలు పాటించి చూపాయి. ఈ పార్లమెంటరీ పద్ధతులన్నింటినీ బుద్ధుడే తన భిక్కు సంఘాలలో

ప్రవేశపెట్టాడు. ఆనాడు దేశంలో వున్న గణతంత్రాల అసెంబ్లీల నుంచి ఆయన ఈ పార్లమెంటరీ పద్ధతుల సూత్రాలను అరువు తెచ్చుకున్నాడు. ఇటువంటి గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను భారతదేశం కోల్పోయింది. మరలా రెండోసారి కోల్పోతుందా? ఏమో ? మన దేశంలో ప్రజాస్వామ్యం చాలాకాలం నుంచి లేకపోవడం వల్ల ప్రజాస్వామ్య భావన కొత్తగా వచ్చినట్లు భావించి, మన దేశంలాంటి దేశంలో ఈ ప్రజాస్వామ్యం నియంతృత్వంగా మారే ప్రమాదం వుంది. కొత్తగా జన్మించిన ఈ ప్రజాస్వామ్య శిశువు తన రూపాన్ని కోల్పోయి నియంతృత్వానికి చోటిచ్చే పరిస్థితి వుంది. ఏ మాత్రం పొరపాటు జరిగినా నియంతృత్వం వచ్చే ప్రమాదమే అత్యధికంగా కనబడుతోంది. ప్రజాస్వామ్యం కేవలం ఒక రూపంగానే కాక ఒక వాస్తవంగా వుండాలంటే మనం ఏం చేయాలి ?

మొదటగా, మన సాంఘిక, ఆర్థిక లక్ష్యాలు సాధించాలంటే మనం రాజ్యాంగబద్ధ పద్ధతులకు కట్టుబడి వుండాలన్నది నా తీర్పు. రక్తపాత విప్లవ పద్ధతులను మనం వదులుకోవాలి. పౌర సహాయ నిరాకరణ, సత్యాగ్రహ పద్ధతులను వదిలేయాలి. అయితే, సాంఘిక ఆర్థిక లక్ష్యాలను చేరుకునేందుకు రాజ్యాంగ బద్ధ పద్ధతులు అందుబాటులో లేకపోతే రాజ్యాంగేతర పద్ధతులకు సర్వత్రా మద్దతు లభిస్తుంది. నిజానికి రాజ్యాంగ బద్ధ పద్ధతులు అందుబాటులో వున్నట్లయితే రాజ్యాంగేతర పద్ధతులకు మద్దతు లభించదు. రాజ్యాంగేతర పద్ధతులను మనం 'అరాచక వ్యాకరణం' (Grammer of anarchy)గా భావించాలి. వీటిని త్వరగా వదిలించుకోవాలి. అప్పుడే మనకు క్షేమం.

మనం పాటించాల్సిన రెండో అంశం జాన్ స్టువర్ట్ మిల్ చేసిన హెచ్చరిక. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన వారు ఆయన చెప్పినట్టు **"తమ స్వాతంత్ర్యాన్ని ఎటువంటి గొప్ప వ్యక్తి పాదాల వద్ద వుంచకూడదు. అదే విధంగా నమ్మకూడదు. అధికారం ఇవ్వకూడదు. అందువల్ల ఆ వ్యక్తి సంస్థలను/ వ్యవస్థలను మార్చివేసే అవకాశముంది".** దేశానికి జీవితాంతం సేవ చేసిన గొప్ప వ్యక్తికి కృతజ్ఞతలు చెల్లించడంలో తప్పులేదు. కృతజ్ఞతాస్తుతికి కూడా ఒక స్థాయి వరకూ మాత్రమే. డేనియల్ ఓ కన్నెల్ చెప్పినట్టు **"ఏ వ్యక్తీ తన గౌరవాన్ని కోల్పోయి, ఏ స్త్రీ తన శీలాన్ని కోల్పోయి, ఏ దేశమూ తన స్వాతంత్రాన్ని కోల్పోయి కృతజ్ఞతలు చెల్లించకూడదు".** ఈ హెచ్చరిక ఏ ఇతర దేశం కన్నా భారతదేశం వంటి దేశానికి ఎంతగానో అవసరం, ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని విధంగా భారతదేశ రాజకీయాల్లో భక్తి, నాయకారాధన విపరీతంగా రాజ్యమేలు తున్నాయి. మతంలో భక్తి ఆత్మకు మోక్షం కలిగించవచ్చు. కాని రాజకీయాల్లో భక్తి, నాయకారాధన దిగజారుడుతనానికి, నియంతృత్వానికి దారితీస్తుంది.

**మన సమాజంలో సమానత్వం లేదు. భారత సాంఘిక రంగంలో నిచ్చెన మెట్ల అసమానత్వ వ్యవస్థ వుంది. ఇందువల్ల కొందరు అధికులుగా, మిగిలిన వారు అల్పులుగా గుర్తించబడుతున్నారు. ఆర్థికరంగంలో అనంతైశ్వర్యాలతో కొందరు తులతూగుతుంటే బహుజనులు పేదరికంలో మగ్గిపోతున్నారు. 1950 జనవరి 26 నుంచీ మనం వైరుధ్యాల జీవితంలోకి అడుగిడుతున్నాం. రాజకీయాల్లో సమానత్వం వుంటుంది కానీ సాంఘిక ఆర్థిక రంగాలలో అసమానత్వం వుంటుంది.**

కేవలం రాజకీయ ప్రజాస్వామ్యంతోనే సంతృప్తి చెందరాదు అన్నది మూడో అంశం. మన రాజకీయ ప్రజాస్వామ్యాన్ని మనం సామాజిక ప్రజాస్వామ్యంగా పరివర్తన చెందించుకోగలగాలి. సామాజిక ప్రజాస్వామ్య పునాది లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం మనజాలదు.

సామాజిక ప్రజాస్వామ్యమంటే ఏమిటి? జీవితాదర్శాలుగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను గుర్తించి జీవన విధానంగా మార్చుకునేదే సామాజిక ప్రజాస్వామ్యం. ఈ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సూత్రాలు మూడూ విడదీయరాని అంశాలు. ఈ 'త్రిత్వ' అంశాలు ఒక దానితో ఒకటి పెనవేసుకున్నవి. వాటిని ఒక దానితో ఒకటి విడతీస్తే ప్రజాస్వామ్యం ఓడిపోతుంది. స్వేచ్ఛను సమానత్వం నుంచి, సమానత్వాన్ని సౌభ్రాతృత్వం నుంచి, అదేవిధంగా స్వేచ్ఛా సమానత్వాలను సౌభ్రాతృత్వం నుంచి విడదీయకూడదు. సమానత్వం లేని స్వేచ్ఛ బహుజనంపై అల్పజనుల ఆధిక్యతను స్థిరీకరిస్తుంది. సౌభ్రాతృత్వం లేని స్వేచ్ఛ, సమానత్వాలు తమ సహజ గుణాలు కోల్పోతాయి. అప్పుడు వాటిని అమలు చేసేందుకు ఒక పోలీస్ కానిస్టేబుల్ అవసరమవుతాడు.

భారత సమాజంలో రెండు అంశాలు పూర్తిగా లేవని మనం ముందుగా గుర్తించాలి. మొదటిది, మన సమాజంలో సమానత్వం లేదు. భారత సాంఘిక రంగంలో నిచ్చెన మెట్ల అసమానత్వ వ్యవస్థ వుంది. ఇందువల్ల కొందరు అధికులుగా, మిగిలిన వారు అల్పులుగా గుర్తించబడుతున్నారు. ఆర్థిక రంగంలో అనంతైశ్వర్యాలతో కొందరు తులతూగుతుంటే బహుజనులు పేదరికంలో మగ్గిపోతున్నారు. 1950 జనవరి 26 నుంచి మనం వైరుధ్యాల జీవితంలోకి అడుగిడుతున్నాం. రాజకీయాల్లో సమానత్వం వుంటుంది. కాని సాంఘిక ఆర్థిక రంగాలలో అసమానత్వం వుంటుంది.

రాజకీయాల్లో ఒక మనిషికి ఒక ఓటు. ఒక ఓటుకు ఒక విలువ అనే సూత్రాన్ని గుర్తిస్తున్నాం. కాని, మన సాంఘిక, ఆర్థిక నిర్మాణ రీత్యా మన సాంఘిక, ఆర్థిక జీవితంలో ఒక

మనిషికి ఒక విలువ అనే సూత్రాన్ని మనం నిరాకరిస్తూనే వుంటాం. ఈ వైరుధ్యాల జీవిత జీవనాన్ని మనం ఎంతకాలం కొనసాగిస్తాం? సాంఘిక ఆర్థిక జీవితంలో అసమానత్వాన్ని ఇంకా ఎంతకాలం మనం కొనసాగిస్తాం?

ఇలాంటి అసమానతలు కొనసాగడం ద్వారా మన రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తాం. సాధ్యమైనంత త్వరగా అసమానతల వైరుధ్యాన్ని పోగొట్టాలి. లేకుంటే ఎంతో కష్టపడి ఈ సభ రూపకల్పన చేసిన ప్రజాస్వామ్యం తేలి పోతుంది.

సౌభ్రాతృత్వ సూత్రాన్ని గుర్తించాలన్న అవసరాన్ని మనం గుర్తిస్తున్నాం. అంటే ఏమిటి ? భారతీయులమందరమూ ఒక్కటే అన్న భావనే సాంఘిక జీవితంలో ఐక్యత, సంఘీభావాన్ని ఈ సౌభ్రాతృత్వ సూత్రం కలిగిస్తుంది. ఈ భావన కలిగించడం అత్యంత కష్టతరమైన అంశం. ఈ భావన సాధించడం ఎంత కష్టమైనదో తెలిపేందుకు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా గురించి జేమ్స్ తన 'అమెరికన్ కామన్వెల్త్‌లో చెప్పిన కథ నుంచి మనం తెలుసుకోవచ్చు. జేమ్స్ మాటల్లోనే చెప్పాలంటే ఆ కథ ఇలా వుంది. 'కొన్నేళ్ల క్రితం అమెరికన్ ప్రొటస్టంట్ ఎపిస్కోపల్ చర్చి 300 ఏళ్ల సమావేశం జరిగింది. ప్రార్థనలో కొన్ని అంశాలను మార్చాలని ఆ సమావేశం నిర్ణయించింది. ప్రార్థనలో ఒక వాక్యం చేర్చాలని న్యూ ఇంగ్లాండుకు చెందిన ప్రసిద్ధ క్రైస్తవ మత బోధకుడు ప్రతిపాదించగా సమావేశం ఆమోదించింది.

ఆ వాక్యం "ఓ దేవుడా, మా జాతి(నేషన్)ని ఆశీర్వదించు". మరుసటిరోజు ఆ వాక్యాన్ని ప్రార్థనలో ప్రస్తావించినపుడు 'జాతి' అనే పదాన్ని భక్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. అందువల్ల ఆ పదాన్ని తీసివేసి "ఓ దేవుడా, యునైటెడ్ స్టేట్స్‌ను ఆశీర్వదించు" అని ప్రార్థనా వాక్యాన్ని మార్చారు. ఆ సమయంలో అమెరికా ప్రజలు తామంతా ఒకే 'జాతి' అని అంగీకరించడానికి సిద్ధంగా లేరు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రజలే తమను ఒక జాతిగా అంగీకరించడానికి సిద్ధంగా లేకపోతే, ఇక భారత దేశంలో ఆ పదాన్ని అంగీకరించడం ఇంకెంత కష్టమో ఒకసారి ఆలోచించండి. రాజకీయ స్పృహ కలిగిన భారతీయులు "భారత ప్రజలు" అనే పదాన్ని నిరసించి "భారత జాతి" అనే పదాన్ని కోరుకున్న విషయం నాకు తెలుసు. మనమంతా ఒకే జాతి అని భావించడం ద్వారా మనం ఒక పెద్ద భ్రమలో వున్నాం. వేల కులాలుగా విభజనకు గురైన ప్రజలు ఒకే జాతిగా ఎలా మనగలరు ? సామాజికంగా, మానసికపరంగా మనమింకా ఒకే జాతిగా మారలేదన్న వాస్తవాన్ని మనం ఎంత తొందరగా గుర్తిస్తే అంత మంచిది. అప్పుడే మనం ఒక జాతిగా రూపొందాలన్న స్పృహ కలిగి ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెడతాం.

కానీ, యునైటెడ్ స్టేట్స్‌కంటే కూడా మన దేశంలో ఈ వాస్తవాన్ని గుర్తించడం చాలా కష్టం. అమెరికాలో కులం లేదు. ఇండియాలో కులాలున్నా కులాలు జాతి వ్యతిరేకం. ఎందుకంటే మొదటగా అవి సామాజిక జీవితంలో విడివిడిగా వుండేందుకు ప్రజలను ప్రోత్సహిస్తాయి. ఎందుకంటే అవి అసూయను, పరస్పర విద్వేషాన్ని కలిగిస్తాయి. మనం ఒక వాస్తవ జాతిగా, రూపొందాలంటే మనం ఈ అడ్డంకులను అధిగమించాలి. ఒక జాతి ఏర్పడినపుడే సౌభ్రాతృత్వం సాధ్యమౌతుంది. సౌభ్రాతృత్వం లేని స్వేచ్ఛ, సమానత్వం గోడకు వేసిన సున్నంలాంటివి. మన ముందు భవిష్యత్‌లో మనకెదురయ్యే సవాళ్లివి. ఈ విషయాలు చాలా మందికి రుచించకపోవచ్చు.

ఈ దేశంలో రాజకీయాధికారం చాలా కాలంగా అల్పజనుల గుత్తాధికారంగా వుండి, బహుజనులను బరువులు మోసే పశు వుల్లా చూసింది. వారిని వధించింది. ఈ గుత్తాధిపత్యం బహుజనుల అభివృద్ధి అవకాశాలను దెబ్బ తీయటమే కాక వారి జీవితాన్ని, జీవనసారాన్ని పిండి పీల్చి పిప్పి చేసింది. ఈ పీడిత వర్గాలు పాలితులుగా వుండి అలిసిపోయారు. వారు తమను తామే పాలించుకోవాలన్న ఆత్రుతతో వున్నారు. పీడిత వర్గ ప్రజల్లో వస్తున్న ఈ స్వీయ స్పృహ వర్గ పోరాటం లేదా వర్గ యుద్ధానికి దారి తీయకముందే మనం మేల్కోవాలి. అటువంటి ఒక రోజు వచ్చిన నాడు మహా ప్రళయం సంభవిస్తుంది.


అబ్రహాంలింకన్ చెప్పినట్టు చీలిపోయిన ఏ ఇల్లూ (సభ) మనజాలదు. ఎక్కువ కాలం నిలబడలేదు. అందువల్ల పీడిత వర్గ ప్రజల ఆకాంక్షలను ఎంత త్వరగా మనం గుర్తించగలిగితే ఈ దేశానికి, దేశ స్వాతంత్రానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అంత మంచిది. సమస్త జీవన రంగాల్లో సమానత్వం, సౌభ్రాతృత్వం సాధించినప్పుడు అది సాధ్యం. అందువల్లే నేను స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం గురించి నొక్కి చెబుతున్నా. స్వాతంత్ర్యం సంతోషకరమే. కాని, ఈ స్వాతంత్ర్యం మనపై అనేక బాధ్యతలను వుంచింది.

ఇక ఇప్పటి నుంచి జరిగే తప్పులకు మనం బ్రిటీషు వారిని బాధ్యులు చేసి నిందించలేం. ఇప్పటి నుంచి జరిగే తప్పులకు మనమే బాధ్యులం అవుతాం. తప్పు పరిస్థితులు ఏర్పడే పెద్ద ప్రమాదం పొంచి వుంది. కాలం వేగంగా మారుతోంది. మన ప్రజలు వినూత్న భావజాలాలతో కదులుతున్నారు. ప్రజల చేత ప్రభుత్వంతో ప్రజలు విసిగిపోయారు. ప్రజల కొరకు ప్రభుత్వం కావాలంటున్నారు. ప్రజల చేత, ప్రజల వలన ప్రభుత్వం అనే అంశాల గురించి వారికంత ఆసక్తిలేదు. ప్రజలు ప్రజల చేత ప్రభుత్వం బదులు ప్రజల కొరకు ప్రభుత్వం కోరుకుంటారు.

**రాజ్యాంగ ముసాయిదా ప్రతిని ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల వలన ప్రభుత్వం అనే రాజ్యాంగంలో మనం. రాజ్యాంగాన్ని కాపాడాలంటే మన మార్గంలో ఎదురయ్యే దుష్టశక్తులను గుర్తించాలి. అలా చేయడమే దేశ సేవ. ఇంతకంటే వేరు మార్గం లేదు.** ❑

# రాజ్యాంగ ముసాయిదా కమిటీ

## డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, కమిటీ చైర్మన్



- భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధికెక్కిన బాబాసాహెబ్ అంబేడ్కర్ ఒక న్యాయవేత్త, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘ సంస్కర్త. అంబేడ్కర్ 1891లో జన్మించారు.
- 1912లో బొంబాయి విశ్వ విద్యాలయం నుంచి ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పొందారు.
- తరువాత బరోడా ప్రభుత్వంలో ఉద్యోగం
- 1913లో అమెరికాలోని కొలంబియా యునివర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు.
- 1927లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా నామినేట్ అయ్యారు.
- 1930లో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.
- దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత 1947లో మొదటి న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.
- రాజ్యాంగ సభ చర్చల్లో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు.
- అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు ఉండాలన్నదే అంబేడ్కర్ సిద్ధాంతం.
- "రాజకీయ ప్రజాస్వామ్యం కొనసాగాలంటే, సామాజిక ప్రజా స్వామ్యం పునాదిగా ఉండాలి. సామాజిక ప్రజాస్వామ్యం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని జీవిత సూత్రాలుగా గుర్తించే జీవన విధానం" అని అంబేడ్కర్ చెప్పారు. వీటిని రాజ్యాంగంలో పొందుపరచడంలో కీలక పాత్ర పోషించారు.

## అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

- డ్రాఫ్టింగ్ కమిటీలో ప్రధాన సభ్యుడు కృష్ణస్వామి అయ్యర్ ఒక న్యాయవాది. 1929 నుంచి 1944 వరకు మద్రాస్ స్టేట్‌కు అడ్వకేట్ జనరల్‌గా వ్యవహరించారు.
- 1883లో నెల్లూరులో పుట్టారు.
- మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో చరిత్ర చదువుకున్నారు. లా చదివి న్యాయవాద వృత్తి చేపట్టారు.
- కృష్ణస్వామి అయ్యర్ డ్రాఫ్టింగ్ కమిటీలోనే కాక రాజ్యాంగ సభకు సంబంధించిన ఇతర కమిటీల్లోను వున్నారు.
- వివిధ దేశాల రాజ్యాంగాల గురించి, భారతదేశ న్యాయ వ్యవస్థ గురించి కృష్ణస్వామి అయ్యర్‌కు అపారమైన జ్ఞానం ఉందని అంబేడ్కర్ స్వయంగా అంగీకరించారు.
- "నా కన్నా మెరుగైన, సమర్థవంతులైన వ్యక్తులు.. నా స్నేహి తుడైన కృష్ణస్వామి అయ్యర్ లాంటి వాళ్లు డ్రాఫ్టింగ్ కమిటీ లో ఉన్నారు" అని అంబేడ్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ముగింపు ప్రసంగంలో ప్రస్తావించారు.
- రాజ్యాంగంలో ఉండాల్సిన పౌర హక్కులు, ప్రాథమిక హక్కుల గురించి బలంగా వాదించారు కృష్ణస్వామి అయ్యర్.
- లౌకికరాజ్య స్థాపన గురించి మాట్లాడుతూ, "మన విధానా లు, నిబద్ధత విషయంలో జాతి, మత లేదా ఇతర ప్రాతిపది కన వ్యక్తుల మధ్య లేదా వర్గాల మధ్య బేధాలు చూపకూ డదు" అని స్పష్టపరిచారు.
- 1953లో కన్నుమూశారు.

## గోపాలస్వామి అయ్యంగార్

- నరసింహ గోపాలస్వామి అయ్యంగార్.. రాజ్యాంగంలో ఆర్టికల్ 370 రాసింది ఈయనే.
- మద్రాసు ప్రెసిడెన్సీలోని తంజావూరు జిల్లాలో 1882లో అయ్యంగార్ జన్మించారు. ప్రెసిడెన్సీ కాలేజీ, మద్రాస్ లా

కాలేజీల్లో చదువుకున్నారు.

- అయ్యంగార్ బ్రిటిష్ ప్రభుత్వంలో ఇండియన్ సివిల్ సర్వీస్ ఆఫీసర్‌గా పనిచేశారు.
- స్వాతంత్రం వచ్చిన తర్వాత రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు.
- రాజ్యాంగ ముసాయిదా కమిటీలో సభ్యుడిగా ఎన్నికయ్యారు.
- ఇది ముగిసిన తరువాత 1948 నుంచి 1952 వరకు రైల్వే, రవాణా శాఖ మంత్రిగా నెహ్రూ క్యాబినెట్‌లో పనిచేశారు.

## కేఎం మున్షీ

- కన్నయ్యలాల్ మాణిక్‌లాల్ మున్షీ న్యాయవాది, రచయిత, జాతీయోద్యమ నాయకుడు. ఘనశ్యామ్ వ్యాస్ అనే కలం పేరుతో పలు రచనలు చేశారు.
- 'భారతీయ విద్యా భవన్'ను ఈయనే. 1938లో గాంధీ సహాయంతో దీన్ని ప్రారంభించారు.
- మున్షీ 1887లో గుజరాత్‌లో జన్మించారు.
- 1907లో ముంబై వెళ్లి లా పూర్తిచేశారు..
- 1916లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరారు.
- స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.
- రాజ్యాంగం ముసాయిదా కమిటీలోనే కాక, రాజ్యాంగ సభకు చెందిన పలు కమిటీల్లో సభ్యుడు కూడా.
- రాజ్యాంగ రచనలో భాగంగా ప్రాథమిక హక్కులు, పౌరసత్వం, మైనారిటీ హక్కుల చర్చల్లో కీలక పాత్ర పోషించారు.
- 1953 వరకు వ్యవసాయ, ఆహార మంత్రిగా సేవలు అందించారు.
- 1971లో తన 83 ఏట కన్నుమూశారు.

## మహ్మద్ సాదుల్లా

- సయ్యద్ మహ్మద్ సాదుల్లా న్యాయవాది. అస్సాం ముస్లిం లీగ్ నాయకుడు.
- 1885లో అస్సాంలోని గౌహతిలో జనించారు. గౌహతిలోని కాటన్ కాలేజీ, కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చదివి 1910లో న్యాయవాద వృత్తి చేపట్టారు.
- 1936లో బ్రిటిష్ ఇండియాలో కాంగ్రెసేతర పార్టీలతో కూటమి ఏర్పాటుచేసి అస్సాంకు తొలి ముఖ్యమంత్రి అయ్యారు.
- ఈశాన్య రాష్ట్రాల నుంచి డ్రాఫ్టింగ్ కమిటీకి ఎన్నికైన ఒకే ఒక్క సభ్యుడు సాదుల్లా. రాజ్యాంగ రచనలో పాలుపంచుకున్న ఒకే ఒక్క ముస్లిం సభ్యుడు.
- అస్సాం ఆర్థిక స్థిరత్వం, మైనారిటీ హక్కులను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు.
- 1955లో స్వస్థలం గౌహతిలో చనిపోయారు.

## బీఎల్ మిట్టర్

- పశ్చిమ బెంగాల్‌కి చెందిన బీఎల్ మిట్టర్.
- భారత్ రాజ్యాంగ రచనలో భాగంగా, దేశంలో ప్రిన్స్‌లీ స్టేట్స్ విలీనం కావడానికి నియమాలు, దేశ, రాష్ట్ర, జిల్లా పాలనకు సంబంధించిన అంశాలపై పనిచేశారు.
- అనారోగ్యం కారణంగా మిట్టర్ రాజీనామా చేయడంతో ఆ స్థానంలో ఎన్.మాధవరావు డ్రాఫ్టింగ్ కమిటీలోకి వచ్చారు.

## ఎన్ మాధవరావు

- న్యాయపతి మాధవరావు. మైసూర్ సివిల్ సర్వీస్ అధికారిగా పనిచేశారు.
- ఆయన లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్స్ సమావేశాల్లో పాల్గొన్నారు. 'భారత ప్రభుత్వ చట్టం 1935' రూపకల్పనలో పాలుపంచుకున్నారు.
- రాజ్యాంగంలో గ్రామ పంచాయతీలు, సమాఖ్య విధానానికి సంబంధించిన అంశాలపై పనిచేశారు.

## డీపీ ఖైతాన్

- దేవి ప్రసాద్ ఖైతాన్ న్యాయవాది, రాజకీయవేత్త. కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో లా చదువుకున్నారు.
- 1911లో 'ఖైతాన్ & కో' లా ఫర్మ్ వ్యవస్థాపకులు.
- ఇది భారతదేశంలోని పురాతన ప్రైవేటు న్యాయ సంస్థ.
- డ్రాఫ్టింగ్ కమిటీలో సభ్యుడిగా కొద్దికాలం రాజ్యాంగ రచనలో పాలుపంచుకున్నారు.
- 1948లో ఖైతాన్ మరణించడంతో టీటీ కృష్ణమాచారి ఆయన స్థానాన్ని భర్తీ చేశారు.

## టీటీ కృష్ణమాచారి

- తిరువల్లూర్ తట్టై కృష్ణమాచారి 1899లో మద్రాస్‌లో జన్మించారు. మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు.
- 1937లో మద్రాస్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి, 1942లో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి సభ్యుడిగా ఎన్నికయ్యారు.
- రాజ్యాంగ రచనలో భావప్రకటనా స్వేచ్ఛకు సంబంధించిన అంశాలపై పనిచేశారు.
- 1956 నుంచి 1958 వరకు, 1965 నుంచి 1966 వరకు కేంద్ర ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ❑

# రాజ్యాంగ రచనలో మహిళలు

రాజ్యాంగ పితామహుడిగా పిలువబడిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాయకత్వంలో ఏడుగురు మగ సభ్యులతో కూడిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ (డ్రాఫ్ట్ కమిటీ) రాజ్యాంగాన్ని తయారు చేసినా, భారత రాజ్యాంగ రూప కల్పనకు విశేషంగా తోడ్పడిన రాజ్యాంగ నిర్మాణ సంఘం(Constituent Assembly)లోని పదిహేను మంది మహిళా సభ్యుల సహకారం మర్చిపోరాదు.

### 1 అమ్ము స్వామినాథన్

ఆమె కేరళలోని ఒక ఉన్నత హిందూ కుటుంబంలో జన్మించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహిళా హక్కుల కోసం న్యాయవాదిగా మారారు. ఆమె 1917లో ఉమెన్స్ ఇండియా అసోసియేషన్ స్థాపించారు. ఆమె 1952లో లోక్ సభకు, 1954లో రాజ్యసభకు ఎన్నికయ్యారు.

### 2 దాక్షాయణి వేలాయుధన్

ఆమె భారతదేశంలో పట్టభద్రులైన మొదటి దళిత మహిళ. 1946లో రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల గురించిన చర్చలలో చురుకుగా పాల్గొనేవారు. 1945లో ఆమె కొచ్చిన్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు నామినేట్ అయ్యారు. 1946లో రాజ్యాంగ సభకు ఎన్నికైన మొదటి మరియు ఏకైక దళిత మహిళ.

### 3 బేగం ఐజాజ్ రసూల్

రాజ్యాంగ సభలో ఏకైక ముస్లిం మహిళ. ఆమె ఉత్తరప్రదేశ్ శాసనసభకు, రాజ్యసభకు ఎన్నికయ్యారు. మైనారిటీ హక్కులు, విద్యకు గణనీయమైన కృషి చేశారు. ఆమె చేసిన సాంఘిక కృషికి 2000లో ఆమె పద్మభూషణ్ పురస్కారం అందుకుంది.

### 4 దుర్గాబాయి దేశముఖ్

చిన్న వయసులోనే సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహ ఉద్యమాలలో చేరిన స్వాతంత్ర్య సమరయోధురాలు. విద్య, సంక్షేమం ద్వారా మహిళలకు సాధికారత కల్పించడానికి ఆమె ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఆ తర్వాత రాజ్యాంగ సభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. హిందూస్థానీని జాతీయ భాషగా ప్రతిపాదించారు. కుటుంబ కోర్టుల ఏర్పాటు కోసం వాదించారు.



తర్వాత ఆమె ప్రణాళికా సంఘానికి మొదటి మహిళా చైర్‌పర్సన్ అవ్వడమే గాక సామాజిక సంక్షేమ చట్టాలను రూపొందించడం లో కీలకపాత్ర పోషించారు. దేశంలో అక్షరాస్యత ప్రోత్సాహానికి చేసిన అసాధారణ కృషికి 1971లో దుర్గబాయ్ నాలుగవ నెహ్రూ సాహిత్య పురస్కారం అందుకున్నారు. 1975లో ఆమెకు పద్మ విభూషణ్ పురస్కారం లభించింది.

### 5 హంసా మెహతా

ఆమె సంస్కర్త, రచయిత్రి, విద్యావేత్త. బరోడాలోని ప్రగతిశీల కుటుంబంలో జన్మించారు. గాంధీ సూత్రాలకు అనుగుణంగా పనిచేసిన స్వాతంత్ర్య సమరయోధురాలు. ఆమె బాంబే శాసన సభలో పనిచేశారు. మహిళల హక్కుల కోసం అవిశ్రాంతంగా పనిచేశారు. ఐక్యరాజ్యసమితిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఆమె మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు.

### 6 కమలా చౌదరి

ఆమె శాసనోల్లంఘన ఉద్యమంలో చేరడానికి సంప్రదాయాన్ని ధిక్కరించారు. 1946లో ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. తర్వాత ఆమె తాత్కాలిక పార్లమెంటు, లోక్ సభలో పనిచేశారు. ఒక ప్రసిద్ధ రచయిత్రి. ఆమె కథలు మహిళల అంతర్గత ప్రపంచాన్ని ఆవిష్కరిస్తాయి.

### 7 లీలా రాయ్

భారతదేశంలోని తొలి మహిళా పత్రిక సంపాదకురాలు. ఆమె జయశ్రీ అనే పత్రిక ఎడిటర్. లీలారాయ్ స్వాతంత్ర్య ఉద్యమం

లో చురుకుగా పాల్గొని మహిళల అభ్యున్నతికి కృషి చేశారు. సుభాష్ చంద్రబోస్‌కు అత్యంత సన్నిహితురాలు. 1960లో, ఫార్వర్డ్ బ్లాక్(సుభాషిస్ట్) మరియు ప్రజా సోషలిస్ట్ పార్టీల విలీనంతో ఏర్పడిన నూతన పార్టీకి అధ్యక్షురాలుగా పనిచేశారు.

### 8 మాలతి చౌదరి

ఆమె ఉప్పు సత్యాగ్రహం సమయంలో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి గ్రామీణ వర్గాలకు విద్యను అందించడానికి తన భర్తతో కలిసి పనిచేశారు. సామాజిక సంస్కరణల కోసం అవిశ్రాంత న్యాయవాదిగా పనిచేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో అట్టడుగు ప్రజల ఉద్యమాలను సమీకరించడంలో చౌదరి చేసిన ప్రయత్నాలు కీలకమైనవి. ఆమె ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ ప్రకటనను నిరసిస్తూ ఖైదు చేయబడ్డారు.

### 9 పూర్ణిమ బెనర్జీ

ఆమె సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొన్న స్వాతంత్ర్య సమరయోధురాలు. రాజ్యాంగ సభలో లౌకిక విద్య గురించి మాట్లాడటమే గాక ప్రజల సార్వభౌమత్వాన్ని నొక్కి చెప్పారు.

### 10 రాజకుమారి అమృత్ కౌర్

ఆమె భారతదేశపు మొట్టమొదటి ఆరోగ్య మంత్రి. రాజ్యాంగ సభలో యూనిఫాం సివిల్ కోడ్, సార్వత్రిక ఓటు హక్కు కోసం వాదించారు. ఎయిమ్స్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ చైల్డ్ వెల్ఫేర్‌ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. ఆమె 1964లో మరణించినప్పుడు, ది న్యూయార్క్ టైమ్స్ ఆమెను 'తన దేశ సేవలో పాల్గొన్న యువరాణి' అని పిలిచింది.

### 11 రేణుకా రే

ఆమె మహిళల చట్టాల్లోని లోపాలను ఎండగడుతూ డాక్యుమెంట్‌ను రచించారు. రాజ్యాంగ సభల సభ్యురాలుగా కీలక పాత్ర పోషించారు. తర్వాత పశ్చిమ బెంగాల్ సహాయ, పునరావాస మంత్రిగా, లోక్‌సభ ఎంపీగా పనిచేశారు.

### 12 సరోజిని నాయుడు

భారతదేశపు కోకిలగా పిలువబడే సరోజిని నాయుడు ఒక కవయిత్రి. స్వాతంత్ర్య సమరయోధురాలు. భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించిన తొలి మహిళ. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించింది. మహిళల హక్కులు, సామాజిక సంస్కరణల కోసం వాదించింది. రాజ్యాంగ సభ సభ్యురాలిగా ఎన్నికైంది. లౌకికవాదం, సార్వత్రిక ఓటు హక్కుకు మద్దతుదారుగా భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసింది.

## రాజ్యాంగ సభ విశేషాలు

- స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం : 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు.
- రాజ్యాంగ సభ 11సార్లు 165 రోజులపాటు సమావేశమైంది. ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై చర్చించింది.
- రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణల ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది.
- భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26న సభలో ఆమోదించారు. 1950 జనవరి 24న సభ్యులు ఈ ప్రతిపై సంతకాలు పెట్టారు. మొత్తం 284 మంది సభ్యులు సంతకాలు చేశారు.
- భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చింది. ఆ రోజున రాజ్యాంగ సభ రద్దయి, భారత్ తాత్కాలిక పార్లమెంటుగా మారింది.
- 1952లో జరిగిన మొదటి సాధారణ ఎన్నికల తరువాత కొత్త పార్లమెంటు ఏర్పడే వరకు ఈ తాత్కాలిక పార్లమెంటు ఉనికిలో ఉంది. ❑

### 13 సుచేతా కృపలాని

ఆమె భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో సహాయపడింది. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది. పండిట్ నెహ్రూ "ట్రైస్ట్ విత్ డెస్టినీ" ప్రసంగానికి ముందు స్వాతంత్ర్య సమావేశంలో ఆమె వందేమాతరం కూడా పాడింది.

### 14 విజయ లక్ష్మీ పండిట్

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సోదరి. ఆమె స్వాతంత్ర్య పూర్వ భారతదేశంలో మొట్టమొదటి మహిళా క్యాబినెట్ మంత్రి. 1937లో స్థానిక స్వపరిపాలన, ప్రజారోగ్య మంత్రి పదవిని నిర్వహించారు.

### 15 అన్నీ మస్కరీన్

ఆమె రాజ్యాంగ ముసాయిదాకు దోహదపడింది. హిందూ కోడ్ బిల్లుపై పనిచేసింది. 1949లో ట్రావెన్‌కోర్ – కొచ్చిన్ ప్రభుత్వంలో ఆరోగ్యం, విద్యుత్ మంత్రిగా పనిచేసిన తొలి మహిళ మస్కరీన్. ❑

## రాజ్యాంగ పరిషత్ కమిటీలు

**రాజ్యాంగ నిర్మాణ పనుల నిర్వహణకు రాజ్యాంగ సభ మొత్తం 22 కమిటీలను నియమించింది. వీటిలో ఎనిమిది ప్రధాన కమిటీలు కాగా, మిగిలినవి చిన్న కమిటీలు.**

### మేజర్ కమిటీలు

- కేంద్ర రాజ్యాంగ కమిటీ : జహవర్‌లాల్‌నెహ్రూ
- కేంద్ర అధికారాల కమిటీ : జవహర్‌లాల్ నెహ్రూ
- రాష్ట్రాలతో సంప్రదింపుల కమిటీ : జవహర్ లాల్ నెహ్రూ
- రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ కమిటీ : రాజేంద్రప్రసాద్
- సారథ్య కమిటీ : రాజేంద్రప్రసాద్
- రాష్ట్రాల రాజ్యాంగాల కమిటీ : సర్దార్ వల్లభాయి పటేల్
- ప్రాథమిక హక్కులు, మైనారిటీ, గిరిజనులపై సలహా కమిటీ : సర్దార్ వల్లభాయ్ పటేల్. ఈ కమిటీలో అంతర్భాగంగా ఐదు ఉప కమిటీలను వేశారు.

➢ ఎ. ప్రాథమిక హక్కుల కమిటీ : జె.బి.కృపలాని
➢ బి. మైనార్టీల సబ్ కమిటీ: హెచ్.సి.ముఖర్జీ
➢ సి.ఈశాన్య రాష్ట్రాల సరిహద్దు గిరిజన ప్రాంతాలపై అస్సాంలో వేరు చేసిన ప్రాంతాలపై కమిటీ : గోపీనాథ్ బార్డోలాయ్
➢ డి.అస్సాం మినహా ఇతర వేరు చేసిన ప్రాంతాలపై సబ్ కమిటీ : ఎ.వి.ధక్కర్
➢ ఇ.నార్త్ వెస్ట్ ఫ్రాంటియర్ ట్రైబల్ ఏరియాస్ సబ్ కమిటీ

- ముసాయిదా కమిటీ : ఈ కమిటీని ఒక చైర్మన్, ఆరుగురు సభ్యులతో ఏర్పాటు చేశారు. చైర్మన్ : బి.ఆర్.అంబేద్కర్

### మైనర్, ఇతర కమిటీలు

- హౌస్ కమిటీ : పట్టాభి సీతారామయ్య
- చీఫ్ కమిషనర్ల ప్రావిన్సుల కమిటీ: పట్టాభి సీతారామయ్య
- రాజ్యాంగ ముసాయిదా ప్రత్యేక కమిటీ: అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
- క్రిడెన్షియల్ కమిటీ: అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
- ఫైనాన్స్ అండ్ స్టాఫ్ కమిటీ : రాజేంద్రప్రసాద్
- జాతీయ పతాక తాత్కాలిక కమిటీ : రాజేంద్ర ప్రసాద్
- రాజ్యాంగ పరిషత్ విధుల కమిటీ: జీ.వి.మౌలాంకర్
- సభా వ్యవహారాల కమిటీ: కె.ఎం.మున్షి
- భాషా కమిటీ: మోటూరి సత్యనారాయణ
- సుప్రీంకోర్టుపై తాత్కాలిక కమిటీ : ఎస్.వరదాచారియర్
- భాషా ప్రావిన్సులపై కమిషన్: ఎస్కే ధర్
- ఆర్థిక అంశాలపై ఎక్స్‌ఫర్ట్ కమిటీ: నళిని రంజన్ సర్కార్
- చీఫ్ కమిషనర్ ప్రావిన్సెస్‌ల కమిటీ : పట్టాభి సీతారామయ్య
- రాజ్యాంగ ముసాయిదా పరీక్ష ప్రత్యేక కమిటీ: జవరహర్ లాల్ నెహ్రూ
- ప్రెస్ గ్యాలరీ కమిటీ : ఉషానాథ్ సేన్
- పౌరసత్వంపై తాత్కాలిక కమిటీ : ఎస్.వరదాచారియర్ ❑


## రాజ్యాంగంలో ఇతర దేశాల నుంచి స్వీకరించిన కొన్ని ముఖ్యమైన అంశాలు

- **బ్రిటన్ :** పార్లమెంటరీ ప్రభుత్వం, చట్టబద్ధమైన పాలన, ఏకపౌరసత్వం, క్యాబినెట్ వ్యవస్థ, పార్లమెంటరీ అధికారాలు, ద్విసభ్యత్వం.
- **అమెరికా :** ప్రాథమిక హక్కులు, న్యాయ సమీక్ష అధికారం, స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రవేశిక, ఉప రాష్ట్రపతి పదవి.
- **కెనడా :** కేంద్రంతో కూడిన సమాఖ్య పాలన, సుప్రీంకోర్టు సలహా అధికార పరిధి, కేంద్రం యొక్క అవశేష అధికారాలు, కేంద్రం ద్వారా రాష్ట్రాల గవర్నర్ల నియామకం.
- **ఐర్లాండ్ :** ఆదేశిక సూత్రాలు, రాష్ట్రపతి ఎన్నికల విధానం, రాజ్యసభ సభ్యుల నియామకం.
- **ఆస్ట్రేలియా :** ఉమ్మడి జాబితా, పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల మధ్య అధికారాల విభజన, వాణిజ్యం, వాణిజ్య స్వేచ్ఛ.
- **సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) :** ప్రాథమిక కర్తవ్యాలు.
- **జర్మనీ :** అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కుల రద్దు.
- **ఫ్రాన్స్ :** గణతంత్రం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం యొక్క ఆదర్శాలు.
- **జపాన్ :** చట్టం యొక్క ప్రక్రియ.
- **దక్షిణాఫ్రికా :** రాజ్యాంగ సవరణ విధానం, రాజ్యసభ సభ్యుల ఎన్నిక విధానం. ❑

# రాజ్యాంగ పీఠికకు పునాది

## నెహ్రూ రాజ్యాంగ లక్ష్యాల తీర్మానం

భారత రాజ్యాంగాన్ని రూపొందించిన వారి ఉద్దేశాలు మరి యు ఆశయాలు. రాజ్యాంగసభ మొదటి సమావేశంలో, జవ హర్‌లాల్ నెహ్రూ "ఆబ్జెక్టివ్ రిజల్యూషన్, 1946"ను ప్రతిపాదించారు. స్వాతంత్ర్యం తర్వాత నూతన భారతదేశం రూపంలో రాజ్యాంగ రచయితలు సాధించాలని ఆకాంక్షించిన ఆశయాలకు ఇది ముందస్తు సూచనగా చూడవచ్చు.



### తీర్మానం యొక్క లక్ష్యాలు

- జవహర్‌లాల్ నెహ్రూ ఈ తీర్మానాలను డిసెంబరు 13, 1946న ప్రవేశపెట్టారు. అసెంబ్లీ ఈ తీర్మానాలను జనవరి 22, 1947న ఆమోదించింది.

### ఈ తీర్మానాల సారాంశం ఇలా ఉంది

- భారతదేశం సార్వభౌమాధికారం కలిగిన, స్వతంత్ర గణతంత్ర రాజ్యం.
- భారతదేశం పూర్వపు బ్రిటిష్ ఇండియన్ భూభాగం, భారతీయ రాష్ట్రాలు , బ్రిటిష్ ఇండియా వెలుపల ఉన్న అదనపు ప్రాంతాలు , యూనియన్‌లో చేరడానికి ఎంచుకున్న భారతీయ రాష్ట్రాలతో కూడిన యూనియన్‌గా ఉండాలి.
- యూనియన్‌లో భాగమైన భూభాగాలు స్వయంప్రతిపత్తి కలిగిన యూనిట్లుగా ఉంటాయి, యూనియన్‌కు నియమిం చబడినవి లేదా అందులో నియుక్తమైనవి తప్ప, ప్రభుత్వం , పరిపాలన యొక్క అన్ని అధికారాలు , బాధ్యతలను నిర్వర్తిస్తాయి.
- సర్వసత్తాక, స్వతంత్ర భారతదేశ అధికారాలు, ఆ అధికారం, అలాగే దాని రాజ్యాంగం ప్రజల నుండే ఉద్భవించాలి.
- భారతీయులందరికీ సామాజిక, ఆర్థిక , రాజకీయ న్యాయాన్ని హామీ ఇవ్వాలి, స్థానం, అవకాశాలలో సమానత్వం, చట్టం ముందు సమానత్వం, వ్యక్తీకరణ, నమ్మకం, విశ్వాసం, ఆరాధన, వృత్తి, సహవాసం, చర్య యొక్క ప్రాథమిక స్వేచ్ఛలు - చట్టం, ప్రజా నైతికతకు లోబడి ఉండాలి.
- మైనారిటీలు, వెనుకబడిన, గిరిజన వర్గాలు, పేదలు, ఇతర వెనుకబడిన వర్గాలకు మంచి రక్షణ కల్పించాలి.
- రిపబ్లిక్ యొక్క ప్రాదేశిక సమగ్రతను, భూమి, సముద్రం, గాలిపై దాని సార్వభౌమ హక్కులను నాగరిక దేశ న్యాయం, చట్టాలకు అనుగుణంగా కాపాడాలి.
- ప్రపంచశాంతి పురోగతికి, మానవాళి శ్రేయస్సుకు దేశం పూర్తిగా, ఇష్టపూర్వకంగా దోహదపడుతుంది.
- ఈ తీర్మానం సారాన్ని పునాదిగా చేసుకొని రాజ్యాంగ సభ తుదిరూపం ఇచ్చి భారత రాజ్యాంగ ప్రవేశికను ప్రకటించారు.

### లక్ష్యం గల సంకల్పం


డిసెంబరు 13, 1946న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ లక్ష్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇది రాజ్యాంగ నిర్మాణం కోసం భావన, మార్గదర్శక సూత్రాలను స్థాపించింది. చివరికి భారత రాజ్యాంగానికి ప్రవేశికగా రూపుదిద్దుకుంది. 1947 జనవరి 22న రాజ్యాంగ సభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ❑

# రాజ్యాంగానికి పీఠిక ఒక ఆత్మ



- మాడభూషి శ్రీధర్

వి ది పీపుల్ ఆఫ్ ఇండియా.. అనేమాట ఆంగ్లంలో తెలుగులో ఒక గొప్ప మంత్రం వలె నిలబడుతున్నది. ఈ పీఠిక కేవలం పీఠిక మాత్రమే కాదు. ఇది మన భారత రాజ్యాంగానికి పునాది. ఈ సారాంశం వంటి పీఠికను రాజ్యాంగ 'ప్రవేశిక' అనీ, లేక సంవిధాన 'ప్రస్తావన' అనేవారు. ఇది నిజానికి రాజ్యాంగా నికి ఒక మూలతత్వం గురించి పీఠిక వివరిస్తుంది. ఇది రాజ్యాంగం ఉపోద్ఘాతం అవుతుంది. మొత్తం రాజ్యాంగానికి ఇది ఒక ముందుమాట లేదా పరిచయం అనీ అంటారు. ఇది పౌర దీక్షా ప్రకటన. ఈ పీఠిక మన భారతీయుల లక్ష్యాల పట్టిక, బాధ్యతల హెచ్చరిక. మన సంవిధాన ప్రవేశిక, మనం దీక్ష వహించవలసిన ఆశయాల వేదిక. ఇదొక ప్రతిజ్ఞ. మన సంవిధానం లేదా రాజ్యాంగం ఈ పీఠికతోనే మొదలవుతుంది. మన సమాజం, ప్రజలు భారతదేశంపై పెంచు కున్న ఆకాంక్షలు, అనుకుంటున్న ఆశయాలు, ఇష్టపడుతున్న కోరికలు ప్రస్తావించే అద్భుతమైన వాక్యాలు ఇవి. స్పష్టమైన అర్థాలతో, పదాలతో, వాక్యాలతో మనకు అవగతం అవుతుంది. అర్థమవుతుంది. భారత రాజ్యాంగానికి పీఠిక ఒక ఆత్మ. మనసు, హృదయం. పరిపాలనా భవనానికి ఇది పునాది. విస్తృతమైన చర్చ తర్వాత ఇది చరిత్రగా రాజ్యాంగ సంవిధానం లో ఎదిగిం ది. 1949 నవంబరు 26న రాజ్యాంగ సభ పీఠికతో మొదలై మరికొన్ని అంశాలను అందులో చేర్చిన దశలో ఆమోదం పొం దింది. ఆ తరువాత అంటే రెండు నెలల తర్వాత 1950 జనవరి 26న సమగ్రంగా సంపూర్ణంగా అమలులో వచ్చి మన రిపబ్లిక్, గణతంత్రం ఆరంభమైంది.. మరో కొత్త చరిత్ర ప్రారంభమైంది. ఈ పీఠిక ఏ విధంగా పుట్టి పెరిగిందో ఇంతకు ముందున్న వాక్యాలలో వివరించడమైంది. జవహర్‌లాల్ నెహ్రూ రూపొందిం చి 1946 డిసెంబరు 13న రాజ్యాంగ సభలో ప్రవేశమైన తర్వా త రాజ్యాంగ నిర్ణాయకసభ తుది రూపంతో అందరి ఆమోదం పొందిన పీఠిక పునాది మీద దేశ చరిత్ర ఆరంభమైంది.



భారత రాజ్యాంగము

భారత ప్రజలమైన మనము మన భారతదేశాన్ని
సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర
రాజ్య వ్యవస్థగా నిర్మించేందుకు పవిత్రదీక్షతో తీర్మానించి
మన దేశ పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ
న్యాయాల్ని
ఆలోచనా భావప్రకటనా మతవిశ్వాస ఆరాధనా
స్వేచ్ఛను
హోదాల్లోనూ అవకాశాలలోను
సమానత్వాన్ని
సాధించేందుకు వ్యక్తి గౌరవాన్ని జాతి ఐక్యత సమగ్రతను కల్పించే
సౌభ్రాతృత్వాన్ని
పెంపొందించాలని మన రాజ్యాంగ నిర్ణాయక సభ లో
1949 నవంబర్ 26వ తేదీన ఈ రాజ్యాంగాన్ని
స్వీకరించి శాసనీకరించి ఆమోదించి
మనకు మనము సమర్పించుకుంటున్నాము

## స్వాతంత్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వాలు

ఈ పీఠికలో ఏమున్నాయి? నాలుగు వాక్యా లు అక్షరాలేనా? స్వాతంత్ర్యాన్ని, సమానత్వాన్ని, సౌహార్ద్ర, సౌభ్రాతృత్వాలనే అర్థం మెదడులోకి ఇంకి జీర్ణించి వస్తున్నాయా ? జీవితాశయమని తెలుసా, అవి ఒక జీవన విధానం అని అర్థమ వుతున్నదా ? అంబేద్కర్ తన చివరి ప్రసంగం లో అనేక అంశాలు వివరించారు. ఇవి సమాన త్వంతో కలిసి ఉండాలి. విడివిడి చేయలేం. సమానత్వం, స్వాతంత్ర్యం రెండూ సౌభ్రాతృ త్వం ఒకరికొకరితో పూవుల తీగలతో జంటగా తోడునీడగా ఉండాలని ఆశ. పెనవేసి ఉంటాయి. విడదీయ లేనివి. సమానత్వం లేకపోతే స్వాతంత్ర్యం ఉండగలుగుతుందా? ఒకరిద్దరు లేదా సంపన్నుల శక్తి కలిగిన వారి ఆధిపత్యంతో నెత్తిన ఎక్కి కూచుంటారు. బలహీన ప్రజలను ఈ డబ్బు అధికారంతో బానిసలుగా మారుస్తాయి. కనుక సమానత్వం లేని స్వాతంత్ర్యం ఉండదు. వీటికితోడు మరో కీలకమైన లక్షణం సౌభ్రాతృత్వం. ఇది ఏమిటో చాలా మంది ఆలోచించరు. అర్థం చేసుకోరు. అన్నదమ్ముల్లాగా ఉండాలని అర్థం. అదొక కలా లేక నిజమా అనిపించే సౌభ్రాతృత్వం ఉండాలి. ఒక చెట్టుకు తీగ అల్లుకుని పెనవేసు కోవడం వంటి సౌభ్రాతృత్వం అర్థం కావాలి. దాన్ని సాధించడం ఎట్లా ? ఇదే అంబేద్కర్ వివరంగా చెప్పిన తుది ప్రసంగం. సమానత్వం లేకుండా స్వాతంత్ర్యం లేనట్టే కదా. అది సమాజ సమపరిపాలనకు అది మరీ బహుదూరమే కదా.

## ప్రజాస్వామ్య గణతంత్రం

భారతీయ సంవిధానంలో పీఠిక స్వరూపంలో సర్వ సత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర దేశమని వర్ణించింది. అయితే ఆ తరువాత ఆ వాక్యానికి లౌకికవాద, సామ్యవాద పదాలను 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు.

## సర్వసత్తాక అంటే..

ఈ జాతి సొంతంగా తమను తాము పరిపాలన చేసుకోగల రని చెప్పడానికి భారతదేశం ఒక సర్వసత్తాక దేశం అని చెబు తున్నారు. బయటి వారెవరూ ఇంకెవరూ దేశ వ్యవహారాలను నిర్దేశించలేరు. కేంద్ర ప్రభుత్వం లేదా భారత రాజ్యాంగ సంవిధానం స్వయంగా ఈ దేశాన్ని నడిపిస్తుంది. అందుకు రాష్ట్ర

ప్రభుత్వాలు, కేంద్ర సంస్థలు, లేదా భారత ప్రభుత్వ భాగాలు, రాష్ట్ర కేంద్ర న్యాయస్థానాలు, వాని వాని పరిధులలో సక్రమంగ పనిచేయాలని దాని అర్థం. అది మన సత్తా. మన ప్రజాస్వామ్య సత్తా, జన సార్వభౌమ సంపూర్ణ సత్తా.

## మరో కీలకమైన పదం సామ్యవాదం

42వ రాజ్యాంగ సవరణకు ముందే రాజ్యాంగ సంవిధానంలో మరో రూపంలో స్వభావంలో, మొత్తం భాగాలలో, ప్రాథమిక హక్కులలో, మరికొన్ని ఆదేశిక సూత్రాల ద్వారా మన దేశం సామ్యవాదమని అర్థం చేసుకోవాలి. సామ్యవాదమంటే రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య సామ్యవాదమని అర్థం. సామ్యవాద లక్ష్యాలను ప్రజాస్వామ్య పద్ధతిలో, సహజ పరిణామగతిలో, అహింసాపరంగా సాధించాలి. సామ్యవాద దేశంలో సంపాదనను, సంపదను సమానంగా ప్రజలకు పంచాలి. అతికొద్ది మంది చేతుల్లో డబ్బు, పరపతి, సంపద ఉండిపోకూడదు. భూమి, పరిశ్రమల పెట్టుబడులపై ప్రభుత్వం నియంత్రణ చేస్తూ అందరికీ సమాన హక్కుగా అందవలసిన బాధ్యతలు ఇవి.

## మరొక మాట లౌకిక వాదం

లౌకిక దేశమంటూ ప్రజలకు, ప్రభుత్వానికి కేవలం రాజ్యాంగం, చట్టం న్యాయం ద్వారా రూల్ ఆఫ్ లా లో సమపాలనలో ఉపయోగిస్తూ వుండాలి. అదే 42వ సవరణలో చెప్పారు. సవరణ లేకపోయిన పీఠికలో చేర్చినా లేకపోయినా పరిస్థితిలో తేడా లేదు. ప్రజల మతాల ఆధారంగా ఎక్కువ తక్కువలు ఉండకూడదు. లేకపోతే సమానత ఏముంటుంది? అన్ని మతాల వారిని సమానంగా గౌరవించాలి కదా. ఈ దేశానికి అధికార మతమంటూ ఉండకూడదు. అధికారం లేని మతం అంటూ ఉండదు. మతానికి అధికారం ఏమిటి ? అది అర్థం చేసుకోవాలి, పాటించాలి. ప్రార్థనకు తేడా లేదు. పూజకు తేడా లేదు. పౌరులందరూ వారికి ఇష్టమున్న మతాన్ని నమ్మి, ఆచరించి, పెంపొందించుకోవచ్చు. అందుకు కొట్టుకోవలసిన అవసరం లేదు. ప్రాణాలు తీయడం ఎందుకు అని ఆలోచించాలి.

## అన్నిటికన్నా మూలమైంది 'ప్రజాస్వామ్య' లక్షణం

మనదేశంలో ప్రజలే ప్రభువులు, వారే స్వాములు. అందుకే మన దేశం ప్రజాస్వామ్య దేశం. ప్రజల నుండే పాలకులు ఎన్నికల విధానం ద్వారా ఒక ఓటు అనే సిద్ధాంతంపై ఎన్నుకోవాలి. ఒక వయోజనుడైన వ్యక్తి ఓటు మీద భారత ప్రజాస్వామ్యం ఆధారపడి ఉంది. భారతదేశ పౌరుడై, 18 ఏళ్ళు నిండిన ప్రతి వ్యక్తి, చట్టం ద్వారా నిలుపుదల లేని సందర్భంలో, ఓటు వేసే హక్కును సాధిస్తాడు. రాజకీయ, ఆర్థిక సామాజిక ప్రజాస్వామ్యం కూడా అసలైన అవసరం. గణతంత్రం అంటే దశాబ్దాలపాటు పదవిలో ఉండడమా మనది రిపబ్లిక్ దేశం. గణతంత్ర ప్రభుత్వం మనది. ప్రభుత్వ నాయకుడు అంటే ప్రధాని లేదా ముఖ్యమంత్రిని ప్రజలే ఓటు ద్వారా పరోక్షంగా ఎన్నుకుంటారు. వారు రాజులు కాదు. వారిది వారసత్వం కాదు. రాచరికంతో పనిలేదు. నియంతలు ఉండరు. ఉండకూడదు. ప్రజాస్వామిగా మాటలు మార్చుకుని నియంతలైతే, నియంత్రణలు అంటే అది న్యాయం కాదు. దాన్ని మళ్లీ ఓటింగ్ ద్వారానే ఆ నియంతని తొలగించాల్సిందే. ప్రభుత్వం అందరి ప్రజలది. ఏ ఒక్కరి సొంతం కాదు. ఒక పరిమిత కాలం వరకు ప్రజల ద్వారా నేరుగా గానీ, పరోక్షంగా గానీ, ప్రభుత్వ నాయకుడిగా ఎన్నిక అదే నిజమైన ప్రజాస్వామ్యం.

## అసలు కావలసింది పూర్తి నిజమైన 'న్యాయం'

మనదేశం తన పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించేందుకు నిరంతరం ప్రయత్నించడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆ న్యాయాలు రకరకాలుగా దొరకాలి. అందులో ఇవి కొన్ని సామాజిక న్యాయం అంటే కొందరు కులస్తులా సామాజిక న్యాయమంటే కొన్ని కులాల వారు, మతం వారు కేవలం న్యాయం అందుకోవడం న్యాయం కాదు. కుల, సంప్రదాయ, మత, వర్ణ, లింగ, స్థాన భేదాల ఆధారంగా ఎవరినీ ఎక్కువ తక్కువ చేసి చూడకూడదు. సమాజంలోని అన్ని రకాల దోపిడీలను, అన్ని రకాల వివక్షను నిర్మూలించడమే సామాజిక న్యాయం.

## ప్రజాస్వామిక న్యాయం

ఆర్థిక న్యాయం అంటే కొందరు కుబేరులా? ఇన్ని వందల కోట్ల కుచేలులా? ఆర్థిక న్యాయం ఏది? జీతాలు వేతనాలు, ఆస్తులు, ఆర్థిక హోదా ఆధారంగా స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసాలు ఎందుకు? కొందరు కుబేరుల ప్రపంచమైన ఒకరో ఇద్దరో సంపన్నులు కావడం జరిగితే అంతకన్నా అన్యాయం మరేది ఉంటుంది? సమానంగా సంపద పంచుతూ, ఆర్థిక సమానత్వం తెస్తూ, వస్తువుల తయారీ –పంపిణీలలో ఏకాధిపత్యాన్ని నిర్మూలిస్తూ, ఆర్థిక వనరులను వికేంద్రీకరిస్తూ, అందరికీ ఆర్థికంగా బాగుపడేందుకు సమాన అవకాశాలను అందివ్వడమే భారత ప్రభుత్వ లక్ష్యం కావాలని రాజ్యాంగ ధ్యేయం. అంబేద్కర్ ఆశయం. రాజ్యాంగ నిర్ణాయక సభలో పెద్దలందరూ సభ్యులందరూ కలిసి దాని కోసం పని చేయాలి. తద్వారా అందరికీ గౌరవంగా జీవనోపాధి సంపాదిం చుకునేందుకు అవకాశాలు అందాలి. బాగవుతుంది. ఆ పరంగానే దేశం బాగవుతుంది.

## రాజకీయ న్యాయం

సమానంగా, స్వేచ్ఛగా, న్యాయంగా అవకాశాలు ప్రజలకు కల్పిస్తూ వారిని రాజకీయాలలో పాల్గొనేలా చేయడం రాజకీయ న్యాయం. భయం, పక్షపాతం లేని రాజ్యం కావాలి. అందరికీ సమానంగా రాజకీయ హక్కులు సాధించడానికి పౌరులు ప్రయత్నం చేయాలి. ఎవరూ ప్రదానం చేయరు. బహుమతిగా దానం చేయరు. కష్టపడి సాధించాలి. ❑

# భారత రాజ్యాంగం - సంగ్రహ చిత్రం

**భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాలలో ఒకటి. 1950 జనవరి 26న దాని అమలు సమయంలో 22 భాగాలు, 8 షెడ్యూళ్లలో 395 అధికరణాలు, దాదాపు 1,45,000 పదాలు వున్నాయి. కాలక్రమంలో 395 అధికరణాలకు మరికొన్ని ఉప అధికరణాలు చేరాయి. సవరించిన రాజ్యాంగంలో ఒక ప్రవేశిక మరియు 470 ఆర్టికల్స్ ఉన్నాయి. వీటిని 25 భాగాలుగా 12 షెడ్యూల్స్‌గా పొందుపరిచారు.**




**భాగం I : యూనియన్ మరియు దాని భూభాగం - ఆర్టికల్స్ 1 నుంచి 4 వరకు**

- 1వ అధికరణ : దేశం పేరు, పరిధి
- 2, 3, 4 అధికరణాలు : నూతన రాష్ట్రాల ఏర్పాటు, చేర్చుకొను విధివిధానాలు

**భాగం II : పౌరసత్వం - ఆర్టికల్స్ 5 నుంచి 11 వరకు**

- 5వ అధికరణ : ఈ సంవిధానం ప్రారంభం నాటి పౌరసత్వం
- 6,7,8,9,10,11 అధికరణాలు : ఇతర పౌరసత్వ అంశాలు

**భాగం III : ప్రాథమిక హక్కులు-ఆర్టికల్స్ 12 నుంచి 35 వరకు**

- 12వ అధికరణ :
- 13వ అధికరణ : నిర్వచనము.
- 14వ అధికరణ : చట్టం ముందు అందరూ సమానులే.
- 15వ అధికరణ: మత, జాతి, కుల, లింగ, జన్మస్థానం కారణంగా వివక్షత నిషేధం.
- 16వ అధికరణ: ప్రభుత్వోద్యోగ వసతులలో సమానావకాశాలు
- 17వ అధికరణ : అస్పృశ్యత నిషేధం.
- 18వ అధికరణ : బిరుదులు రద్దు.
- 19వ అధికరణ : వాక్ స్వాతంత్ర్యం మొదలైన హక్కుల పరిరక్షణ.
- 20వ అధికరణ : నేరారోపణకు గురైన వారి హక్కులు
- 21వ అధికరణ : వ్యక్తి స్వాతంత్ర్యం, వ్యక్తి జీవనానుభవాల రక్షణ
- 21ఎ అధికరణ : విద్యను అభ్యసించు హక్కు
- 22వ అధికరణ : విచారణ లేని నిర్బంధానికి రక్షణ
- 23వ అధికరణ : మానవుల క్రయ విక్రయాల నిషేధం, నిర్బంధ కూలీల నిషేధం
- 24వ అధికరణ : కర్మాగారాలలో పిల్లల నియామకం, నిషేధం
- 25, 26, 27, 28, 29, 30 అధికరణాలు : మతపరమైన విశ్వాసాలకు, మత ప్రచారాలకు సంపూర్ణ స్వాతంత్ర్యం సంబంధించిన అంశాలు
- 31వ అధికరణ : ఉపసంహరింపబడినది.. కాపాడబడిన చట్టాలు
- 31ఎ అధికరణ : ఎస్టేట్స్ సేకరణ చట్టాలకు రక్షణ
- 31బి అధికరణ : కొన్ని చట్టాల పునరుద్ధరణ
- 31సి అధికరణ : ఆదేశిక సూత్రాలను అనుసరించి చేసిన చట్టాలకు రక్షణ
- 31డి అధికరణ : ఉపసంహరింపబడినది.
- 32వ అధికరణ : ప్రాథమిక హక్కుల రక్షణ పరిష్కారం
  32ఎ అధికరణ : ఉపసంహరింపబడినది
- 33వ అధికరణ : రక్షణ దళాలు, ప్రాథమిక హక్కులు
- 34వ అధికరణ : మార్షల్ లా అమలులో ఉన్నప్పటి చర్యలకు రక్షణ
- 35వ అధికరణ : ఈ భాగంలోని అంశాలపై చట్టాలు చేసే అధికారం.

**భాగం IV : ఆదేశిక సూత్రాలు - ఆర్టికల్స్ 36 నుంచి 51 వరకు**

- 36వ అధికరణ : నిర్వచనము
- 37వ అధికరణ : ఈ సూత్రములను అమలు బాధ్యత
- 38వ అధికరణ : ప్రజా సంక్షేమం, శ్రేయస్సుల కోసం సాంఘిక సంస్థలను స్థాపించుట
- 39వ అధికరణ : పరిపాలన విధానంలో రాజ్యం అనుసరించాల్సిన సూత్రాలు
- 39ఎ అధికరణ : సమాన న్యాయం, న్యాయ సహాయం
- 40వ అధికరణ : గ్రామ పంచాయతీల ఏర్పాటు
- 41వ అధికరణ : పనిపొందే హక్కు, చదువుకునే హక్కు, నిస్సహాయులకు ఆర్థిక సహాయం
- 42వ అధికరణ : పనివారికి పనికాలంలో పరిశుద్ధ వాతావరణం, ప్రసూతి సహాయం
- 43వ అధికరణ : పనివారికి జీవనభృతి తప్పనిసరి.
- 43ఎ అధికరణ : పనివారికి వారు పనిచేసే సంస్థలలో నిర్వహణాధికారం
- 43బి అధికరణ : సహకార సంస్థలకు ప్రోత్సాహం
- 44వ అధికరణ : సార్వత్రిక పౌరస్మృతి
- 45వ అధికరణ : పిల్లలకు ఉచిత నిర్బంధ చదువు
- 46వ అధికరణ : షెడ్యూల్డ్ తెగలకు, షెడ్యూల్డ్ కులాల వారికి ఇతర వెనకబడిన తరగతుల వారికి విద్యా ఆర్థికాభివృద్ధికి కృషి
- 47వ అధికరణ : పౌష్టిక ఆహారం, ప్రజారోగ్య స్థాయి పెంపు
- 48వ అధికరణ : వ్యవసాయం పశు సంవర్ధన
- 48ఎ అధికరణ : పర్యావరణ పరిరక్షణ, అడవుల పెంపకం వన్యప్రాణుల సంరక్షణ
- 49వ అధికరణ : పురావస్తు పరిరక్షణ
- 50వ అధికరణ : న్యాయశాఖను పరిపాలనా శాఖ నుంచి వేరుచేయుట
- 51వ అధికరణ : అంతర్జాతీయ శాంతి
- 51ఎ అధికరణ : ప్రాథమిక విధులు

**భాగం V: యూనియన్ ఆర్టికల్స్ 52 నుంచి 151 వరకు**

- 52వ అధికరణ : భారత రాష్ట్రపతి
- 53వ అధికరణ : యూనియన్ కార్యనిర్వహణాధికారం
- 54, 55, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 64, 65, 66, 67, 70, 71 అధికరణాలు : ఉప రాష్ట్రపతి ఎన్నిక విధానం – అర్హతలు – ప్రమాణం
- 72వ అధికరణ : క్షమాభిక్ష, శిక్షను నిలుపుచేయుట, తగ్గించుట, పరివర్తనం చేయుట
- 73వ అధికరణ : యూనియన్ కార్యనిర్వహణాధికార విస్తరణ
- 74వ అధికరణ : కార్యనిర్వహణలో రాష్ట్రపతికి మంత్రివర్గం సహకారం
- 75వ అధికరణ : మంత్రుల గురించిన వివరాలు
- 76వ అధికరణ : అటార్నీ జనరల్
- 77వ అధికరణ : భారత ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణ
- 78వ అధికరణ : రాష్ట్రపతికి అందించాల్సిన సమాచారంలో ప్రధానమంత్రి బాధ్యతలు
- 79వ అధికరణ : లోక్‌సభ ఏర్పాటు
- 80వ అధికరణ : రాజ్యసభ కూర్పు
- 81వ అధికరణ : లోక్‌సభ కూర్పు
- 82వ అధికరణ : ప్రతి జనాభా లెక్కల అనంతరం లోక్‌సభ సభ్యుల సంఖ్యలో సర్దుబాటు
- 83వ అధికరణ : లోక్‌సభ, రాజ్యసభ కాలవ్యవధి
- 84వ అధికరణ : పార్లమెంట్ సభ్యుల అర్హతలు
- 85వ అధికరణ : పార్లమెంట్ సమావేశాల ముగింపు, రద్దు
- 86వ అధికరణ : లోక్‌సభ, రాజ్యసభ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించే రాష్ట్రపతికి గల హక్కు, ఉభయ సభలకు సందేశాలను పంపించే హక్కు
- 87వ అధికరణ : రాష్ట్రపతి విశేష ప్రసంగం
- 88వ అధికరణ : ఉభయసభలలో మంత్రులకు, అటార్నీ జనరల్‌కు ప్రసంగించే హక్కు
- 89, 90, 91, 92 అధికరణాలు : రాజ్యసభ చైర్మన్, డిప్యూటీ చైర్మన్ గురించి
- 93, 94, 95, 96 అధికరణాలు : లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ గురించి
- 97 అధికరణ : చైర్మన్, డిప్యూటీ చైర్మన్, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల జీతభత్యాలు
- 98, 99, 100వ అధికరణాలు : పార్లమెంట్ కార్యాలయం సభ్యుల ప్రమాణం, ఓటింగ్ పద్ధతి
- 101, 102, 103, 104 అధికరణాలు : సభ్యుల అర్హతలు –అనర్హతలు–తొలగింపులు
- 105వ అధికరణ : సభ్యుల సభా హక్కుల మినహాయింపులు మొదలైనవి
- 106, 107 అధికరణాలు : సభ్యుల జీతభత్యాలు – బిల్లులు సమర్పించే పద్ధతి
- 109, 110, 111, 112, 113, 114,115, 116, 117, 118, 119వ అధికరణాలు : ద్రవ్యబిల్లు – బడ్జెట్, వార్షిక ఆర్థిక నివేదికల చర్చల విషయాలు
- 120వ అధికరణ : పార్లమెంట్‌లో ఉపయోగించాల్సిన భాష,
- 121వ అధికరణ : పార్లమెంట్‌లో జరిగే చర్చలను గురించిన ఆంక్షలు
- 122వ అధికరణ : పార్లమెంట్‌లో చర్చలపై

విచారణాధికారం కోర్టులకు లేదు

- 123వ అధికరణ : పార్లమెంట్ సమావేశాలలో లేనప్పుడు రాష్ట్రపతి ఆర్డినెన్సులు జారీ చేయు అధికారం

## సుప్రీంకోర్టు

- 124వ అధికరణం నుంచి 147వ అధికరణాలు : సర్వోన్నత న్యాయస్థానం ఏర్పాటు, న్యాయమూర్తుల నియామకాలు, కోర్టు అధికారాల పరిధి గురించి..

## కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్

- 148 నుంచి 151వ అధికరణాలు : భారత కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ విధులు, అధికారాలు, యూనియన్, రాష్ట్ర ప్రభుత్వ లెక్కల నివేదికలు

## భాగం VI : రాష్ట్రాలు-ఆర్టికల్స్ 152 నుంచి 236 వరకు

- 152 ,153, 154, 155, 156, 157, 158, 159, 160, 161, 162, 163, 164వ అధికరణాలు : రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం – విధులు అధికారాలు
- 165వ అధికరణ : రాష్ట్ర అడ్వకేట్ జనరల్
- 166వ అధికరణ : రాష్ట్ర ప్రభుత్వ వ్యవహార నిర్వహణ
- 167వ అధికరణ : గవర్నర్‌కు సమాచారం : ముఖ్యమంత్రి బాధ్యతలు
- 168వ అధికరణ నుంచి 177వ అధికరణ వరకు : శాసన సభ, శాసనమండలి ఏర్పాటు-సభ్యుల విధులు-సభాహక్కులు
- 178వ అధికరణ నుంచి 186వ అధికరణలు : శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ విధులు – సంబంధిత వివరాలు
- 187వ అధికరణ : ఉభయసభల కార్యాలయం
- 188వ అధికరణ నుంచి 194 అధికరణాలు : సభ్యుల ప్రమాణం – అనర్హతలు – సభాహక్కులు
- 195వ అధికరణ నుంచి 207 అధికరణాలు : రాష్ట్రాలలో ద్రవ్య బిల్లులు – చర్చలు
- 208వ అధికరణ : శాసనసభలో జరుగు కార్యక్రమాల సాధారణ విధానము
- 209వ అధికరణ : ఆర్థిక వ్యవహారాల గురించి రెగ్యులేషన్
- 210వ అధికరణ : శాసనసభలలో ఉపయోగించాల్సిన భాషలు
- 211వ అధికరణ : శాసనసభలలో చర్చలపై ఆంక్షలు
- 212వ అధికరణ : శాసనసభలలో జరుగు వ్యవహారాలపై ఏ విధమైన విచారణ జరిపే అధికారం కోర్టులకు లేదు
- 213వ అధికరణ : శాసనసభలు సమావేశంలో లేనపుడు గవర్నర్‌కు ఆర్డినెన్స్ జారీచేయు అధికారం రాష్ట్ర హైకోర్టులు
- 214వ అధికరణ నుంచి 237 అధికరణాలు : న్యాయ మూర్తుల నియామకాలు-బదిలీలు-హైకోర్టు అధికార పరిధి -దిగువ కోర్టులపై అజమాయిషీ తదితరాలు

## భాగం VII : మొదటి షెడ్యూల్‌లోని బి భాగంలోని రాష్ట్రాలు (రద్దు చేయబడ్డాయి) - ఆర్టికల్ 238

## భాగం VIII : కేంద్ర పాలిత ప్రాంతాలు - ఆర్టికల్స్ 239 నుంచి 242

- 239వ అధికరణ : యూనియన్ టెరిటరీస్ పరిపాలన.
- 239ఎ అధికరణ : కొన్ని యూనియన్ టెరిటరీలకు స్థానిక శాసనసభలు
- 239ఎఎ అధికరణ : ఢిల్లీ విషయంలో ప్రత్యేక ఏర్పాట్లు
- 239ఎబి అధికరణ : సంవిధాన పరిపాలన విఫలమైనచో ఇతర ఏర్పాట్లు
- 239బి అధికరణ : శాసనసభ విరామ సమయంలో శాసనా నికి బదులు ఆర్డినెన్సులు జారీ
- 240వ అధికరణ : రాష్ట్రపతికి యూనియన్ టెరిటరీస్‌పై అధికారం
- 241వ అధికరణ : యూనియన్ టెరిటరీలకు పై కోర్టులు
- 242వ అధికరణ: ఉపసంహరింపబడినది

## భాగం IX : పంచాయతీలు-ఆర్టికల్స్ 243 నుంచి 243(O)

- 243వ అధికరణ : నిర్వచనములు
- 243ఎ అధికరణ : గ్రామసభ
- 243బి అధికరణ : పంచాయతీల వ్యవస్థాపన
- 243సి అధికరణ : పంచాయతీల నిర్మాణము
- 243డి అధికరణ : స్థానముల కేటాయింపు
- 243ఇ అధికరణ : పంచాయతీల కాలపరిమితి
- 243ఎఫ్ అధికరణ : పంచాయతీ సభ్యత్వ అనర్హతలు
- 243జి అధికరణ : పంచాయతీల అధికారాలు, బాధ్యతలు
- 243హెచ్ అధికరణ : పన్నులు విధించు అధికారాలు, విధులు
- 243ఐ అధికరణ : పంచాయతీల ఆర్థిక పరిస్థితి – ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు
- 243జె అధికరణ : పంచాయతీ లెక్కల తనిఖీ
- 243కె అధికరణ : పంచాయతీ ఎన్నికలు
- 243ఎల్ అధికరణ : యూనియన్ టెరిటరీలకు వర్తింపు
- 243ఎమ్ అధికరణ : గ్రామ పంచాయతీ విధానం షెడ్యూల్డ్ ఏరియాస్‌కి వర్తింపు
- 243ఎన్ అధికరణ : అమలులో వున్న పంచాయతీ చట్టాల చలామణి
- 243ఒ అధికరణ : ఎన్నికల వివాదాలతో కోర్టులకు సంబంధం ఉండదు

## భాగం IXA : మునిసిపాలిటీలు - ఆర్టికల్స్ 243(P) నుంచి 243 (ZG) వరకు

**మున్సిపాలిటీలు**

- 243పి అధికరణ : నిర్వచనాలు
- 243క్యు అధికరణ : మున్సిపాలిటీల వ్యవస్థాపన
- 243ఆర్ అధికరణ : మున్సిపాలిటీల నిర్మాణము.
- 243ఎస్ అధికరణ : వార్డు కమీటిల నిర్మాణము వగైరా
- 243టి అధికరణ : సభ్యత్వములలో ప్రత్యేక కేటాయింపు
- 243యు అధికరణ : మున్సిపాలిటీల కాలపరిమితి
- 243వి అధికరణ : మున్సిపాలిటీల సభ్యత్వ అనర్హతలు
- 243డబ్ల్యు అధికరణ : మున్సిపాలిటీల సామర్థ్యతలు, అధికారాలు, బాధ్యతలు
- 243ఎక్స్ అధికరణ : పన్నులను విధుంచుట, విధులను ఏర్పరుర్చుట
- 243వై అధికరణ : ఫైనాన్స్ కమిషన్
- 243జడ్ అధికరణ : మున్సిపాలిటీ లెక్కల తనిఖీ
- 243జడ్ఎ అధికరణ : మున్సిపాలిటీల ఎన్నికలు
- 243జడ్బి అధికరణ : యూనియన్ టెరిటరీలకు వర్తింపచేయుట
- 243జడ్సి అధికరణ : వర్తింపులేని ప్రదేశాలు
- 243జడ్డి అధికరణ : జిల్లా ప్రణాళికా సంఘాల ఏర్పాటు
- 243జడ్ఇ అధికరణ : మెట్రోపాలిటన్ ప్రణాళికా సంఘం
- 243జడ్ఎఫ్ అధికరణ : అమలులో వున్న మున్సిపల్ చట్టాల చలామణి
- 243జడ్జి అధికరణ : ఎన్నికల వివాదాలతో కోర్టులకు సంబంధం ఉండరాదు

### భాగం IXB :

- 243జడ్హెచ్ అధికరణ : నిర్వచనాలు
- 243జడ్ఐ అధికరణ : సహకార సంస్థల ఏర్పాటు
- 243జడ్జె అధికరణ : మండలి, కారాలయ సభ్యుల సంఖ్య, కాల పరిమితి
- 243జడ్కె అధికరణ : మండలికి సభ్యుల ఎంపిక
- 243జడ్ఎల్ అధికరణ : మండల, మధ్యంతర యాజమాన్య విలంబన, అతిలంబన
- 243జడ్ఎం అధికరణ : సహకార సంస్థల ఖాతాల ఆడిట్
- 243జడ్ఎన్ అధికరణ : సాధారణ మండలి సమావేశాల నిర్వహణ
- 243జడ్ఓ అధికరణ : సభ్యులకు సమాచార హక్కు
- 243జడ్పి అధికరణ : రిటర్నులు
- 243జడ్క్యూ అధికరణ : నేరాలు, దండనలు
- 243జడ్ఆర్ అధికరణ : బహు రాష్ట్ర సహకార సంస్థలకు అనువర్తన
- 243జడ్ఎస్ అధికరణ:కేంద్రపాలిత ప్రాంతాలకు అనువర్తన
- 243జడ్టి అధికరణ : ప్రస్తుత చట్టాల కొనసాగింపు

### భాగం X : షెడ్యూల్డ్, గిరిజన ప్రాంతాలు - ఆర్టికల్స్ 244 నుంచి 244 A వరకు

- 244వ అధికరణ : షెడ్యూల్డ్, ట్రైబల్ ప్రాంతము పరిపాలన
- 244ఎ అధికరణ : స్వయంపాలిత రాష్ట్ర స్థాపన

### భాగం XI : యూనియన్ -రాష్ట్రాల మధ్య సంబంధాలు - ఆర్టికల్స్ 245 నుంచి 247 అధికరణాలు

- 245వ అధికరణ నుంచి 263 అధికరణాలు : శాసనాలను చేయుటలో పార్లమెంట్‌కు, రాష్ట్ర శాసనసభలకు ఉన్న అధికారపరిధి
- 246వ అధికరణ : పార్లమెంట్‌కు, శాసనసభలకు కేటాయించిన అంశాలు – జాబితాలు
- 247వ అధికరణ: అదనపు కోర్టులను స్థాపించు అధికారం
- 248 అధికరణం నుంచి 260 అధికరణాలు: పార్లమెంటుకు గల ప్రత్యేక అధికారాలు
- 261వ అధికరణ: యూనియన్, రాష్ట్రాలు చేసే అన్ని చర్యలకు వారి రికార్డులకు సర్వత్రా గుర్తింపు: న్యాయస్థానాల తీర్పులకు సర్వత్రా గుర్తింపు
- 262వ అధికరణ: అంతర్రాష్ట్ర నీటి వనరులు, నదులపై పరిష్కారం
- 263వ అధికరణ: ఇంటర్ స్టేట్ కౌన్సిల్

### భాగం XII : ఆర్థికం, ఆస్తి, కాంట్రాక్టులు మరియు దావాలు - ఆర్టికల్స్ 264 నుంచి 300 A వరకు

- 264వ అధికరణ: వివరణ
- 265వ అధికరణ: చట్టం లేనిదే పన్ను ఉండదు
- 266వ అధికరణ: యూనియన్, రాష్ట్రాలకు చెందిన సంచితనిధి పబ్లిక్ అక్కౌంట్స్
- 267వ అధికరణ : యూనియన్, రాష్ట్రాల మధ్య ఆదాయాల పంపిణీ
- 268వ అధికరణం నుంచి 279 అధికరణాలు : పన్నులు, వసూళ్లు పంపిణీ గురించి
- 280వ అధికరణ : ఫైనాన్స్ కమిషన్
- 281వ అధికరణ : ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులు

**ఇతర ద్రవ్య విషయాలు**

- 282వ అధికరణ : యూనియన్, రాష్ట్రప్రభుత్వములు వారి ఆదాయం నుంచి చేయు ఖర్చులు
- 283వ అధికరణ : సంచిత నిధి, కంటింజెన్స్ ఫండ్, పబ్లిక్ అక్కౌంట్స్

- 284వ అధికరణ : కోర్టులలోను పబ్లిక్ ఆఫీసర్ వద్ద జమ పడే డిపాజిట్లు స్వాధీనం
- 285వ అధికరణ : రాష్ట్రాలు విధించే పన్నులలో యూని యన్ పన్ను ఉండరాదు
- 286వ అధికరణ : వస్తువుల అమ్మకం, కొనుగోళ్ళ విలువలపై పన్ను విధింపుపై
- 287వ అధికరణ : విద్యుత్‌పై పన్నుల మినహాయింపు
- 288వ అధికరణ : నీరు, విద్యుత్‌లపై రాష్ట్రాలు విధించే పన్నులపై మినహాయింపులు
- 289వ అధికరణ : రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులపై యూనియన్ విధించే పన్ను ఉండరాదు
- 290వ అధికరణ : యూనియన్, రాష్ట్రాల మధ్య కొన్ని లెక్కల సర్దుబాటు
- 290ఎ అధికరణ : రుణ సేకరణ
- 291వ అధికరణ : ఉపసహరించబడినది
- 292వ అధికరణ : యూనియన్ ప్రభుత్వ రుణ సేకరణ
- 293వ అధికరణ : రాష్ట్ర ప్రభుత్వ రుణ సేకరణ
- 294వ అధికరణ : దేశ విభజన మూలంగా సంక్రమించిన ఆస్తులు బాధ్యతలు
- 295వ అధికరణ : ఇతరత్రా పార్టు బి రాష్ట్రాల ద్వారా సంక్రమించిన ఆస్తులు
- 296వ అధికరణ : వారసులు లేని వారి ఆస్తి
- 297వ అధికరణ : టెరిటోరియల్ వాటర్స్, కాంటినెంటల్ షెల్ఫ్‌లోని విలువైన ఆస్తులు అన్నీ యూనియన్‌కు చెందును
- 298వ అధికరణ : ప్రభుత్వాలకు వ్యాపారం చేసే హక్కు
- 299వ అధికరణ : ప్రభుత్వము చేసుకొనే ఒప్పందాలు
- 300వ అధికరణ : వ్యాజ్యములు

### భాగం XIII : భారతదేశంలో వాణిజ్యం మరియు వాణిజ్యం - ఆర్టికల్స్ 301 నుంచి 307

- 301వ అధికరణ : వ్యాపార వాణిజ్య, సంసర్గముల యందు స్వేచ్ఛ
- 302వ అధికరణ : వ్యాపార, వాణిజ్యాలపై ఆంక్షలను విధించే అధికారం పార్లమెంట్‌కు ఉన్నది
- 303వ అధికరణ : వ్యాపార, వాణిజ్యాల నియంత్రణపై రాష్ట్రాలకు, యూనియన్‌కు ఉన్న అధికారాల పరిమితి
- 304వ అధికరణ : రాష్ట్రాల మధ్య జరిగే వ్యాపార, వాణి జ్యాల గురించిన ఆంక్షలు
- 305వ అధికరణ : ఇప్పటికే అమలులో ఉన్న చట్టాల మినహాయింపు, ప్రభుత్వ గుత్తాధికార సంస్థలు
- 306వ అధికరణ : ఉపసంహరించబడినది
- 307వ అధికరణ : 301వ అధికరణ నుంచి 304 అధికర ణలోని అంశాల అమలుకు ప్రాధికార సంస్థ

### భాగం XIV : యూనియన్ మరియు రాష్ట్రాల కింద సేవలు - ఆర్టికల్స్ 308 నుంచి 323 వరకు

- 308వ అధికరణ నుంచి 314 అధికరణాలు : యూనియన్, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల నియామకం, షరతులు
- 315వ అధికరణ నుంచి 323 అధికరణాలు : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల ఏర్పాటు-సభ్యుల నియామకం, విధుల గురించి

### భాగం XIVA : ట్రిబ్యునల్స్ - ఆర్టికల్స్

- 323 A నుంచి 323 B వరకు

### భాగం XV : ఎన్నికలు - ఆర్టికల్స్ 324 నుంచి 329 A వరకు

- 324వ అధికరణ : ఎన్నికల కమిషన్ అధికారంలు
- 325వ అధికరణ : ఓటర్ల జాబితాలో చేర్చబడుటకు మత, జాతి, కుల, లింగ భేదములు అడ్డు రాకూడదు
- 326వ అధికరణ : వయోజన ఓటు హక్కు
- 327వ అధికరణ : రాష్ట్ర శాసనసభల ఎన్నికపై చట్టాలు
- 328వ అధికరణ : అధికరణ 327 కింద పార్లమెంట్ శాసనసభల గురించి చట్టాలను చేయనిచో శాసనసభలు తత్సంబంధిత చట్టాలను చేయవచ్చు
- 329వ అధికరణ: ఎన్నికలు తత్సంబంధిత విషయములపై కోర్టులు జోక్యం చేసుకొనరాదు
- 329ఎ అధికరణ ; ఉపసంహరింపబడినది

### భాగం XVI : కొన్ని తరగతులకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు - ఆర్టికల్స్ 330 నుంచి 342 వరకు

- 330వ అధికరణ: లోక్‌సభలో షెడ్యూల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ తెగల వారికి స్థానాల కేటాయింపు
- 331వ అధికరణ : లోక్‌సభలో ఆంగ్లో ఇండియన్‌లకు ప్రాతినిధ్యం
- 332వ అధికరణ : శాసనసభలలో షెడ్యూల్డ్ కులాల వారికి, షెడ్యూల్డ్ తెగల వారికి స్థానాల కేటాయింపు
- 333వ అధికరణ : శాసనసభలలో ఆంగ్లో ఇండియన్‌లకు ప్రాతినిధ్యం
- 334వ అధికరణ : పైకేటాయింపులు 50 ఏళ్ల అనంతరం కొనసాగరాదు
- 335వ అధికరణ : షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు ప్రభుత్వోద్యోగాల హక్కులు
- 336వ అధికరణ : ఆంగ్లో ఇండియన్‌లకు కొన్ని శాఖలలో ఉద్యోగావకాశాలు
- 337వ అధికరణ : ఆంగ్లో ఇండియన్‌ల విద్యాభివృద్ధికి

ప్రత్యేక గ్రాంట్స్
- 338వ అధికరణ : నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కాస్ట్స్
- 338ఎ అధికరణ : నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ ట్రైబ్స్
- 339వ అధికరణ : షెడ్యూల్డ్ ఏరియాస్‌పై యూనియన్ పరిపాలన
- 340వ అధికరణ: వెనుకబడిన తరగతుల స్థితిగతులను విచారించే నిమిత్తం కమిషన్
- 341వ అధికరణ : షెడ్యూల్డ్ తరగతులు
- 342వ అధికరణ : షెడ్యూల్డ్ తెగలు

**↗ భాగం XVII : భాషలు - ఆర్టికల్స్ 343 నుంచి 351 వరకు**
- 343వ అధికరణ : యూనియన్ రాజభాష
- 344వ అధికరణ : రాజభాషపై పార్లమెంట్ నియమించు కమిషన్, కమిటీలు ప్రాంతీయ భాషలు
- 345వ అధికరణ : రాష్ట్రాలలోని రాజభాషలు
- 346వ అధికరణ : రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలు, యూనియన్ మధ్య ఉపయోగించాల్సిన రాజభాష
- 347వ అధికరణ : రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలు, సర్వోన్నత న్యాయస్థానం, హైకోర్టులు ఉపయోగించు భాష
- 348వ అధికరణ: సర్వోన్నత న్యాయస్థానం, హైకోర్టులు, చట్టాలలోనూ ఉపయోగించాల్సిన భాష
- 349వ అధికరణ: భాషా సమస్యలపై చట్టాలు ప్రత్యేకాదేశాలు
- 350వ అధికరణ : ఇబ్బందుల నివారణకై సమర్పించు అర్జీల భాషలు
- 350ఎ అధికరణ: మాతృభాషల ప్రోత్సాహకర వసతులు
- 350బి అధికరణ : స్పెషల్ ఆఫీసర్ ఫర్ లింగ్విస్టిక్ మైనారిటీస్
- 351వ అధికరణ: హిందీ భాషాభివృద్ధి

**↗ భాగం XVIII : అత్యవసర నిబంధనలు - ఆర్టికల్స్ 352 నుంచి 360 వరకు**
- 352వ అధికరణ : అత్యవసర పరిస్థితి ప్రకటన
- 353వ అధికరణ నుంచి 360 అధికరణాలు : అత్యవసర పరిస్థితి ప్రకటనతో సంక్రమించే ప్రత్యేక అధికారాలు

**↗ భాగం XIX : ఇతరాలు-ఆర్టికల్స్ 361 నుంచి 367 వరకు**
- 361వ అధికరణ : రాష్ట్రపతి, గవర్నర్, రాజ ప్రముఖులు – రక్షణ
- 361ఎ అధికరణ : పార్లమెంట్, శాసనసభ సమావేశాలలో జరుగు కార్యకలాపాల ప్రచురణ
- 362వ అధికరణ : ఉపసంహరించబడినది
- 363వ అధికరణ : సంస్థానాధీశులతో చేసుకున్న ఒప్పందాలపై కోర్టులకు ప్రమేయం ఉండరాదు

## భారత రాజ్యాంగంలోని షెడ్యూళ్లు

**భా**రత రాజ్యాంగ రూపకల్పన సమయంలో 8 షెడ్యూళు ఉండగా ప్రస్తుతం 12 షెడ్యూళ్లు ఉన్నాయి. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్‌ను చేర్చగా, 1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి కాలంలో 10వ షెడ్యూల్‌ను రాజ్యాంగంలో చేర్చారు. ఆ తర్వాత 1992లో 73, 74 రాజ్యాంగ సవరణ ల ద్వారా 11, 12వ షెడ్యూళ్లను చేర్చారు.

- 1వ షెడ్యూల్ – భారత సమాఖ్యలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు
- 2వ షెడ్యూల్ – జీతభత్యాలు
- 3వ షెడ్యూల్ – ప్రమాణ స్వీకారాలు
- 4వ షెడ్యూల్ – రాజ్యసభలో రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల స్థానాల విభజన
- 5వ షెడ్యూల్ – షెడ్యూల్ ప్రాంతాల పరిపాలన
- 6వ షెడ్యూల్ – ఈశాన్య రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాల పరిపాలన
- 7వ షెడ్యూల్ – కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన
- 8వ షెడ్యూల్ – రాజ్యాంగం గుర్తించిన 22 భాషలు
- 9వ షెడ్యూల్ – న్యాయస్థానాల పరిధిలోకి రాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీచేసిన చట్టాలు
- 10వ షెడ్యూల్ – పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం
- 11వ షెడ్యూల్ – గ్రామ పంచాయతీల అధికారాలు
- 12వ షెడ్యూల్ – నగర పంచాయతీ, పురపాలక సంఘాల అధికారాలు ❑

- 363ఎ అధికరణ : రాజ్యాభరణాల రద్దు
- 364వ అధికరణ : నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు
- 365వ అధికరణ : యూనియన్ ఆదేశాలను రాష్ట్రాలు అమలు చేయకపోతే
- 366వ అధికరణ : నిర్వచనాలు
- 367వ అధికరణ : వివరణ

**↗ భాగం XX : రాజ్యాంగ సవరణ - ఆర్టికల్స్ 368**
- 368వ అధికరణ: సంవిధానంలో మార్పు చేయు అధికారం

**↗ భాగం XXI : తాత్కాలిక, పరివర్తన మరియు ప్రత్యేక నిబంధనలు - ఆర్టికల్స్ 369 నుంచి 392 వరకు**
- 369వ అధికరణ: రాష్ట్ర జాబితాలోని అంశాలను ఉమ్మడి జాబితాలోకి చేర్చినట్లు భావించి చట్టాలను పార్లమెంట్

తాత్కాలికంగా చేయుట

- 370వ అధికరణ : జమ్ము, కాశ్మీర్ రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక అంశాలు
- 371వ అధికరణ : మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక అంశాలు
- 371ఎ అధికరణ : నాగాలాండ్ రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేకాంశాలు
- 371బి అధికరణ:అస్సాం రాష్ట్రానికి చెందిన ప్రత్యేకాంశాలు
- 371సి అధికరణ : మణిపూర్ రాష్ట్రాలకు సంబంధించిన ప్రతేక అంశాలు
- 371డి అధికరణ : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రత్యేకాంశాలు
- 371ఇ అధికరణ : ఆంధ్రప్రదేశ్‌లో సెంట్రల్ యూనివర్సిటీ స్థాపించుట
- 371ఎఫ్ అధికరణ : సిక్కింకు చెందిన ప్రత్యేకాంశాలు
- 371జి అధికరణ : మిజోరాంకు చెందిన ప్రత్యేకాంశాలు
- 371హెచ్ అధికరణ : అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన ప్రత్యేకాంశాలు
- 371ఐ అధికరణ : గోవాకు చెందిన ప్రత్యేకాంశాలు
- 371జె అధికరణ : కర్ణాటకకు చెందిన ప్రత్యేకాంశాలు
- 372వ అధికరణ : రాజ్యంగ శాసనం అమలులోకి వచ్చిన తరువాత అంతకు ముందు ఉన్న చట్టాలను కొనసాగింపు
- 372ఎ అధికరణ : చట్టాలను అనుసరింపచేయు రాష్ట్రపతి అధికారం
- 373 అధికరణ : ముందుజాగ్రత్త నిర్బంధం కేసులలో రాష్ట్రపతి అధికారాలు
- 374వ అధికరణ : ఫెడరల్ కోర్టు, ప్రీవి కౌన్సిల్ న్యాయ మూర్తుల గురించి, ఆ కోర్టులలో విచారణ కొరకు ఉన్న కేసులను గురించి
- 375వ అధికరణ : ఈ సంవిధానం అమలుకు ముందు ఉన్న కోర్టులు. అందలి అధికారులు తమ హోదాలలో కొనసాగుతారు
- 376వ అధికరణ : హైకోర్టు న్యాయమూర్తుల గురించి
- 377వ అధికరణ : కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గురించి
- 378వ అధికరణ : పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురించి
- 378ఎ అధికరణ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాలపరిమితి గురించి
- 379-391వ అధికరణాలు : ఉపసంహరించబడినవి
- 392వ అధికరణ : చిక్కులను పరిష్కరించుట కొరకు రాష్ట్ర పతికి గల అధికారాలు

**↗ భాగం XXII సంక్షిప్త శీర్షిక, ప్రారంభ తేదీ, హిందీలో**

## రాజ్యాంగ సంస్థలు - చట్టబద్ధ సంస్థలు

ప్రధానంగా ఎన్నికల సంఘం (Election Commission), అటార్నీ జనరల్ (Attorney General), ప్రభుత్వ ఖాతాల తనిఖీ (Comptroller and Auditor General), రాష్ట్ర ప్రభుత్వాల సలహా మండళ్లు(State Public Service Commis sions), మరియు న్యాయ వ్యవస్థ(Judiciary) ఉన్నాయి. ఈ సంస్థలు రాజ్యాంగం కల్పించిన అధికారాలతో స్వతంత్రంగా పని చేస్తాయి. పార్లమెంటు వంటి శాసనసభలు లేదా కార్యనిర్వాహక వర్గాల జోక్యం లేకుండా తమ విధులను నిర్వహిస్తాయి.

### ముఖ్యమైన స్వతంత్ర వ్యవస్థలు

- **ఎన్నికల సంఘం**(Election Commission):భారత దేశంలో ఎన్నికలను నిర్వహించడంలో ఇది పూర్తి స్వాతం త్ర్యం కలిగి ఉంటుంది.
- **అటార్నీ జనరల్**(Attorney General): కేంద్ర ప్రభుత్వానికి న్యాయ సలహాదారుగా వ్యవహరిస్తారు.
- **ప్రభుత్వ ఖాతాల తనిఖీ**(Comptroller and Auditor General):ప్రభుత్వ నిధుల వినియోగాన్ని పర్యవేక్షిస్తారు.
- **రాష్ట్ర ప్రభుత్వాల సలహా మండళ్లు** (State Public Service Commissions): రాష్ట్రస్థాయిలో ఉద్యోగ నియామకాలను చేపడతాయి.
- **న్యాయవ్యవస్థ**(Judiciary): రాజ్యాంగ రక్షణకు, న్యాయాని కి భరోసా ఇవ్వడానికి స్వతంత్ర న్యాయవ్యవస్థ అవసరం.
- **ప్రాథమిక హక్కులు :** భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథ మిక హక్కులను కల్పించింది, వీటిని పరిరక్షించడంలో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరిస్తుంది.
- **స్వతంత్ర పరిపాలన :** శాసనసభ, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య అధికార విభజన ఉంటుంది. దీనివల్ల అధి కార దుర్వినియోగం జరగకుండా నిరోధించవచ్చు. ఈ వ్యవస్థలు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేస్తూ, ప్రజా స్వామ్య పరిరక్షణకు, సమతుల్యతకు దోహదం చేస్తాయి.

**అధికారిక వచనం మరియు రద్దులు**

- ఆర్టికల్స్ 393 నుంచి 395 వరకు
- 393వ అధికరణ : సంక్షిప్త నామము
- 394వ అధికరణ : ప్రారంభమగు తేదీ
- 394ఎ అధికరణ : హిందీ పాఠము
- 395వ అధికరణ : ఉపసంహరణలు ❑

Estd : 1975

# KGRL COLLEGE - BHIMAVARAM

## UNDER THE MANAGEMENT OF THE BHIMAVARAM EDUCATION SOCIETY



## COURSES OFFERED

### KGRL DEGREE COLLEGE (A)

College Code - 308

B.A. Honours
Political Science, Economics, Special Sanskrit
B.Com Honours
Computer Applications, General
B.Sc Honours
Computer Science, Electronics, Fisheries, Zoology, Mathematics, Physics, Chemistry, Data Science, Artificial Intelligence
B.Voc Honours - Commercial Aquaculture

### KGRL COLLEGE OF PG COURSES (A)

M.C.A. | M.B.A. | ICET code : KGRL

M.A. - English
M.Sc - Mathematics, Physics, Organic Chemistry, Bio-Chemistry, Microbiology, Analytical Chemistry, Aquaculture

### KGRL COLLEGE OF PHARMACY

D.PHARMACY
B.PHARMACY
M.PHARMACY - Pharmaceutical Analysis, Pharmaceutical Technology, Regulatory Affairs

### KGRL JUNIOR COLLEGE

M.P.C - EM&TM
Bi.P.C - EM&TM
C.E.C - EM&TM
MPHW - Nursing Course(Female)
M.L.T - Medical Lab Technician
C.S.E - Computer Science & Engineering
FISHERIES

### GTP COLLEGE OF EDUCATION FOR WOMEN

B.Ed - Methodologies
Mathematics
Biology
Social Science
English
Physical Science





One of the Biggest Cooperative Urban Banks in India with **110** Years of Service

# THE VISAKHAPATNAM COOPERATIVE BANK LIMITED

(MSCS/CR/1101/2014) (MULTI STATE COOPERATIVE URBAN BANK)

A common man's bank since 1916

110 GLORIOUS YEARS

Dwarakanagar, Visakhapatnam-530016, Ph: 0891-2788461, 62, 63, 66, 71

## BOARD OF DIRECTORS



**Sri J. V. Satyanarayana Murthy**
Chairman



**Sri Ch. Raghavendra Rao**
Vice Chairman



Sri S Naga Bhushana Chowdary
Director



Sri A J Stalin
Director



Sri CA V. Chandra Sekhar
Director



Sri G Janardhana Rao
Director



Sri Ch. Adinarayana Sastry
Director



Sri Kandapu Prasada Rao
Director



Smt. U Parvathi Devi
Director



Sri Ch. Koteswara Rao
Director



Sri Palyam Narayana Swamy
Director



Dr. C. Krishna Mohan Rao
Director



Sri A Ramakrishna Rao
Executive Director



Smt. Emani Avani
Director



Sri Ch. Rama Rao
Director



Prof. N Anjayya
Director



Sri P.V. Narasimha Murthy
Director



Sri C A P.K. Mallikarjuna Rao
Director



Sri J. Prasad
Director



Smt. K. Nirmala
Director



Sri K. Srikanth Babu
Director



Sri D. Babu Rao
Director (Coopted)



Sri C.R. Sukumar
Advocate
Director (Coopted)



Smt. V.V.B. Varalakshmi
CEO

### Salient Features

- Higher Rate of Interest on Deposits.
- Additional rate of Interest on deposits of Senior Citizens.
- All Deposits are insured upto Rupees 5,00,000/- for each individual
- DDs/Bankers Cheques on all important places in India and RTGS, NEFT
- All Branches works on Sunday Extended Working hours for Customer's convenience.
- Safe Deposit Locker facility
- Corporate Agency with United India Insurance Company Ltd, Life Insurance corporation of India, IFFCO TOKIO General Insurance Company Ltd

### Members Welfare Schemes

- All members covered under **"Arogya Visakha Bima"** for medical expenses upto Rs.50,000/- per year as per eligibility criteria. All members covered under Personal Accident Policy upto Rs.50,000/-.
- In case of unfortunate death of member, legal heirs are entitled to received Death Benefit Fund equal to Share Capital with a minimum of Rs.5000/- and a maximum of Rs.1.00.000/-
- Yearly Cash Awards for Meritorious children of our members
- 4% incentive on paid interest for prompt and regular borrowers who availed loans against immovable properties.

## THE BIGGEST COOPERATIVE BANK IN SOUTH INDIA



శశి జూనియర్ కాలేజ్ తణుకు
08819-241799
2025లో (M.P.C, Bi.P.C.లలో) అన్నింటా టౌన్‌ఫస్ట్ శశి-తణుకు
2025 JEE MAINS
TOWN 1st SASI TANUKU
99.49
PERCENTILE
K RAMACHANDRA TEJ
2025 Jr.INTER M.P.C
467
470
CH SRI NITHYA
2025 Jr.INTER Bi.P.C
436
440
PRAVALI K
2025 EAPCET
STATE
443
RANK
K RAMACHANDRA TEJ
2025 Sr.INTER Bi.P.C
988
1000
K SRAVANI
2025 Sr.INTER M.P.C
990
1000
B H S KRISHNA
K CHANDRIKA
R Y S D LAKSHMI
Y H SANKHAR



విలువలు. విజ్ఞానం.. విజయం...
ఇంటిని మరిపించే
హాస్టల్ సౌకర్యం
Mushroom
Hydrophonics
Fodder Feeds
Ground
STP
Biogas Tanks
CBSE Block
Mess
Pre Primary Block
Solar Panels
Dairy Farm
Canteen
Hostels
State Block
SPACES Degree College
Bank
Staff Quarters
Sri Prakash Junior College
Hostels
50+ Acre Campus | Advanced IIT Coaching | Homely Hostel | All-round Development
LKG to +2 CBSE
Day Cum Residential
92466 93833
www.sriprakash.org
SRI PRAKASH EDUCATIONAL INSTITUTIONS
ESTD 1977
శ్రీ ప్రకాష్
విద్యాసంస్థలు
తుని 9295044333
పాయకరావుపేట 9246693833
అన్నవరం 9291144333
పెద్దాపురం 9247739333
కాకినాడ 9032616333
రాజమహేంద్రవరం 9246423333

# ముఖ్యమైన రాజ్యాంగ సవరణలు

- **1వ రాజ్యాంగ సవరణ - 1951 :** భూసంస్కరణలు, ఇతర చట్టాలను రక్షించుకొనేందుకు 9వ షెడ్యూల్‌ను చేర్చారు. ఇందులో చేర్చిన అంశాలు కోర్టుల న్యాయసమీక్ష పరిధిలోకి రావు.
- **7వ రాజ్యాంగ సరరణ-1956 :** రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమీషన్ సిఫారసుల ఆధారంగా చేసిన రాష్ట్రాల A,B,C,D వర్గీకరణను తొలగించారు. వాటిని పునర్వ్యవస్థీకరిస్తూ 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించారు.
- **15వ రాజ్యాంగ సవరణ - 1963 :** హైకోర్టుకు ఉన్న రిట్లు జారీచేసే అధికార పరిధిని విస్తృత పరిచారు. హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62కు పెంచారు.
- **24వ రాజ్యాంగ సవరణ - 1971 :** దీని ద్వారా రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులతోపాటు ఏ భాగాన్నైనా సవరించే హక్కు పార్లమెంట్‌కు కలిగింది.
- **38వ రాజ్యాంగ సవరణ - 1975 :**
  - 1.రాష్ట్రపతి విధించిన అత్యవసర పరిస్థితిని కోర్టుల అధికార పరిధి నుంచి మినహాయించారు.
  - 2.రాష్ట్రపతి, గవర్నర్, లెఫ్టినెంట్ గవర్నర్లు జారీచేసిన ఆర్డినెన్స్‌లు కోర్టు అధికార పరిధిలోకి రాకుండా సవరించారు.
  - 3.భిన్న ప్రాతిపదికలపై వివిధ రకాల జాతీయ అత్యవసర పరిస్థితులను ఏకకాలంలో ప్రకటించే అధికారం రాష్ట్రపతికి కల్పించారు.
- **42వ రాజ్యాంగ సరరణ - 1976**
  - 1.దీనిని మినీ రాజ్యాంగం అంటారు. స్వరణ్ సింగ్ కమిటీ సిఫారసుల అమలుకై ఈ సవరణలు చేశారు.
  - 2.ప్రవేశికకు సామ్యవాద, లౌకిక మరియు సమగ్రత అనే మూడు పదాలు చేర్చారు.
  - 3.ప్రాథమిక విధులను IV-A భాగంలో చేర్చారు.
  - 4.మంత్రివర్గం సలహా మేరకు రాష్ట్రపతి నడుచుకోవాలి.
  - 5.రాజ్యాంగ సవరణలను ఏ న్యాయస్థానం ప్రశ్నించకూడదు.
  - 6.లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల పదవీ కాలాన్ని ఐదు నుంచి ఆరేళ్లకు పెంచారు.
  - 7.రాష్ట్ర జాబితాలోని ఐదు అంశాలను ఉమ్మడి జాబితాలోకి మార్చారు. అవి : ఎ) అడవుల పరిరక్షణ, బి) విద్య, సి) తూనికలు కొలతలు, డి) ఖడ్గ మృగాలు మరియు పక్షుల సంరక్షణ, ఇ) న్యాయపాలన మరియు సుప్రీంకోర్టు మినహా మిగిలిన కోర్టుల ఏర్పాటు మరియు వ్యవస్థీకరణ
- **44వ రాజ్యాంగ సవరణ - 1978 :**
  - 1. ఆరు సంవత్సరాలకు పెంచిన లోక్‌సభ, రాష్ట్ర విధాన సభల కాల పరిమితి ఐదేళ్లకు తగ్గించింది.
  - 2. 42వ సవరణ చట్టంలోని వక్రతలైన కోర్టుల అధికార పరిధి తగ్గించడం, పార్లమెంట్, మంత్రి మండలికి కల్పించిన విశేషాధికారాలు సరిచేసింది.
- **73వ రాజ్యాంగ సవరణ-1992 :** పంచాయతీ సంస్థలకు రాజ్యాంగ హోదాను, భద్రతను కల్పించారు.
- **74వ రాజ్యాంగ సవరణ-1992 :** పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదాను, భద్రతను కల్పించారు.
- **86వ రాజ్యాంగ సవరణ-2001 :**
  - 1.ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా అవకాశం కల్పించారు. 21 A ప్రకారం 6-14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత, నిర్బంధ ప్రాథమిక విద్యను అందించాలి.
  - 2.ఆదేశ సూత్రాలలో 45వ ప్రకరణ మార్చారు. ఆరేళ్లలోపు బాల, బాలికల బాల్యాన్ని రక్షిస్తూ విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేయాలి.
  - 3. ప్రకరణ 51Aలో కొత్త ప్రాథమిక విధిని చేర్చారు. 6-14 సంవత్సరాలలోపు పిల్లలకు చదువు కొరకు వసతులు కల్పించడం తల్లిదండ్రులు / సంరక్షకుల విధి.
- **101వ రాజ్యాంగ సవరణ - 2016 :** వస్తు, సేవల పన్ను (GST)కు చట్ట బద్ధత కల్పించారు. ఇది 2017, జూలై 1 నుంచి అమలులోకి వచ్చింది.
- **102వ రాజ్యాంగ సవరణ - 2018 :** వెనుకబడిన వర్గాలకు జాతీయ కమీషన్ ఏర్పాటు చేశారు.
- **103వ రాజ్యాంగ సవరణ - 2019 :** ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (EWS) 10% రిజర్వేషన్స్ కల్పిస్తూ చట్టం చేయబడింది. ❑

**- బస్వా వెంకటకృష్ణ, (భారత రాజ్యాంగం పుస్తకం నుండి)**

# రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు

## సమానత్వపు హక్కు

- సమానత్వపు హక్కు, రాజ్యాంగం అధికరణాలు 14, 15, 16, 17, 18ల ప్రకారం ప్రసాదించబడింది. ఈ హక్కు చాలా ప్రధానమైనది. స్వేచ్ఛా సమానత్వాలు ప్రసాదించే ఈ హక్కు, క్రింది విషయాల గ్యారంటీనిస్తుంది.

## చట్టం ముందు సమానత్వం

- రాజ్యాంగ అధికరణ(ఆర్టికల్) 14 ప్రకారం, భారత భూభాగంలో ఉన్న వ్యక్తులందరూ సమానంగా, భారత చట్టాల ప్రకారం కాపాడాలి. అనగా ప్రభుత్వం వ్యక్తుల పట్ల కుల, మత, వర్గ, వర్ణ, లింగ, పుట్టిన ప్రదేశాల ఆధారంగా ఎలాంటి వివక్ష చూపరాదు.

## పౌరప్రదేశాలలో సామాజిక సమానత్వం, సమాన ప్రవేశాలు


- అధికరణ 15 ప్రకారం, పౌరులు పౌర(పబ్లిక్) ప్రదేశాలైన పార్కులు, మ్యూజియంలు, బావులు, స్నానఘాట్‌లు, దేవాలయాలు మొదలైన చోట్ల ప్రవేశించుటకు సమాన హక్కులు కలిగి ఉన్నారు. ప్రభుత్వాలు పౌరుల పట్ల ఎలాంటి వివక్ష చూపరాదు. కానీ కొన్ని సందర్భాలలో ప్రభుత్వం, స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించవచ్చు. సామాజికంగా వెనుకబడిన వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించవచ్చు.


## పౌర ఉద్యోగాల విషయాలలో సమానత్వం

- అధికరణ 16 ప్రకారం, ఉద్యోగాలు పొందేందుకు, ప్రభుత్వాలు పౌరులందరికీ సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలి. ప్రభుత్వాలు, పౌరులకు ఎలాంటి వివక్షలు చూపరాదు. 2003 'పౌర (సవరణ) బిల్లు' ప్రకారం, ఈ హక్కు, ఇతర దేశాల పౌరసత్వాలు పొందిన భారతీయులకు వర్తించదు.

## అంటరానితనం నిషేధాలు

- అధికరణ 17 ప్రకారం, అంటరానితనాన్ని ఎవరైనా అవలంబిస్తూ వుంటే చట్ట ప్రకారం శిక్షార్హులు. అంటరానితనం నేర చట్టం(1955), 1976లో పౌరహక్కుల పరిరక్షణ చట్టం పేరు మార్పు పొందింది.




## బిరుదుల నిషేధాలు

- అధికరణ 18 ప్రకారం, భారతపౌరులు ఎలాంటి బిరుదులూ పొందరాదు. ఇతర దేశాల నుంచి ఎలాంటి బిరుదులు పొందరాదు. ఉదాహరణకు బ్రిటిష్ ప్రభుత్వం, రాయ్ బహుదూర్, ఖాన్ బహదూర్ వంటి, "ప్రభుత్వ లేక రాజ్య సంబంధ బిరుదులు", సైన్యపరమైన బిరుదులూ ప్రకటించేది. ఇలాంటివి నిషేధం. కానీ విద్య, సంస్కృతి, కళలు, శాస్త్రాలు మొదలైన వాటి బిరుదులు ప్రసాదించవచ్చు. పొందవచ్చు. భారతరత్న, పద్మ విభూషణ్ లాంటి వాటిని పొందినవారు వీటిని తమ 'గౌరవాలు'గా పరిగణించవచ్చు. కాని, 'బిరుదులు'గా పరగణించరాదు. 1995 డిసెంబరు 15న సుప్రీం కోర్టు, ఇలాంటి బిరుదుల విలువలను నిలుపుదల చేసింది.

## స్వాతంత్ర్యపు హక్కు

- భారత రాజ్యాంగం, తన అధికరణాలు 19, 20, 21, 22, ల ద్వారా స్వాతంత్ర్యపు హక్కును ఇస్తున్నది. ఇది వైయుక్తిక హక్కు. ప్రతి పౌరుడూ ఈ హక్కును కలిగి వుండడం, రాజ్యాంగ రచనకర్తల అసలు అభిలాష. అధికరణ 19, క్రింది ఆరు స్వేచ్ఛలను పౌరులకు ఇస్తున్నది.
- వాక్-స్వాతంత్ర్యపు హక్కు, భావవ్యక్తీకరణ స్వాతంత్ర్యం,

సమావేశాలకు స్వేచ్ఛ, ఈ సమావేశాలు శాంతియుతంగా, ఆయుధాలు కలిగి వుండరాదు. దేశం, ప్రజా శ్రేయస్సులను దృష్టిలో వుంచుకుని, ప్రభుత్వాలు వీటి అనుమతులు నియంత్రించనూవచ్చు.

- సంస్థలు, సొసైటీలు స్థాపించే హక్కు. దేశ, ప్రజా శ్రేయస్సుల దృష్ట్యా ప్రభుత్వం వీటిని నియంత్రించవచ్చు లేదా నిషేధించవచ్చు.
- భారతపౌరుడు, భారతదేశం అంతర్భాగంలో ఏ ప్రాంతంలోనైనా పర్యటించవచ్చు. కాని కొన్నిసార్లు ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అంటురోగం గల సమయాలలో వాటిని అరికట్టే ప్రయత్నాలలో, పౌరుల ప్రయాణాలను నిషేధించవచ్చు.
- భారత అంతర్భాగంలో ఏ ప్రదేశంలోనైనా, పౌరులు, నివాసాన్ని ఏర్పరచుకోవచ్చు. కానీ, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్ తెగల పరిరక్షణ దృష్ట్యా, ప్రభుత్వం కొన్ని నియంత్రణలు చేయవచ్చును.
- భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా, పౌరులు వ్యాపారాలు, వర్తకాలు, ఉద్యోగాలు చేపట్టవచ్చు. నేరాలుగల వ్యాపారాలు, చీకటి వ్యాపారాలు, నీతిబాహ్య వ్యాపారాలు చేపట్టరాదు.
- ఏ వ్యక్తిని అక్రమంగా నిర్బంధించకూడదు. అక్రమ నిర్బంధం నుంచి వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు రక్షణ కల్పించడం కోసం 20వ అధికరణ ఉద్దేశించబడినది.
- ప్రాణాలు కాపాడుకోవడం వ్యక్తిగత స్వేచ్ఛ క్రిందనే పరిగణింపబడుతుంది. అధికరణ 21 ప్రకారం, ఏ పౌరుడూ తన స్వేచ్ఛనూ, జీవితాన్ని కోల్పోయే హక్కు కలిగిలేదు. చట్టాన్ని తప్పించి.
- 22వ అధికరణ నిర్బంధ నివారణ చట్టం. ఈ అధికరణ ప్రకారం ఏ ఒక్క వ్యక్తిని కారణం లేకుండా నిర్బంధంలోకి తీసుకొనరాదు. నిర్బంధంలోకి తీసుకున్న 24 గంటల్లోపు సమీప న్యాయమూర్తి ఎదుట హాజరుపరచాలి.

## దోపిడీని నివారించే హక్కు

- బాల కార్మికుడు, 'స్వేచ్ఛారహిత కార్మికులు' (కట్టు బానిసలు) గల విధానం నిషేధం. The right against exploitation, అధికరణాలు 23, 24ల ప్రకారం, కట్టు బానిసత్వం, బాలకార్మిక విధానాలు నిషేధం.
- 14 ఏళ్ల లోబడి గల బాలబాలికలకు అపాయకరమైన పనులు(కర్మాగారాలలో, గనులలో) చేయించుట నిషేధం. బాల కార్మిక విధానం, రాజ్యాంగ ఊపిరికే విఘాతం లాంటిది.
- కట్టు బానిసత్వం, విధానంలో భూస్వాములు లేదా పెత్తందార్లు, మానవ హక్కులకు విఘాతాలు కలుగజేసేవారు. మానవులకు కట్టుబానిసలుగా ఉంచుకుని, తరతరాల స్వాతంత్ర్యాన్ని హరించివేసేవారు. ఈ దురాగతాన్ని మాన్పించడానికే ఈ హక్కు కల్పించబడింది. మానవులకు 'బానిస వర్తకాలు', 'వ్యభిచారం' వంటి అశ్లీల వృత్తుల యందు బలవంతంగా ప్రవేశించేలా చేయువారికి చట్టప్రకారం కఠిన శిక్షలున్నాయి. కానీ కొన్ని అత్యవసర సమయాలలో ప్రభుత్వాలు, జీతభత్యాలు లేని ఉద్యోగాలు, తప్పనిసరి సైనిక భర్తీలను చేపట్టుట లాంటి వాటిని, ప్రత్యేక పరిస్థితులలో అనుమతించవచ్చును.

## మత స్వాతంత్రపు హక్కు

- భారతదేశంలో పౌరులందరికీ మతస్వాతంత్ర్యపు హక్కును, అధికరణాలు(ఆర్టికల్స్) 25, 26, 27, 28ల ప్రకారం ఇవ్వబడింది. ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం సెక్యులరిజం సూత్రాలను స్థాపించుటకు ఉద్దేశించినవి. భారత రాజ్యాంగం ప్రకారం, భారతదేశంలోని అన్ని మతాలు సమానమే. ఏ మతమూ ఇతర మతంపై ప్రాధాన్యతను కలిగి లేదు. ప్రతి పౌరుడు తన ఇష్టానుసారం మతాన్ని అవలంబించుటకు స్వేచ్ఛ కల్పింపబడ్డాడు. పౌరులు తమ మతాలగూర్చి ఉపన్యసించవచ్చు, అవలంబించవచ్చు. మతవ్యాప్తి కోసం పాటుపడవచ్చు.
- ధార్మిక సంస్థలు, ప్రజాపయోగ స్వచ్ఛంద సంస్థలను స్థాపించుకొనవచ్చు. ఇతరత్రా, మతసంబంధం కాని కార్యకలాపాలను, ప్రభుత్వం నిర్దేశించిన చట్టాల ప్రకారం చేపట్టవచ్చు. చారిటబుల్ సంస్థలను కూడా ప్రజాపయోగం, సుహృద్భావన, నియమాలను పునస్కరించుకొని, తమ కార్యకలాపాలు చేయునట్లుగా ప్రభుత్వం నిర్దేశించవచ్చును.
- మతపరమైన కార్యకలాపాల కోసం ఎలాంటి పన్నులను విధించగూడదు, నిర్దేశించగూడదు.
- ప్రభుత్వాలు నడిపే విద్యా సంస్థలలో, ప్రత్యేక మతాన్ని రుద్దే బోధనలు చేపట్టకూడదు.
- అలాగే, ఈ ఆర్టికల్స్‌లోని విషయాలు, ప్రభుత్వాలు చేపట్టే ప్రజోపయోగ కార్యక్రమాలపై ఏలాంటి విఘాతాలు కలిగించగూడదు. ప్రభుత్వాలు చేపట్టే ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ విషయాలలో, ధార్మిక సంస్థల కార్యకలాపాలు అడ్డంకులుగా వుండరాదు.
- 25వ అధికరణ ప్రకారం ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు.
- 26వ అధికరణ ప్రకారం మత అభివృద్ధికి అవసరమైన ధార్మిక సంస్థలను స్థాపించుకోవచ్చు.
- 27వ అధికరణ ప్రకారం మతపరంగా ఏ వ్యక్తిపై ఏ విధమైన పన్నులు విధించరాదు.

- 28వ అధికరణ ప్రకారం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలయందు మత ప్రబోధం చేయరాదు.

### సాంస్కృతిక, విద్యాహక్కులు..

- భారతదేశం, అనేక మతాలకు, భాషలకు, సంస్కృతులకు నిలయం. రాజ్యాంగం వీరికి కొన్ని ప్రత్యేక హక్కులను ఇస్తూంది. అధికరణ 29, 30ల ప్రకారం, మైనారిటీలకు కొన్ని హక్కులు ఇవ్వబడినవి. ఏ మైనారిటీలకు చెందిన వాడైననూ, ప్రభుత్వం వీరికి, ప్రభుత్వ, ప్రభుత్వ సహాయం పొందిన సంస్థలలో ప్రవేశానికి నిషేధించరాదు.
- మైనారిటీలు, అనగా మతం, భాష, సాంస్కృతికపరమైన మైనారిటీలు, తమ మతాన్ని, భాషలనూ, సంస్కృతిని రక్షించుకొనుటకు, మైనారిటీ సంస్థలు స్థాపించుకొనవచ్చు. ఆ సంస్థల ద్వారా వారు, తమ అభ్యున్నతికి పాటు పడ వచ్చు. ఈ సంస్థలలో దుర్వినియోగాలు జరుగుతున్న సమయాన ప్రభుత్వాలు తమ ప్రమేయాలు కలుగజేసుకోవచ్చు.
- 29వ అధికరణ భారతదేశంలోని ప్రతి పౌరుడు తమ స్వీయ భాషను, లిపిని, సంస్కృతిని సంరక్షించుకోవచ్చు.
- 30వ అధికరణ దేశంలోని ఏ ప్రాంతం వారైనా తమ భాష, లిపి, సంస్కృతిని సంరక్షించుకోవడానికి అవసరమైన విద్యా సంస్థలను స్థాపించి నిర్వహించుకొనవచ్చు.

### రాజ్యాంగ పరిహారపు హక్కు

32వ అధికరణ రాజ్యాంగ పరిహారపు హక్కు. ప్రాథమిక హక్కులకు ఏ పాటిదైనా భంగం కలిగితే, రాజ్యాంగ పరిహారపు హక్కును కోరుతూ న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. ఉదాహరణకు, పౌరుడు, జైలుశిక్షను పొందితే, ఆ వ్యక్తి, న్యాయస్థానాలను ఆశ్రయించి, ఇది దేశ చట్టాలనుసారంగా వున్నదా ? లేదా ? అని ప్రశ్నించే హక్కును కలిగి ఉన్నాడు. ఒక వేళ, న్యాయస్థానం నుంచి జవాబు "కాదు" అని వస్తే, ఆ వ్యక్తికి తక్షణమే విడుదల చేయవలసి వస్తుంది. పౌరుల హక్కులను వాటి సంరక్షణలను గూర్చి న్యాయస్థానాలను అడిగే విధానాలు కొన్ని ఉన్నాయి. న్యాయస్థానాలు కొన్ని దావాలను ప్రవేశపెట్టవచ్చు. ఆ దావాలు, హెబియస్ కార్పస్, మాండమస్, ప్రొహిబిషన్, కో వారంట్, సెర్టియోరారి. ఒక వేళ దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడితే, ఈ హక్కులన్నీ కేంద్ర ప్రభుత్వంచే 'సస్పెండు' చేయబడతాయి.

### ఆస్తి హక్కు - క్రితం ప్రాథమిక హక్కు

- భారత రాజ్యాంగం, ఆర్టికల్ 19, 31 వరకు గల విషయాలలో ఆస్తి హక్కును పౌరుల ప్రాథమికహక్కుగా పరిగణించింది. ఆర్టికల్ 19, పౌరులందరికీ, ఆస్తులను సంపాదించడం, వుంచుకొనడం, అమ్మడం వంటి హక్కులను కలుగజేసింది. ఆర్టికల్ 31 'పౌరులెవ్వరూ తమ ఆస్తి హక్కును, ప్రభుత్వాల ద్వారా కోల్పోగూడదు'. ప్రభుత్వం ప్రజల అవసరాల రీత్యా పౌరుల ఆస్తిని గైకొన్న యెడల, ఆ ఆస్తిదారునికి 'కాంపెన్‌జేషన్' చెల్లించవలెనని కూడా నొక్కి వక్కాణిస్తుంది. కానీ భారత రాజ్యాంగ 44వ సవరణ ద్వారా, 1978లో ఈ ఆస్తి హక్కును, ప్రాథమిక హక్కుల జాబితానుంచి తొలగించింది. ఓ క్రొత్త ఆర్టికల్ 300-ఏ ప్రకారం రాజ్యాంగ హక్కుగా మార్చబడింది. ❑

### అధికరణ 51-ఏ ప్రకారం ప్రాథమిక విధులు

- భారతదేశంలో ప్రతి పౌరునికి గల ప్రాథమిక విధులు : భారత రాజ్యాంగాన్ని గౌరవించాలి. రాజ్యాంగపు ఆదర్శాలను, సభలను, జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించాలి.
- భారత స్వాతంత్ర సంగ్రామంలో, ప్రోత్సహింపబడ్డ ఆదర్శాలను గౌరవించాలి.
- భారతదేశపు సార్వభౌమత్వాన్ని, అఖండత్వాన్ని, ఏకత్వాన్ని గౌరవించి, పెంపొందించాలి.
- అవసరం లేదా అవకాశం కలిగితే భారతదేశానికి సేవ చేసేందుకు ఎల్లవేళలా సిద్ధంగా వుండాలి.
- భారతదేశంలో, కుల, మత, వర్గ, లింగ, వర్ణ విభేదాలు లేకుండా ప్రజలందరిని గౌరవించాలి. సోదరభావాన్ని, సౌభ్రాతృత్వాన్నీ పెంపొందించాలి. స్త్రీల యొక్క గౌరవమర్యాదలను భంగపరిచే అమర్యాదకరమైన ఆచారాలను పద్ధతులను విడనాడాలి.
- మన భారతదేశంలో గల మిశ్రమ సంస్కృతిని, మిశ్రమ, అద్భుత వారసత్వాన్ని కాపాడుకోవాలి.
- ప్రకృతి పరిసరాలైన అడవులు, సరస్సులు, నదులు, వన్య ప్రాణులు, ఇతర జీవులను సంరక్షించుకోవాలి.
- శాస్త్రీయ దృక్పథాన్ని, వైజ్ఞానిక విషయాలను పెంపొందించి జ్ఞానాభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడాలి.
- ప్రభుత్వ ఆస్తులను, ప్రజల ఆస్తులను కాపాడాలి. హింసను విడనాడాలి.
- భారతదేశం అభివృద్ధి చెందునట్లు, వ్యక్తిగతంగా, సామాజికంగా లేదా మిశ్రమంగాపాటు పడుతూ, దేశ ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ, దానిని సాధించుటకు కృషి చేయాలి.
- 6-14 ఏళ్ల పిల్లలకి నిర్బంధ విద్యను అందించాలి. ❑

# ప్రభుత్వాలకు నిర్దేశించిన ఆదేశిక సూత్రాలు

## సామ్యవాద నియమాలు

సామాజిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన సూత్రాలను సామ్యవాద నియమాలు అంటారు. వాటిలో కొన్ని ప్రధానమైనవి.

- 1 పౌరులందరికి తగినంత జీవనోపాధి కలిగించడం (39వ ప్రకరణ).
- 2 ప్రజలందరికి ఉమ్మడి శ్రేయస్సును, అత్యుత్తమంగా సమకూరేట్లు సంపదను, ఉత్పత్తి సాధనాలను కేంద్రీకృతం కాకుండా చేయడం (39వ ప్రకరణ).
- 3 స్త్రీ పురుషులు ఉభయులకు సమానమైన పనికి సమాన వేతనం లభించేట్లు చేయడం (39వ ప్రకరణ).
- 4 పిల్లలు ఆరోగ్యమైన రీతిలో పెరిగే అవకాశాలు కల్పించడం (39వ ప్రకరణ).
- 5 సమిష్టి సంక్షేమం కోసం జాతీయ వనరుల పంపిణీ (39వ ప్రకరణ)
- 6 యువతను, పిల్లలను దోపిడీ నుంచి రక్షించడం (39వ ప్రకరణ).
- 7 న్యాయబద్ధమైన, మానవతా పరిస్థితులలో కూడిన పనిని చూపేందుకు ప్రసూతి వైద్య సదుపాయాలను కల్పించడం (42వ ప్రకరణ).
- 8 అసమానత్వాన్ని నిర్మూలించడం, ప్రజా సంక్షేమానికి కృషి చేయడం (38వ ప్రకరణ).
- 9 నిరుద్యోగిత, వృద్ధాప్యం, అస్వస్థత, అంగవైకల్యం వంటి వారికి తగిన సహాయం కలిగించడం (41వ ప్రకరణ).
- 10. అవసరమైన వారికి తగిన న్యాయ సహాయం కలుగ చేయడం (41 ఎ).

## గాంధేయ నియమాలు

మహాత్మాగాంధీ సిద్ధాంతాలు, ఆశయాలపట్ల ఆకర్షితులైన రాజ్యాంగ నిర్మాతలు ఆయన భావాలను, ఆశయాలను గుర్తించి ఆదేశ సూత్రాల రూపంలో రాజ్యాంగంలో చేర్చారు. వీటిలో కొన్ని నియమాలు/ సూత్రాలు.

- 1 గ్రామ పంచాయతీల వ్యవస్థీకరణ (40వ ప్రకరణ).
- 2 గ్రామ ప్రాంతాలలో సహకార ప్రాతిపదికమీద చిన్న తరహా పరిశ్రమల ప్రోత్సాహం. (43వ ప్రకరణ).
- 3 బలహీన వర్గాల విద్యా విషయక, ఆర్థిక ప్రయోజనాలను ప్రత్యేక శ్రద్ధతో పెంపొందించడం (46వ ప్రకరణ).
- 4 ఆరోగ్యానికి భంగకరమైన మద్యపానీయాలను, మత్తు మందులను నిషేధించడం (47వ ప్రకరణ).
- 5 ఆధునిక, శాస్త్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయం, పశు పోషణ వ్యవస్థీకరించడం. (48వ ప్రకరణ).
- 6 ఆవులు, దూడలు, ఇతర పాడి పశువుల వధను నిషేధించడం (48వ ప్రకరణ)..

## ఉదారవాద నియమాలు

ఈ నియమాలని ఉదారవాద – మేథోపరమైన నియమాలు అని కూడా అంటారు. వీటిలో కొన్ని ప్రధానమైనవి.

- 1 న్యాయ శాఖను కార్యనిర్వాహక శాఖ నుంచి వేరు చేయడం (50వ ప్రకరణ).
- 2 జాతీయ, సాంస్కృతిక, చారిత్రక ప్రాముఖ్యతగల స్థలాలని రక్షించడం (49వ ప్రకరణ).
- 3 రాజ్యంలో పౌరులందరికి ఒకే విధమైన పౌరస్మృతి (Uniform Civil Code)ని చేకూర్చటానికి కృషి చేయడం (49వ ప్రకరణ).
- 4 పద్నాలుగేళ్ల వయసులోని పిల్లలందరికి ఉచిత, నిర్బంధ విద్య ఏర్పాటు (45వ ప్రకరణ).
- 5 అడవులు, వన్యప్రాణుల సంరక్షణ కోసం కృషి (48వ ప్రకరణ).
- 6. పర్యావరణాన్ని పరిరక్షించి, అభివృద్ధి చేయడం (48వ ప్రకరణ).
- 7. అంతర్జాతీయ శాంతి భద్రతలను పెంపొందించడం (51వ ప్రకరణ).
- 8 రాజ్యాల మధ్య న్యాయమైన, గౌరవప్రదమైన సంబంధాలను నెలకొల్పడం (51వ ప్రకరణ.)

## అదనపు నియమాలు

వివిధ రాజ్యాంగ సవరణల ద్వారా ఆదేశ సూత్రాలు గల నాల్గవ భాగంలో చేర్చిన కొన్ని నియమాలలో ప్రధానమైనవి.

- 1 పిల్లలు ఆరోగ్యంగా వికాసం పొందటానికి తగిన అవకాశాలు కలుగజేయడం (39వ ప్రకరణ – 42వ రాజ్యాంగ సవరణ (1976).
- 2 సమ న్యాయం, ఉచిత న్యాయ సహాయం కలుగజేయడం. (39 ఎ ప్రకరణ – 42వ రాజ్యాంగ సవరణ 1976)

- 3 ఉత్పాదక సంస్థ ప్రత్యేక పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడం. (43) ప్రకరణ – 42వ రాజ్యాంగ సవరణ, 1976).
- 4 ఆదాయాలలో అసమానతలను తగ్గింపునకు కృషి చేయడం (38వ ప్రకరణ – 44వ రాజ్యాంగ సవరణ 1978.
- 5 సహకార సంస్థలను నెలకొల్పడం, ప్రోత్సహించడం. (43 బి ప్రకరణ 97వ రాజ్యాంగ సవరణ, 2011).
- 6 ఆరేళ్లలోపు శిశువులకు తగిన శ్రద్ధని, ప్రాథమిక విద్యను కలుగజేయడం. (సవరించిన 45వ ప్రకరణ, – 86వ రాజ్యాంగ సవరణ – 2002)
- 7 పరిసరాల రక్షణతోబాటు, అడవులు, వన్య మృగాల సంరక్షణ (48 ఎ ప్రకరణ – 42వ రాజ్యాంగ సవరణ, 1976).
- 8 ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం. (38వ ప్రకరణ – 44వ రాజ్యాంగ సవరణ, 1978). ❑

**(తెలుగు అకాడమి-బి.ఎ.
రెండవ సంవత్సరం పుస్తకం నుండి)**

# భారత రాజ్యాంగ రచనా కాలక్రమం

- 1946 మే 16 : రాజ్యాంగ సభ యొక్క కూర్పు మరియు నిర్మాణాన్ని క్యాబినెట్ మిషన్ ప్లాన్ నిర్దేశిస్తుంది.
- 1946 జూలై : రాజ్యాంగ సభకు ఎన్నికలు పూర్తయ్యాయి. బ్రిటిష్ ఇండియా (అవిభక్త) నుంచి 296 మంది సభ్యులు, 20 స్వతంత్ర భారత రాష్ట్రాల నుంచి 93 మంది సభ్యులు ఎన్నికయ్యారు.
- 1946 జూలై 11 : రాజ్యాంగ సభకు సలహాదారుగా బిఎన్ రావు
- 1946 డిసెంబరు 9 : రాజ్యాంగ సభ ఏర్పాటు (ప్రత్యేక రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తూ, ముస్లిం లీగ్ సమావేశాన్ని బహిష్కరించింది)
- 1946 డిసెంబరు 11 : అధ్యక్షుడిగా నియమితులయ్యారు – రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు హరేంద్రకుమార్ ముఖర్జీ, రాజ్యాంగ న్యాయ సలహాదారు బిఎన్ రావు (ప్రారంభంలో మొత్తం 389 మంది సభ్యులు ఉన్నారు. విభజన తర్వాత ఇది 299కి తగ్గింది.
- 1946 డిసెంబరు 13 : జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగం యొక్క అంతర్లీన సూత్రాలను నిర్దేశించే 'లక్ష్యాల తీర్మానం'ను సమర్పించారు.
- 1947 జనవరి 22 : లక్ష్య తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.
- 1947 ఫిబ్రవరి 27 : ప్రాథమిక హక్కులపై ఉప-సంఘం మొదటి సమావేశం జరిగింది. ఈ ఉప-సంఘంలో 12 మంది సభ్యులు ఉన్నారు. వారిలో ఇద్దరు మహిళలు – హంసా మెహతా మరియు అమృత్‌కౌర్.
- 1947 ఏప్రిల్ 16 : ప్రాథమిక హక్కులపై ఉపసంఘం నివేదిక సలహా కమిటీకి సమర్పించబడింది.
- 1947 ఏప్రిల్ 16–19 : మైనారిటీలపై ఉపసంఘం ప్రాథమిక హక్కుల నివేదికను పరిశీలించి, దాని సిఫార్సులను ఇచ్చింది.
- 1947 ఏప్రిల్ 21–22 : రెండు ఉప కమిటీల నివేదికలపై సలహా కమిటీలో తీవ్రమైన చర్చలు.
- 1947 ఏప్రిల్ 23 : సలహా కమిటీ తన నివేదికను సమర్పించింది. ఆదేశిక సూత్రాలు ఇంకా ఖరారు కాలేదు.
- 1947 జూలై 22 : జాతీయ జెండాను ఆమోదించారు.
- 1947 ఆగస్టు 15 : స్వాతంత్ర్య ప్రకటన
- 1947 ఆగస్టు 29 : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అధ్యక్షుడిగా ముసాయిదా కమిటీ నియామకం. కమిటీలోని ఇతర ఆరుగురు సభ్యులు : కె.ఎం.మున్షి, ముహమ్మద్ సాదుల్లా, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, గోపాలస్వామి అయ్యంగార్, ఎన్.మాధవరావు (అనారోగ్యం కారణంగా రాజీనామా చేసిన బి.ఎల్.మిట్టర్ స్థానంలో నియామకం). టి.టి.కృష్ణమాచారి (1948లో మరణించిన డి.పి. ఖైతాన్ స్థానంలో నియామకం)
- 1948 జూలై 16 : హరేంద్రకుమార్ ముఖర్జీతోపాటు, VT కృష్ణమాచారి రాజ్యాంగ సభ రెండవ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- 1949 నవంబర్ 26 : 'భారత రాజ్యాంగం'ను రాజ్యాంగ సభ ఆమోదించింది.
- 1950 జనవరి 24 : రాజ్యాంగ సభ చివరి సమావేశం. 'భారత రాజ్యాంగం' (395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 భాగాలతో) అందరూ సంతకం చేసి ఆమోదించారు.
- 1950 జనవరి 26 : 'భారత రాజ్యాంగం' అమల్లోకి వచ్చింది.
- దీని పూర్తి చేయడానికి మొత్తం 64 లక్షలు (6.4 మిలియన్లు) ఖర్చు అయింది. ❑

# యూనియన్ - రాష్ట్రాలు - పంచాయతీలు - మునిసిపాలిటీలు - అధికార విభజన

**యూనియన్ జాబితా 7వ షెడ్యూల్ : కొన్ని ముఖ్యమైన అంశాలు**

- 1.రక్షణ
- 2.సైన్యం
- 3.కరెన్సీ-నాణేలు
- 4.అంతర్జాతీయ సంబంధాలు
- 5.విదేశీ వాణిజ్యం
- 6.బ్యాంకులు
- 7.పోర్టులు
- 8.రైల్వేలు
- 9.రహదారులు
- 10.కమ్యూనికేషన్
- 11.అణుశక్తి
- 12.యుద్ధం-శాంతి
- అవశేష విషయాలు : పార్లమెంటుకు చట్టాలను రూపొందించే అధికారం ఉంది.

**రాష్ట్ర జాబితా 7వ షెడ్యూల్ : కొన్ని ముఖ్యమైన అంశాలు**

- 1.శాంతి భద్రతలు
- 2.పోలీస్
- 3.జైళ్లు
- 4.వ్యవసాయం
- 5.పశుపాలన
- 6.ప్రజారోగ్యం, పారిశుధ్యం
- 7.ఆసుపత్రులు, డిస్పెన్సరీలు
- 8.రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్
- 9.మద్యం
- 10.బెట్టింగ్, జూదం

**ఉమ్మడి జాబితా విషయాలు : 7వ షెడ్యూల్ : కొన్ని ముఖ్యమైన అంశాలు**

- 1.విద్య
- 2.అడవులు
- 3.కార్మిక సంఘాలు
- 4.అనియత విద్య
- 5.వివాహం
- 6.దత్తత
- 7.వారసత్వం

**11వ షెడ్యూల్ - పంచాయతీల అధికారాలు : 1992లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఈ షెడ్యూల్‌ను చేర్చారు. ఇందులో 29 సబ్జెక్టులు ఉన్నాయి.**

- 1.వ్యవసాయ విస్తరణతో సహా వ్యవసాయం
- 2.భూమెరుగుదల, భూసంస్కరణల అమలు, భూసమీకరణ, నేల సంరక్షణ.
- 3.పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం
- 4.మత్స్య పరిశ్రమ
- 5.చిన్న నీటిపారుదల, నీటి నిర్వహణ, వాటర్ షెడ్ అభివృద్ధి
- 6.సామాజిక అడవులు, వ్యవసాయ అడవుల పెంపకం
- 7.ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ పాల్గొన్న చిన్న తరహా పరిశ్రమలు
- 8.చిన్న అటవీ ఉత్పత్తులు
- 9.తాగడానికి సురక్షితమైన నీరు
- 10.ఖాదీ, గ్రామీణ మరియు కుటీర పరిశ్రమలు
- 11.గ్రామీణ గృహనిర్మాణం.
- 12.ఇంధనం మరియు పశుగ్రాసం
- 13.గ్రామీణ విద్యుదీకరణ, విద్యుత్ పంపిణీతో సహా
- 14.రోడ్డు, కల్వర్టులు, వంతెనలు, పడవలు, జలమార్గాలు మరియు ఇతర సమాచార మార్గాలు
- 15.ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలతో సహా విద్య
- 16.సాంప్రదాయేతర శక్తి వనరులు
- 17.సాంకేతిక శిక్షణ మరియు వృత్తి విద్య
- 18.వయోజన మరియు అనధికారిక విద్య
- 19.ప్రజా పంపిణీ వ్యవస్థ
- 20.కమ్యూనిటీ ఆస్తుల నిర్వహణ
- 21.షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలలోని బలహీన వర్గాల సంక్షేమం
- 22.వికలాంగులు, మానసిక వికలాంగుల సంక్షేమం సహా సామాజిక సంక్షేమం
- 23. కుటుంబ సంక్షేమం
- 24. స్త్రీ, శిశు అభివృద్ధి
- 25. మార్కెట్లు మరియు సంతలు
- 26. ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డిస్పెన్సరీలతో సహా ఆరోగ్యం మరియు పారిశుధ్యం
- 27. సాంస్కృతిక కార్యక్రమాలు
- 28. గ్రంథాలయాలు
- 29. పేదరిక నిర్మూలన కార్యక్రమాలు

**12వ షెడ్యూల్:మునిసిపాలిటీల అధికారాలు-18 అంశాలు**

- 1.పట్టణ ప్రణాళికతో సహా పట్టణ ప్రణాళిక.
- 2.భూవినియోగం, భవనాల నిర్మాణం యొక్క నియంత్రణ.
- 3.ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి ప్రణాళిక.
- 4.రోడ్లు మరియు వంతెనలు.
- 5.గృహ, పారిశ్రామిక మరియు వాణిజ్య ప్రయోజనాల

కోసం నీటి సరఫరా.

- 6.ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, పరిరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ.
- 7.అగ్నిమాపక సేవలు.
- 8.అర్బన్ ఫారెస్ట్రీ, పర్యావరణ పరిరక్షణ మరియు పర్యావరణ అంశాల ప్రచారం.
- 9.వికలాంగులు మరియు మానసిక బలహీనతతో సహా సమాజంలోని బలహీన వర్గాల సంరక్షణ.
- 10.మురికివాడల అభివృద్ధి మరియు నవీకరణ.
- 11.పట్టణ పేదరిక నిర్మూలన.
- 12.పార్కులు, ఉద్యానవనాలు, ఆట స్థలాలు వంటి పట్టణ సౌకర్యాల ఏర్పాటు.
- 13.సాంస్కృతిక, విద్యా మరియు సౌందర్య అంశాల ప్రచారం.
- 14.స్మశాన వాటికలు, స్మశానవాటికల స్థలాలు మరియు శ్మశాన వాటికలు.
- 15.వీధి దీపాల వ్యవస్థ.
- 16.పశువుల ప్రదర్శనశాలలు, పశువుల శిక్షణ.
- 17.డ్రైనేజీ మరియు మురుగునీటి వ్యవస్థలు.
- 18.గృహ నిర్మాణం మరియు పశువుల నిర్వహణకు సంబంధించిన అంశాలు. ❑




నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలతో..


Sri Y.N.College
(AUTONOMOUS)
(Affiliated to Adikavi Nannaya University, Rajahmahendravaram)
Accredited by NAAC at 'A+' Grade (4th Cycle)
An ISO 9001:2015, 14001:2015 and 50001:2018 Certified Institution
NARSAPUR- 534275, West Godavari District Andhra Pradesh

# రాజ్యాంగ పీఠికే సంగీత ఝరి



- మల్లేపల్లి లక్ష్మయ్య

**పీఠిక మీద జరిగిన చర్చలో చాలా విషయాలు ముందుకు వచ్చాయి. రాజ్యాంగ పీఠికలో దేవుడు, గాంధీ పేర్లను చేర్చాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే మెజారిటీ రాజ్యాంగ సభ సభ్యులు ఆ ప్రతిపాదనలను తిరస్కరించారు. ఇది భారత రాజ్యాంగం ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛ, విశ్వాసాలకు విఘాతం కలిగిస్తుందని భావించి హేతుబద్ధతకు, శాస్త్రీయ ఆలోచనలకు పెద్ద పీట వేశారు. పీఠికలోని భావన అందుకు పొదిగిన పదాలు రాజ్యాంగసభ సభ్యుల తాత్విక దార్శనికలకు అద్దం పడుతున్నాయి. ప్రపంచంలోనే మొట్ట మొదటి ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న అమెరికా రాజ్యాంగ పీఠిక కూడా ఇంతటి విస్తృతిని కలిగి లేదు.**




'భారత రాజ్యాంగ పీఠిక దేశ రాజకీయ భవిష్యత్ దర్శిని' అంటూ రాజ్యాంగ సభ సభ్యులు, రచనా సంఘం సభ్యులు కె.ఎం.మున్షి చేసిన వ్యాఖ్య చాలా ప్రామాణికమైనది. భారత రాజ్యాంగం అమలు జరిగి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఎన్నో విధాలైన చర్చ జరుగుతున్నది. వివిధ రాజకీయ పక్షాలు, సంస్థలు తమదైన రీతిలో రాజ్యాంగాన్ని నిర్వచించుకుంటున్నాయి. రాజ్యాంగం అమలుపైన తమదైన విశ్లేషణ చేస్తున్నాయి. రాజ్యాంగ సారాన్ని అర్థం చేసుకోవడానికి పీఠిక ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చాలా మంది విశ్లేషకులు భావిస్తున్నారు.

1946 డిసెంబరు 13న జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టిన తీర్మానం పీఠిక రూపకల్పనకు పునాది. 1947 జనవరి 22న రాజ్యాంగ తీర్మానాన్ని రాజ్యాంగ సభ ఆమోదించింది. పీఠిక మీద జరిగిన చర్చలో చాలా విషయాలు ముందుకు వచ్చాయి. రాజ్యాంగ పీఠికలో దేవుడు, గాంధీ పేర్లను చేర్చాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే మెజారిటీ రాజ్యాంగ సభ సభ్యులు ఆ ప్రతిపాదనలను తిరస్కరించారు.

ఇది భారత రాజ్యాంగం ప్రకారం వ్యక్తిగత స్వేచ్ఛ, విశ్వాసాలకు విఘాతం కలిగిస్తుందని భావించి హేతుబద్ధతకు, శాస్త్రీయ ఆలోచనలకు పెద్ద పీట వేశారు. పీఠికలోని భావన అందుకు పొదిగిన పదాలు రాజ్యాంగ సభ సభ్యుల తాత్విక దార్శనికలకు అద్దం పడుతున్నాయి. ప్రపంచంలోనే మొట్ట మొదటి ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న అమెరికా రాజ్యాంగ పీఠిక ఇంతటి విస్తృతిని కలిగిలేదు. భారత రాజ్యాంగ పీఠిక అన్ని దేశాల అవగాహనలను మించిపోయే విధంగా ఉన్నది. ముందుగా రాజ్యాంగం కేవలం కొందరు నిపుణులు, మేధావులు, న్యాయవాదులు తయారుచేసిన పత్రం కాదని రాజ్యాంగ నిర్మాతలు స్పష్టం చేశారు. అది భారత ప్రప్రథమ ప్రధాని జవహర్‌లాల్ మాటల్లోనే అత్యంత తెలివైన న్యాయ వాదులు కలిసి ఒకచోట కూర్చున్నంత మాత్రాన ఆ పని అవదు. చిన్నచిన్న కమిటీలు కలిసి విరుద్ధ ప్రయోజనాల మధ్య సమతుల్యం చేయడానికి ప్రయత్నిస్తూ అదే రాజ్యాంగ రచన అన్నా ఆ పని అవదు. విదేశీ అధికారపు నీడలో పని చేసిన కూడా అది సాధ్యం కాదు. రాజకీయ, సామాజిక స్థితిగతులు అనుకూలించి, ప్రజల నుంచి బలమైన ప్రేరణ, ఆశీస్సులు ఉన్నప్పుడే ఆ పని సమర్థవంతంగా అవుతుంది" అదే నిజం.

భారత రాజ్యాంగ రచనకు ముందు జరిగిన అనేక ఉద్యమాలు, ఆందోళనలు, సంఘర్షణలు, ప్రజల ఆశలు, ఆకాంక్షలు అన్నీ కలిస్తేనే భారత రాజ్యాంగం. దాని అంతఃసారం రాజ్యాంగ పీఠిక. అందువల్లనే భారత రాజ్యాంగ రచనా సంఘం రాజ్యాంగ సభ సభ్యుల నుంచే కాకుండా, ప్రజల మనోభావాల ను సరిగ్గా అర్థం చేసుకొని అనేక అంశాల అర్థాల పదాల పొందికను ఒక హారం లాగా పేర్చారు. నిజానికి భారత రాజ్యాం గ పీఠికను చదువుతుంటే ఒక న్యాయపరమైన విషయాన్ని వల్లె

వేస్తున్నట్టు కనిపించదు. అది ఒక ప్రతినాదంగా, నినాదంగా మోగుతోంది. ఒక సంగీత ఝురి లాగా ప్రతిధ్వనిస్తుంటుంది.

అప్పటి వరకు మేము మీరు, మనం వాళ్ళు, నువ్వు నేను, అతను ఆమె అనే విడదీసే బంధాల పదబంధాలు మాత్రమే ఉండేవి. రాజ్యాంగంలో "భారత ప్రజలమైన మనం" అనే ఒక సమిష్టి భావనకు అంకురార్పణ చేసింది రాజ్యాంగ పీఠిక. ఇతర దేశాల లాగా కాకుండా కులాల నిచ్చెన మెట్ల వ్యవస్థలో సాటి మనిషిని మనిషిగానే చూడని ఒక దుర్మార్గమైన విధానానికి రాజ్యాంగ పీఠిక చరమగీతం పాడింది. భారతదేశ ప్రజలమైన మనం, మనమందరం సార్వభౌమ, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామిక గణతంత్ర దేశంగా రూపొందబోతున్నాయని కూడా రాజ్యాంగ పీఠిక సగర్వంగా ప్రకటించింది.

పరదేశ పీడన నుంచి విముక్తిని పొంది స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొని సార్వభౌమత్వాన్ని పొందింది. ప్రజలను ముఖ్యంగా పేదలను, కార్మికులను ఆర్థిక దోపిడీ నుంచి రక్షించడానికి సామ్యవాదాన్ని తన నినాదంగా మలుచుకున్నది. మతా లెన్ని ఉన్నా అందరికీ ఆచరణ ఉంటుందని, ఒక మతం ఇంకొక మతాన్ని ద్వేషించని ఒక సమ భావనను తనలో ఇముడ్చుకున్నది లౌకికవాదం. ప్రజాస్వామ్యం ఈనాటి సమకాలిన సమాజంలో అత్యున్నతమైన ప్రజాపాలన విధానంగా స్వీకరించింది. ప్రభువులు, చక్రవర్తులు లేని ప్రజలే పాలకులుగా ఉండే గణతంత్ర వ్యవస్థను భారతదేశం తన మౌలిక విధానంగా ప్రకటించుకున్నది.

సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాలను తన లక్ష్యాలుగా ప్రకటించుకున్నది. ప్రతి పౌరునికి ఆలోచనల్లో, విశ్వాసాల్లో భగవత్ ఆరాధనా పద్ధతుల్లో ఆచారాలు, వ్యవహారాల్లో స్వేచ్ఛను కూడా ప్రకటించుకున్నది. సమానత్వంలో స్థాయి మాత్రమే కాదని, అవకాశాలు కల్పించాలని పీఠిక అభయమిచ్చింది. జాతి సమగ్రత, సమైక్యతలను, ఐక్యతను, సాధించి వ్యక్తిగత ప్రతిష్టను పెంపొందించడానికి కృషి జరగాలి. ఇటువంటి విప్లవాత్మకమైన భావాలను భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకాలుగా అందించిన రాజ్యాంగ సభ, దాని నిర్మాతలు, రచనా సంఘం చేసిన పరిశ్రమ ఈ దేశం మనుగడలో ఉన్నంత కాలం ప్రజల గుండెల్లో కొలువై ఉంటారు.

పీఠికకు అనుగుణంగానే మన రాజ్యాంగం మౌలికాంశాలైన ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు రూపొందాయి. భారత రాజ్యాంగం మూడవ భాగంలోని ఆర్టికల్ 12 నుంచి 35 వరకు ఉన్న ప్రాథమిక హక్కులు పీఠికలోని అంశాలకు విస్తృతమైన వివరణలు. కార్యాచరణలో అమలుకు అనుగుణంగా మిలిచిన నిబంధనలు. అందులో ఆర్టికల్ 14, 15, 16 సమానత్వానికి, న్యాయాలకు, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఒక చట్టబద్ధమైన హామీని కల్పించాయి. ఆర్టికల్ 17 ఇందులో చాలా విశిష్టమైనది. తరతరాలుగా భారత సమాజాన్ని విషతుల్యం చేసిన అంటరానితనాన్ని ఆ ఆర్టికల్ చట్టబద్ధంగా నిర్మూలించింది. ఆర్టికల్ 18, 19 భావ ప్రకటన స్వేచ్ఛకు, ఆర్టికల్ 20, 21, 22లు జీవించే హక్కులకు ఇట్లా మిగతా ఆర్టికల్స్ అన్నీ భారతీయుడికి అన్ని రంగాల్లో సమానత్వాన్ని, న్యాయాలను, జీవించే హక్కులను అందిస్తున్నది. మత స్వేచ్ఛకు, మైనారిటీ మతాలకు, భాషలకు ఒక రక్షణ కవచాన్ని అవి హామీ ఇస్తున్నాయి. వీటితోపాటు ఆదేశిక సూత్రాలలోని ఆర్టికల్స్ 38, 46 పేదలు, ప్రత్యేకించి ఎస్‌సి, ఎస్‌టిలకు విద్య, ఆర్థిక రంగాల్లో అండగా నిలబడాలని, ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య అసమానతలను తొలగించడానికి ప్రభుత్వాలు సత్వరమే చర్యలు చేపట్టాలని సూచిస్తున్నాయి. నిజానికి భారత రాజ్యాంగం రాక ముందు బ్రిటిష్ వాళ్లు ఎన్నో చట్టాలు చేశారు. 1935 భారత చట్టం కూడా అందులో భాగమే. వాటన్నింటిలో పీఠిక లాంటి అంశం కాని, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు లాంటి రక్షణలు గాని ప్రజలకు లేవు. గత చట్టాలలో, రాజ్యాంగాలలో ప్రభుత్వాల నిర్వహణ, వ్యాపారాల రక్షణ, పన్నులు, శిక్షలు ఇటువంటి రాజ్య రక్షణలే తప్ప ప్రజా శ్రేయస్సు అంశమే అందులో లేదు. అందువల్ల భారత రాజ్యాంగం గతంలోనున్న ప్రభుత్వాల, రాజ్యాల, చక్రవర్తుల చట్టాలు కన్నా భిన్నమైనది.

ఒక రకంగా భారతదేశ చరిత్రలో రాజ్యాంగమే ఒక విప్లవం. ఈ రాజ్యాంగం గతంలోని సామాజిక వ్యవస్థను తలకిందుల చేసింది. కులాలుగా ఏర్పడిన సమాజాన్ని ఐక్యం చేసే ఆచరణకు మార్గం చేసింది. చాలా మంది రాజ్యాంగం అమలులో అసంతృప్తిగా ఉన్నారు. రాజ్యాంగం కాగితాల వరకే పరిమితమైందనే విమర్శ ఉన్నది. అది నిజమే. దీనిలో ఎటువంటి సందేహం లేదు. అయితే రాజ్యాంగం అమలు ఈ దేశంలో పాలకుల మీదకన్నా ప్రజల మీద ఎక్కువ భారం ఉన్నది. ఇక్కడ రాజులు, పాలకులు లేరు. మన ఓటు ద్వారా ఎన్నికవుతున్న వాళ్లే మనల్ని పాలిస్తున్నారు. అంటే ప్రజల్లో రాజ్యాంగం పట్ల, అందులో పొందుపరిచిన హక్కుల పట్ల అవగాహన లోపం ఉంది. అందుకే ప్రజలు గొంతుకలుగా ఉన్న సంఘాలు, సంస్థలు, వ్యక్తులు, రచయితలు, మేధావులు, కళాకారులు కనీసం ఈ 75 ఏళ్ల సందర్భంలోనైనా ప్రజల్లో చైతన్యం కల్పించాలి. ప్రముఖ రాజనీతివేత్త రజని కొఠారి మాటలను ఇక్కడ ఉటంకించడం సబబుగా ఉంటుంది. "ప్రజాస్వామ్య మనుగడకు అట్టడుగున ఉన్న ప్రజల్లో ఉండే చైతన్యమే దోహదపడుతుంది. పైపైన జరిగే చర్చలు దానికి ఉపయోగపడాలి. చర్చ కింది దాకా వెళ్లాలి". ❑

**(మన తెలంగాణ సౌజన్యంతో)**

# భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాలు



- కె.ఎస్.లక్ష్మణరావు

**స్వతంత్ర భారతదేశ చరిత్రలో నవంబరు 26 అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజు. మరీ ముఖ్యంగా ఆధునిక, లౌకిక, ప్రజాస్వామ్య, భారతదేశ నిర్మాణంలో ఈ రోజుకు చాలా ప్రాధాన్యత ఉంది. కారణం 1949 నవంబరు 26వ తేదీన భారత రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1947 ఆగస్టు 15. ఆ రోజుతో తెల్లవాడి పాలన, అంటే సామ్రాజ్యవాదుల పాలన అంతమై, అధికారం భారత పాలకవర్గాల చేతుల్లోకి బదలాయించబడింది. ఈ నూతన పాలక వర్గాలు రాజ్యాంగ సభ నూతన భారత రాజ్యాంగాన్ని రూపొందించింది.**

రాజ్యాంగం ఏర్పడిన తర్వాత చర్చ మొత్తం సహజంగానే రాజ్యాంగం చుట్టే తిరుగుతుంది. అనేకసార్లు పాలకవర్గాలు తమ ప్రయోజనాల దృష్ట్యా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ సభలో ముసాయిదాని ప్రవేశపెడుతూ “రాజ్యాంగం ఎంత ఉన్నతమైనదైనా దాన్ని అమలు చేసే వారు ఉన్నతులు కాకపోతే అది ఒక చెడ్డ రాజ్యాంగంగానే నిరూపించబడుతుంది” అని చేసిన హెచ్చరిక ఆధారంగానే భారత రాజ్యాంగం అమలు చరిత్రని విశ్లేషించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో అసలు భారత రాజ్యాంగ ముఖ్య లక్షణాల గురించి ప్రత్యేక కథనం.

భారత రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని రూపొందించింది. 1949 నవంబరు 26న ఆమోదం పొందిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ నిర్మాణంలో రాజ్యాంగ నిర్మాతలు ఆధునిక ప్రపంచంలోని తాత్విక పునాదులను అనుసరించారు. ఉదారవాదం, ప్రజాస్వామ్య సామ్యవాదం, లౌకికవాదం, గాంధీవాదం మొదలైన మూల సూత్రాలను రాజ్యాంగంలో పొందుపర్చారు. సమన్యాయ పాలన, ప్రాథమిక స్వేచ్ఛలు ప్రజలకు ఉండాలని భావించారు. ప్రజలందరికీ ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం జరగాలని ప్రతిపాదించారు. వీటన్నింటి ఆధారంగా రాజ్యాంగ మౌలిక లక్షణాలు రూపొందాయి.

**లిఖితంగా.. విపులంగా..**

ప్రపంచంలో భారత రాజ్యాంగం అతి పెద్ద లిఖిత రాజ్యాంగం. రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగ రచనకు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు తీసుకుంది. భారత దేశంలోని భిన్నత్వం, అన్ని తరగతుల ప్రయోజనాలు రక్షించాలనే దృక్పథం రాజ్యాంగంలో కనిపిస్తుంది. దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన తరగతుల ప్రయోజనాల పరిరక్షణకు రాజ్యాంగంలో అనేక నిబంధనలను పొందుపర్చారు. అనేక విధులను నిర్వహించడానికి రాజ్యాంగ సంస్థలను ఏర్పాటు చేశారు. రాజ్యాంగం రచించినప్పుడు రాజ్యాంగంలో 395 నిబంధనలు, 22 భాగాలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి. గత ఏడు దశాబ్దాలుగా జరిగిన మార్పుల్లో ప్రస్తుతం రాజ్యాంగంలో 468 నిబంధనలు, 25 భాగాలు, 12 షెడ్యూళ్లు కలవు. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్, 1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పదో షెడ్యూల్, 1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 11వ షెడ్యూల్, 1992లో 74వ రాజ్యాంగ సవరణ ద్వారా 12వ షెడ్యూల్ చేర్చారు. వీటన్నింటి వల్ల భారత రాజ్యాంగం పరిమాణంలో పెద్దదిగా రూపొందింది.

**మౌలిక స్వరూపం..**

భారత రాజ్యాంగంలో మౌలిక స్వరూపం గురించి పేర్కొనలేదు. కానీ 1973లో కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని వివరించి, దాన్ని కాపాడుకోవాలని చెప్పింది. వివిధ కేసుల్లో జస్టిస్ సిక్రి, జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ హెగ్డే మొదలైన వారి తీర్పులను పరిశీలిస్తే రాజ్యాంగ మౌలిక స్వరూప లక్షణాలు తెలుస్తాయి. రాజ్యాంగ ఆధిక్యత, ప్రజాస్వామ్య, సమాఖ్య విధానం, లౌకిక విధానం, సమన్యాయం, సార్వభౌమాధికారం మొదలైనవాటిని మౌలిక లక్షణాలుగా పేర్కొన్నారు. మినర్వామిల్స్ కేస్ (1980), వామన్రావ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1981) కేసుల్లోను సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూప ప్రాధాన్యతను తెలిపింది.

**పీఠిక..**

భారత రాజ్యాంగ లక్ష్యాలను పీఠికలో పొందుపర్చారు. పీఠికలోని 'భారతదేశ ప్రజలమైన మేము' అను వాక్యాన్ని ఐక్యరాజ్యసమితి రాజ్యాంగమైన చాప్టర్ నుంచి గ్రహించారు. రాజ్యాంగం రచించినప్పుడు పీఠిక 'సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా' పేర్కొన్నారు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సామ్యవాద, లౌకిక, సమగ్రత అనే పదాలను నూతనంగా చేర్చారు. దీనితో పీఠిక 'సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా' రూపొందింది. ప్రజలందరికీ ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం చేకూరాలని పీఠిక చెప్పింది. ప్రజలకు స్వేచ్ఛ కల్పించడానికి రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను చేర్చారు. ప్రజలకు సమానత్వం కల్పించడానికి రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపర్చారు. భారతదేశంలో రాజ్యాధినేత ఎన్నుకోబడడంతో దేశం గణతంత్ర రాజ్యంగా రూపొందింది. పౌరులకు మత స్వేచ్ఛను కల్పించడంతో లౌకిక రాజ్యంగా ఉంది. భారతదేశంలో అధికారానికి మూలాధారం ప్రజలు అని పీఠిక తెలిపింది.

## పార్లమెంటరీ ప్రభుత్వం..

భారత రాజ్యాంగం దేశంలో పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి నాయకత్వాన గల మంత్రి మండలి నిజమైన అధికారాలను కలిగి ఉంటుంది. రాజ్యాధినేత అయిన రాష్ట్రపతి నామమాత్ర అధికారాలను కలిగి ఉంటాడు. కేంద్రంలోను, రాష్ట్రంలోను పార్లమెంటరీ తరహా ప్రభుత్వం కొనసాగుతుంది. సమిష్టి బాధ్యత, కార్యనిర్వాహక వర్గం, శాసన నిర్మాణ శాఖకు బాధ్యత వహించడం పార్లమెంటరీ విధానం యొక్క ముఖ్య లక్షణాలు. అయితే బ్రిటిష్ తరహా పార్లమెంటరీ ప్రభుత్వాన్ని భారతదేశం స్వీకరించలేదు. బ్రిటన్‌లో ఇప్పటికీ వారసత్వ రాజరికం కొనసాగుతోంది. కానీ భారతదేశం తనకు తాను గణతంత్ర రాజ్యంగాన్ని ప్రకటించుకుంది.

## స్వతంత్ర న్యాయవ్యవస్థ..

భారత రాజ్యాంగం దేశంలో స్వతంత్ర న్యాయవ్యవస్థను ఏర్పాటుచేసింది. న్యాయవ్యవస్థ ఏకీకృత న్యాయ వ్యవస్థగా ఉంటుంది. రాజ్యాంగంలో చెప్పనప్పటికీ న్యాయవ్యవస్థ న్యాయ సమీక్ష అధికారాన్ని కలిగి ఉంది. గత నాలుగు దశాబ్దాలుగా న్యాయ వ్యవస్థ క్రియాశీలత కొనసాగుతోంది. ప్రస్తుతం సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తితో సహా 31 మంది న్యాయ మూర్తులు కొనసాగుతున్నారు. దేశంలో వివిధ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు 24 హైకోర్టులు ఏర్పడి పనిచేస్తున్నాయి. న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం వ్యవస్థ ఏర్పడింది. ఇటీవల జాతీయ న్యాయమూర్తుల నియామక కమిషన్‌ను 99వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏర్పాటు చేసినప్పటికీ సుప్రీంకోర్టు ఆ సవరణను కొట్టివేసింది. దేశంలో పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడడంలో న్యాయవ్యవస్థ క్రియాశీలక పాత్ర వహిస్తోంది. ఇటీవల కాలంలో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం ప్రాధాన్యత పొందింది.

## సమాఖ్య ఏక కేంద్ర లక్షణాలు

రాజ్యాంగ నిర్మాతలు భారతదేశాన్ని సమాఖ్య, ఏక కేంద్ర లక్షణాల సమ్మేళనంగా రూపొందించారు. సమాఖ్య లక్షణాలైన లిఖిత రాజ్యాంగం, అధికార విభజన, ద్విసభా విధానం, స్వతంత్ర న్యాయ శాఖ మొదలైనవి భారత రాజ్యాంగంలో ఉన్నప్పటికీ ఇది పూర్తి సమాఖ్య కాదు. సమాఖ్యను అధిగమించే ఏకకేంద్ర లక్షణాలు బలంగా ఉన్నాయి. అందువల్లే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారతదేశాన్ని ఏకకేంద్ర స్ఫూర్తితో పనిచేస్తున్న సమాఖ్య రాజ్యంగా వర్ణించాడు. ప్రముఖ రాజ్యాంగ నిపుణుడు కె.సి.వేర్ భారతదేశాన్ని 'అర్ధ సమాఖ్య' అని వర్ణించాడు. ఏక కేంద్ర లక్షణాలైన ఒకే పౌరసత్వం, ఏకీకృత న్యాయవ్యవస్థ, అఖిల భారత సర్వీసుల పాత్ర, కేంద్ర ఆధిక్యత మొదలైనవి రాజ్యాంగంలో ఉన్నాయి.

## ప్రాథమిక హక్కులు..

రాజ్యాంగం మూడో భాగంలో 12 నుంచి 35 వరకు గల నిబంధనల్లో ప్రాథమిక హక్కులను పొందుపర్చారు. భారత పౌరులకు స్వేచ్ఛను కల్పించడానికి ఈ హక్కులు దోహదపడతాయి. సుప్రీంకోర్టు 32వ నిబంధనల ద్వారా, హైకోర్టు 226వ నిబంధన ద్వారా పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటానికి ఐదు రకాల రిట్లు జారీ చేస్తాయి. ఆస్తి హక్కు వివాదం కావడంతో 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక హక్కుల నుంచి తొలగించారు. ప్రస్తుతం ఆస్తి హక్కు ఒక చట్టబద్ధమైన హక్కు మాత్రమే. 2002లో 86వ రాజ్యాంగ సవరణ ద్వారా 21-ఎ నిబంధన చేర్చి, ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా పొందుపర్చారు. అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో ప్రాథమిక హక్కులు తాత్కాలికంగా సస్పెండ్ అవుతాయి.

## ప్రాథమిక విధులు..

రాజ్యాంగ రచనా సమయంలో ప్రాథమిక విధులు రాజ్యాంగంలో లేవు. స్వర్ణసింగ్ కమిటీ సిఫార్సుల ఆధారంగా 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 10 ప్రాథమిక విధులను రాజ్యాంగం 4-ఎ భాగంలో, 51-ఎ నిబంధనలో చేర్చారు. తర్వాత 86వ రాజ్యాంగ సవరణ ద్వారా మరోక ప్రాథమిక విధిని జత చేశారు. ఇప్పుడు రాజ్యాంగంలో 11

ప్రాథమిక విధులున్నాయి. రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని, జాతీయగీతాన్ని గౌరవించడం, హింసను విడనాడడం, ప్రభుత్వ ఆస్తులను కాపాడడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలు ప్రాథమిక విధుల్లో ఉన్నాయి. భారత పౌరుల్లో బాధ్యతాయుత ప్రవర్తనను పెంపొందించే ఆశయంతో ప్రాథమిక విధులను భారత రాజ్యాంగంలో చేర్చారు.

## ఆదేశిక సూత్రాలు..

రాజ్యాంగం నాలుగవ భాగంలో 36 నుంచి 51 వరకు గల నిబంధనల్లో ఆదేశిక సూత్రాలను పొందుపర్చారు. వీటిని ఐర్లండ్ రాజ్యాంగం నుంచి గ్రహించారు. ఆదేశిక సూత్రాలు భారతదేశాన్ని ఒక సంక్షేమ రాజ్యంగా రూపొందించడానికి తోడ్పడతాయి. భారత ప్రజల ఆర్థిక, సామాజిక, జీవన ప్రమాణాలు పెంపొందించడానికి ఆదేశిక సూత్రాలను అమలు చేయాలని రాజ్యాంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. వీటికి న్యాయస్థానాల సంరక్షణ ఉండదు. సంపద పంపిణీ, సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు సౌకర్యాలు మొదలైన అనేక అంశాలను ఆదేశిక సూత్రాల్లో పొందుపర్చారు. అధికారంలోకి వచ్చిన రాజకీయ పార్టీలు, తమ రాజకీయ సిద్ధాంతాలతో నిమిత్తం లేకుండా ఆదేశిక సూత్రాలు అమలు చేయాల్సి ఉంటుంది.

## సార్వజనీన వయోజన ఓటు హక్కు..

భారత రాజ్యాంగం పౌరులందరికీ సార్వజనీన ఓటు హక్కును ప్రసాదించింది. రాజ్యాంగ రచనా సమయంలో 21 సంవత్సరాలు నిండిన స్త్రీ, పురుషులందరికీ కుల, మత, వర్గ, లింగ, జాతి భేదాలు లేకుండా ఓటు హక్కు సార్వత్రికంగా ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ప్రతిపాదించారు. అయితే 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ విజయం సాధించడంలో ఓటు హక్కు ముఖ్యపాత్ర పోషించింది. గత 18వ సాధారణ ఎన్నికల్లో భారత ప్రజలు తమకుగల ఓటు హక్కును విజయవంతంగా వినియోగించుకున్నారు. 16వ సాధారణ ఎన్నికల్లో 33 కోట్ల మంది ప్రజలు ఓటు హక్కును కలిగి ఉండడం ప్రజాస్వామ్య చరిత్రలోనే ఒక అపూర్వమైన విషయం. రాజ్యాంగ నిర్మాతలు ప్రజలందరికీ ఓటు హక్కు ఇవ్వడం ద్వారా ప్రజా సార్వభౌమాధికారం కొనసాగుతుందని విశ్వసించారు.

## దృఢ, అదృఢ రాజ్యాంగం..

భారత రాజ్యాంగం దృఢ, అదృఢ రాజ్యాంగ లక్షణాలను కలిగి ఉంది. రాజ్యాంగంలో 18వ భాగంలో 368వ నిబంధనల ద్వారా రాజ్యాంగ సవరణ జరుగుతుంది. కొన్ని అంశాలను సవరించానికి అమెరికా వలె దృఢమైన పద్ధతి అనుసరిస్తారు. ఉదాహరణకు రాష్ట్రపతి, సుప్రీంకోర్టు, హైకోర్టు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు వంటి అంశాలను సవరించడానికి దృఢమైన పద్ధతితో సవరణ చేస్తారు. కొన్ని అంశాలను బ్రిటన్ వలె అదృఢమైన పద్ధతిలో సవరిస్తారు. రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల పేర్లు మార్పు, దళితులు, గిరిజనుల పాలనకు సంబంధించిన అంశాలు అదృడమైన పద్ధతిలో సవరిస్తారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు మొదలైన వాటిని సవరించడానికి దృఢ, అదృఢ పద్ధతిని అనుసరిస్తారు.

## స్థానిక సంస్థలు..

రాజకీయ వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని మహాత్మాగాంధీతో సహా అనేక మంది అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ రచనా సమయంలో స్థానిక సంస్థల గురించి కేవలం ఆదేశిక సూత్రాల్లో మాత్రమే పేర్కొన్నారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ, అశోక్ మెహతా కమిటీ మొదలైన వాటి సిఫార్సుల ద్వారా దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ఏర్పాటు చేశారు. 1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీ రాజ్ సంస్థలకు, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా మున్సిపల్ సంస్థలకు రాజ్యాంగ హోదా కల్పించారు. రాజ్యాంగంలో 11వ షెడ్యూల్ ద్వారా గ్రామ పంచాయతీలకు 29 అంశాలపై, 12వ షెడ్యూల్ ద్వారా మున్సిపల్ సంస్థలకు 18 అంశాలపై అధికారాలు కల్పించారు.

## అణచివేతకు గురైన వర్గాలు..

భారత సమాజంలో చారిత్రకంగా అణచివేతకు గురైన షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనకబడిన తరగతుల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో అనేక రక్షణలు, రిజర్వేషన్లు కల్పించారు. రాజ్యాంగం 16వ భాగంలో ఈ వర్గాల కోసం కొన్ని ప్రత్యేక నిబంధనలు చేర్చారు. రాజ్యాంగం 5, 6 షెడ్యూళ్లలో గిరిజనుల కోసం, వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక నిబంధనలు చేర్చారు. మండల కమిషన్ నివేదిక అమలులో భాగంగా వెనకబడిన తరగతులకు జాతీయ స్థాయిలో 21 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఈ వర్గాల రక్షణ కోసం జాతీయ ఎస్సీ కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్, జాతీయ బిసి కమిషన్, జాతీయ మహిళా కమిషన్, జాతీయ మైనార్టీ కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ మొదలైన వాటిని ఏర్పాటు చేశారు. వీటిల్లో కొన్ని కమిషన్లకు రాజ్యాంగ పరమైన హోదా కల్పించారు. ❑

(ప్రజాశక్తి సౌజన్యంతో)

# భారత రాజ్యాంగం - లౌకికతత్వం



- ఫైజాన్ ముస్తఫా

"దేవుడు చచ్చిపోయాడు. దేవుడ్ని మనమే చంపేశాం. కాని ఆయన నీడ మాత్రం మనల్ని భయపెడ్తూనే ఉంది" అంటాడు ఫ్రీడ్రిచ్ నీట్జ్. దాదాపు 66 రాజ్యాంగాలు తమ పీఠికలో 'భగవంతుడి' ప్రస్తావన చేస్తాయి. భారత రాజ్యాంగం లౌకికబాట పట్టడానికి నెహ్రూనే కీలక పాత్రధారి. "భీతికొల్పే రీతిలో సంఘటితమైన మతం మూఢ విశ్వాసాలకు, మతాంధతకు దారి తీస్తుందని, అది దోపిడీకి కూడా కారణం అవుతుంద"ని తన ఆత్మకథలో నెహ్రూ రాసుకున్నారు. మతం అవసరం రాజకీయాలకు వస్తుందని ఆయన ఆనాడు ఊహించలేదు. లౌకికవాదమంటే ఫ్రాన్స్‌లోలాగా రాజ్యం నుంచి మతాన్ని స్పష్టంగా విడగొట్టడమో, అమెరికాలాగా మత సంస్థల స్థాపనో కాదని సుప్రీంకోర్టు చాలాసార్లు చెప్పింది. ఎమర్జెన్సీలో సెక్యులర్ అనేమాట కృత్రిమంగా చేర్చారని కాని, దాన్ని తీసెయ్యాలనే డిమాండ్ కాని చాలాకాలంగా మన దేశంలో చర్చనీయాంశాలుగా ఉన్నాయి. కాని భారతదేశ లౌకికతత్వం అశోక చక్రవర్తి కాలం నాటి 'దమ్మా'ల్లోనూ, భారత జాతీయోద్యమ పోరాట ఉన్నత ఆశయాల్లోనూ ఉంది. మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ(బి) ప్రకారం "జాతీయోద్యమ లక్ష్యాలను సమున్నతంగా నిలపడం ప్రతి పౌరుడి ప్రాథమిక కర్తవ్యం" అదీ లౌకికతత్వమంటే!

## లౌకికవాదం స్వయం ప్రతిపత్తినిస్తుంది

లౌకికవాదం వల్ల మైనారిటీలు ప్రత్యేక సౌకర్యాలను అనుభవిస్తున్నారని హిందూత్వవాదం భావన. దాన్ని రద్దు చేయటం ద్వారా మత సంబంధ విషయాల్లో రాజ్యాన్ని తటస్థం చేయొచ్చని వారనుకుంటున్నారు. దురదృష్టవశాత్తూ మత రాజ్యస్థాపన కోసం వెంపర్లాడేవారు అర్థం చేసుకోని విషయమేమంటే లౌకిక తత్వమే మత సంబంధ వ్యవహారాల్లో రాజ్య జోక్యం నుంచి రక్షిస్తుంది. ఈ విషయం వారికి తెలియటం లేదు. మతాలు స్వతంత్రంగా, స్వయం ప్రతిపత్తితో ఉండేది లౌకిక వ్యవస్థలోనే. మత రాజ్యాల్లో రాజ్యం మతాన్ని నియంత్రిస్తుంది. హిందూత్వవాదులు అర్థం చేసుకోవల్సిన విషయమేమంటే మన దేశం లౌకిక వ్యవస్థలో ఉండటమే హిందూ మతం యొక్క స్వయం ప్రతిపత్తిని కాపాడుతుంది. ఇస్లామిక్ రాజ్యాలుగా చెప్పబడే వాటివల్లే ఇస్లాం నాశనం అవడం మనం చూస్తున్నాం కదా!

మహ్మద్ ఘజని, ఇల్తుత్మిష్‌లు ప్రవక్త వారసత్వాన్ని ధిక్కరించి




తమకు తాము చక్రవర్తులుగా ప్రకటించుకోలేదా ? మధ్య యుగ భారతదేశంలో ఈ చక్రవర్తులు తయారు చేసిన జవాబత్ చట్టాలే షారియా చట్టంకన్నా ప్రధానంగా మారాయి కదా! పోప్ అధికారాన్ని కాదని 8వ హెన్రీ రాజు అన్నే బోలియిన్‌ను పెండ్లాడి రాజే అధిపతిగా ఆంగ్లికన్ చర్చి సృష్టించలేదా? 2024లో రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా శంకరాచార్యుల మత సంబంధ విషయాలకంటే రాజ్య నిర్ణయమే కదా చెలామణీ అయ్యింది ? ఇక్కడ మతం కాదు శుభ ముహూర్తం నిర్ణయించింది, రాజ్యమే!

ఆధునిక రాజ్యం ఆత్మకు మోక్షం ప్రసాదించడం తప్పనిసరి చేసిందా ? లేదంటున్నారు 1689 నాటి లేఖలో (ఎ లెటర్ కన్సర్నింగ్ టాలరేషన్) ఆ నాటి బ్రిటన్ రాజకీయ సిద్ధాంత వేత్త జాన్ లాకీ. ఎందుకంటే పౌర హక్కులను 'రక్షించడం, ముందుకు కొనిపోవడం' లక్ష్యంగా ఇక్కడ రాజ్యం ఉనికిలోకి వచ్చింది. రాజ్యం ఒక బాహ్య, భౌతిక విషయం. మతం మనిషి యొక్క అంతరంగిక జ్ఞాన సముపార్జనకు సంబంధించిన విషయం. ఇక్కడ ఆత్మలకు సంబంధించిన విషయం రాజ్యానికి ఒప్పగించబడలేదని వాదిస్తాడాయన.

18వ శతాబ్దంలో లౌకిక వాదం గెలవడానికి కారణం ఆ కాలంలో మతంపై హేతువు గెలవడమే. లౌకికవాదం ఆధునిక కాలపు ఆలోచన కాగా, లౌకికవాద వ్యతిరేకత, మత సంబంధ రాజ్యానికి చెందిన ఒక గతకాలపు ఆనవాలు. ఆధునికతలో మనం విసుగు చెందితే సౌదీ అరేబియాలాగానో, ఇరాన్‌లాగానో, పాకిస్థాన్‌లాగానో మన దేశం మారాలా? మన దేశంలోని అత్యధికమంది హిందువులు ఆ విధంగా కోరుకోవటం లేదు.

## అశోకుని కాలం నాటి శాసనాల ప్రాధాన్యత

మూల రాజ్యాంగంలో లౌకిక అనే మాట లేదు కాబట్టి లౌకికతత్వాన్ని వ్యతిరేకించడం సరైందేనా ? భారత రాజ్యాంగం 1976లోనే లౌకికంగా మారిందనడం శుద్ధ అబద్ధం. క్రీస్తు పూర్వం 268-232 మధ్యన మన దేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తి అశోకుడు. లౌకికతత్వం ఆనవాళ్లు కూడా ఆయన పాలన కాలం నుండే తెలుసుకోవచ్చు. ఆయన కాలం నాటి శాసనాలపై విస్తృతంగా అధ్యయనం చేసిన రాజీవ్ భార్గవ వాటి ప్రాముఖ్యాన్ని వివరించారు. ఏదైనా ఒక మతం రాజ్యమతంగా ఉండటాన్ని శిలా శాసనం-7 వ్యతిరేకిస్తూ "అన్ని మతాలు అన్ని చోట్ల ఉండాలి" అన్నది. ఎందుకంటే అన్ని మతాలూ స్వయం నిగ్రహాన్ని, హృదయ పవిత్రతను కోరుకుంటాయి. నేటి భారతదేశంలో అతి పెద్ద సమస్య విద్వేష ప్రసంగాలు. (అశోకుని) 12వ శిలా శాసనం "ఒక మతాన్ని కీర్తించి, మిగిలిన మతాన్ని తెగనాడకూడద"ని స్పష్టీకరించింది. అశోకుని 'దమ్మాలు' మతం కావు. అవి కొన్ని పాలనా సూత్రాలు. అంటే రాజు అవలంబించాల్సిన సదాచార పరాయణత్వం, నైతికత గురించి పేర్కొన్నాయి. వివిధ మతాల సహజీవనం మాత్రమే కాదు. పరమత సహనానికి మించిన అంశాలు అశోకుడి పాలన అమలు చేసింది.

రాజ్యాంగ రచన ప్రాథమికంగా చేసిన మోతీలాల్ నెహ్రూ కమిటీ ముసాయిదా ప్రతిలో 4(11) "భారతదేశానికి గాని, ఏదైనా రాష్ట్రానికి (ప్రావిన్స్)కు గాని రాజ్య మతం ఉండదు. రాజ్యం ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఏ మతానికీ ఆ అవకాశం ఇవ్వదు" అని రాయబడి ఉంది. భవిష్యత్ స్వరాజ్య భారతం ఎలా ఉండాలో చెప్పింది 1931లో (కరాచీ) జరిగిన కాంగ్రెస్ మహాసభ. ఆ మహాసభ ఆమోదించిన 2(9) తీర్మానంలో "వివిధ మతాలకు సంబంధించిన విషయాలపై రాజ్యం తటస్థంగా ఉంటుంది" అని పేర్కొంది. వి.డి. సావర్కార్ ఆశీస్సులతో హిందూ మహాసభ 1944లో రూపొందించిన ముసాయిదా రాజ్యాంగంలో 7(15) అధికరణంలో రాజ్యానికి గాని, ఏదైనా ప్రావిన్స్‌కు గాని మతం ఉండదని స్పష్టీకరించింది. మరి సావర్కార్ చెప్పిన దాన్ని కూడా మనం నేడు ఎందుకు తిరస్కరిస్తున్నాం ?

రాజ్యాంగ సభలో 1949 అక్టోబర్ 17 నాడు ముసాయిదా రాజ్యాంగంపై చర్చ జరిగే సందర్భంగా హెచ్‌వి కామత్ పీఠికలో దేవుని దయతో ప్రారంభం కావాలని ప్రతిపాదించాడు. ఇంత మతాచారాలున్న దేశంలో "దేవుడి దయవల్ల" దేవుడికి 17 ఓట్లే వచ్చాయి. ఆ ప్రతిపాదన వీగిపోయింది. ఆ విధంగానే 'లౌకిక' అనేమాట ప్రత్యేకంగా ఎవరూ ప్రతిపాదించలేదు. శ్యాంప్రసాద్ ముఖర్జీతో సహా ఎవరూ 'హిందూ రాష్ట్ర' అనే ప్రతిపాదన తీసుకురాలేదు. 1973లో కేశవానంద భారతి కేసులో సుప్రీం కోర్టు మన దేశ మౌళిక లక్షణంగా లౌకికతత్వం ఉండాలన్నది. మన రాజ్యాంగం మాట్లాడని కొన్ని మాటలు, ఉదాహరణకు ఫెడరల్, న్యాబద్ధ సమీక్ష (జ్యుడీషియల్ రివ్యూ) వంటివి చాలా ప్రధానమైనవి. కాని ఇవన్నీ రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణంలో అంతర్భాగంగానే చూడబడుతున్నాయి.

## అధికార పరిధి నమూనా (జ్యూరిస్‌డిక్షన్ మోడల్)

లౌకికవాదం అనేది 'విడగొట్టే నమూనా' అని ప్రచారం చేసే వారు 'అధికార పరిధి' నమూనాను పరిశీలించండి. ఆధునిక ప్రజాస్వామ్య దేశాల్లో అనేక అభిలషణీయ రూపాలున్నాయి. హిందూత్వ కాకుండా, హిందూయిజమే మన రాజ్యాంగ ప్రధాన ఆధ్యాత్మిక వారసత్వ సంపదని ప్రకటించవచ్చు. ఇంగ్లండులో ఆంగ్లికన్ చర్చే ప్రధాన చర్చి. ఆ దేశ రాజు ఆ మతాన్ని రక్షించే వ్యక్తిగా ఉంటాడు. అదే సమయంలో ప్రజలందరికీ వారి వారి మతాన్ని నమ్మే హక్కు, ఆచరించే హక్కు ఆ దేశంలో ఉంది. అక్కడ ఏ మతం యెడలా వివక్ష పాటించడానికి వీల్లేదు. ఐర్లాండ్ రాజ్యాంగ పీఠిక ప్రారంభమే అతి పవిత్రమైన త్రిమూర్తి (మోస్ట్ హోలీ ట్రినిటీ)తో ప్రారంభమవుతుంది. కాని ఏ మతం పట్ల వివక్ష చూపడానికి వీల్లేదు. ఆ దేశంలో ఏ మతమూ రాజ్య మతం కాదు. గ్రీస్ రాజ్యాంగంలోని 3వ అధికరణం ప్రకారం గ్రీక్ ఆర్థడాక్స్ చర్చే ప్రధాన మతంగా ఉన్నా ఏ మతం యెడలా వివక్ష ప్రదర్శించడానికి వీల్లేదు. 5(2) అధికరణం జీవించే హక్కునిస్తుంది. మత విశ్వాసాల ఆధారంగా వివక్ష ప్రదర్శించరాదు. పశ్చిమ థ్రేస్‌లో ముస్లిమ్‌లు మత, న్యాయ సమస్యల పరిష్కారానికి అధికారిని ఎన్నుకునే హక్కు కలిగి ఉన్నారు. ముస్లింలు షారియా చట్టంగాని, సివిల్ కోర్టులు గాని ఏది కావాలంటే దాని ద్వారా వివాదాలు పరిష్కరించుకునే అవకాశం కలిగి ఉన్నారు. పాకిస్థాన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 2 ప్రకారం ఇస్లామ్ ఆ దేశ రాజ్య మతం. ఇతర మతాల వారు ఆ ఆ దేశ అత్యున్నత రాజ్యాంగ పరిధికి అనర్హులు. కాని ఆ దేశ మైనారిటీలు వారి మత సాంప్రదాయాలు పాటించే హక్కు కల్గి ఉన్నారు. మన దేశ లౌకికతత్వం అశోకుడి 'దమ్మం'పై ఆధారపడి వుంది. ప్రజలు నాగరిక సూత్రాలపై ఆధారపడి కలిసి మెలిసి ఉండేలా, అన్ని మతాల్ని సమానంగా చూసేలా ఈ 'దమ్మం' ఉంది. రాజ్యం మతాల యెడల తటస్థంగా ఉండాలి. రాజ్యం మతానికి దూరంగా ఉండాలనే అంశంపై మనం పాకిస్థాన్‌ను వ్యతిరేకించాలి. మన రాజ్యాంగ నిర్మాతలు లౌకిక రాజ్యాన్నే కోరుకున్నారు గాని, మత రాజ్యాన్ని కాదు. మొదటి నుంచి లౌకిక రాజ్యమే మన లక్ష్యంగా ఉంది. దాన్ని బహిరంగంగా 1976లో ప్రకటించారు. ❑

**(నవ తెలంగాణ సౌజన్యంతో)**

# రాజ్యాంగంలో సామ్యవాదం

- యస్.మనోరమ




రాజ్యాంగ పీఠికలోని రెండు పదాల మీద చాలా కాలంగా వివాదాలను సృష్టించారు. సామ్యవాదం-లౌకికవాదం అన్న రెండు పదాలు 1949 నవంబరు 26న రాజ్యాంగ సభ ఆమోదించిన రాజ్యాంగంలో లేవని అందువల్ల వాటికి చెల్లుబాటు లేదని ప్రకటిస్తున్నారు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా పీఠికలో చేర్చిన "సామ్యవాదం-లౌకికవాదం" పదాలను తొలగించాలి అంటున్నారు. ప్రస్తుత లౌకికవాద భావనను "కుహనా లౌకికవాదం" అని అది అత్యధిక జనాభా కలిగిన హిందువులకు వ్యతిరేకంగా ముస్లిం మైనారిటీలను బుజ్జగించే తప్పుడు లౌకికవాదంగా మతపరమైన విద్వేష ప్రచారం చేస్తున్నారు. సామ్యవాదం "విదేశీ దిగుమతి సరుకు", దానికి పీఠికలో స్థానం అనవసరం అంటున్నారు. సామ్యవాద భావ జాలం ప్రపంచంలోని అన్ని దేశాలకు రకరకాల రూపాలతో విస్తరించింది. కొందరికి అది శ్రేయో రాజ్యం మరి కొందరికి అంతరాలను తగ్గించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం వగైరా పలురూపాలలో సామ్యవాద విశ్వజనీనతను పొందింది. భారత జాతీయోద్యమంలో సామ్యవాద భావజాలం అంతర్వాహినిగా సాగింది. దాని కొనసాగింపుగానే రాజ్యాంగంలో ప్రత్యేకించి ప్రభుత్వాలకు మార్గదర్శకాలైన ఆదేశిక సూత్రాలలో ప్రముఖ స్థానం పొందింది. 1976 రాజ్యాంగ సవరణతో నిమిత్తం లేకుండానే సామ్యవాద భావజాలం రాజ్యాంగంలో అంతర్భాగం అయ్యింది. 1976లో సామ్యవాదం పదం పీఠికలో చేర్చ దానికి ముందు నుండి నేను రాజకీయ శాస్త్రం అధ్యాపకురాలిగా వున్నాను. పాఠ్య పుస్తకాల్లో ఆదేశిక సూత్రాలను-సామ్యవాద సూత్రాలు-గాంధేయవాద సూత్రాలు-ఉదారవాద సూత్రాలుగా విభజన వుంది. ఆ నాటికి పీఠికలో సామ్యవాద పదం చేరక పోయినా రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల బోధనపై విభజన ఆధారంగానే జరిగింది.

**ఆదేశిక సూత్రాలలో సామ్యవాద భావజాలం స్పష్టంగా కనిపించే కొన్ని అంశాలు చూడండి**

- 1. పౌరులందరికి తగిన జీవనోపాధిని, వారి సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవడం
- 2. ప్రజలందరికి ఉమ్మడి శ్రేయస్సును సంపదను, ఉత్పత్తి సాధనాలను కేంద్రీకృతం కాకుండా వికేంద్రీకరించడం

3 స్త్రీ పురుషులు సమానమైన పనికి సమాన వేతనం

- 4. సమిష్టి సంక్షేమంకోసం జాతీయ వనరుల వినియోగం.




- 5. యువతను, పిల్లలను దోపిడీ నుంచి రక్షించడం.
- 6. అసమానతలను నిర్మూలించడానికి సంపద కొద్ది మంది దగ్గర పోగు పడకుండా చూడడం.
- 7 పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం.


ఇవన్నీ సామ్యవాద భావజాలానికి సంబంధించినవిగా ఎవరైనా గుర్తించగలుగుతారు. అందువల్ల పీఠికలో "సామ్యవాదం" పదాన్ని చేర్చడం ఆదేశిక సూత్రాలలోని సామ్యవాద భావజాలానికి స్థానం కల్పించడం మాత్రమే. ఆదేశిక సూత్రాలలో పొందుపరిచిన ఈ విధానాలకు అనుగుణంగానే ప్రభుత్వాలు పరిపాలన సాగించాలి. ఈ సూత్రాలకు విరుద్ధంగా ప్రభుత్వ విధానాలు వుండకూడదు. అలాంటి విధానాలన్నీ రాజ్యాంగ ఉల్లంఘనలే అవుతాయి. ప్రభుత్వ విధానాల వల్ల సంపద కొద్దిమంది దగ్గర పోగుపడడం, జాతీయ వనరుల, ప్రకృతి సంపద ప్రజల ఉమ్మడి ప్రయోజనాలకు వినియోగ పడకుండా కొద్ది మందికి ప్రైవేటు ఆస్థులు కావడం ఆదేశిక సూత్రాలకు విరుద్ధం.

సామ్యవాదం-లౌకికవాదం పదాలను పీఠిక నుండి తొలగించాలని బీజేపీ రాజ్యసభ మాజీ సభ్యులు సుబ్రహ్మణ్యస్వామి, న్యాయవాది అశ్వనీ ఉపాధ్యాయలు సుప్రీంకోర్టుకు ఈ వివాదాన్ని తీసుకువెళ్లారు. కోర్టు వారి వాదనలను తిరస్కరించింది. సామ్యవాదం, లౌకికవాదం రాజ్యాంగంలో అంతర్భాగం అని తేల్చి చెప్పింది. ఈ పదాల మీద ఎందుకు దాడి చేస్తున్నారు? అన్నది అసలు ప్రశ్న. భారతదేశాన్ని "మత రాజ్యంగా మార్చాలంటే పీఠికలోని లౌకిక" పదం వుండ కూడదు. దేశాన్ని కార్పొరేట్ మిత్రులకు ధారాదత్తం చెయ్యడాన్ని, సంపద కేంద్రీకరణ, పెరుగుతున్న అంతరాలను పెంచుతున్న ప్రభుత్వ ఆర్థిక విధానాల మీద ఎప్పటికైనా పీఠికలోని సామ్యవాదం ఎదురు నిలుస్తుంది. ఇదే ఈ పదాల వివాదం వెనుక వున్న అసలు రహస్యం. ❑

# మన రాజ్యాంగంలో భారతీయత...!



- యోగేంద్ర యాదవ్




భారత రాజ్యాంగంలోని భారతీయత ఏమిటి ? భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభలలో మన సంవిధానంపై జరిగిన చర్చ ఆ ఆసక్తికర మైన ప్రశ్నను పూర్తిగా ఉపేక్షించింది. పాలక పక్షానికే కాకుండా ప్రతిపక్షానికీ అది ఒక ఇబ్బందికరమైన ప్రశ్నే. లోక్‌సభ ఎన్నికలలో సొంత మెజారిటీని సాధించుకోలేకపోయిన నేపథ్యంలో ప్రస్తుత దశలో ఆ ప్రశ్నను లేవనెత్తడం అంత వివేకవంతమైన పనికాదని పాలక పక్షం తప్పక భావించి ఉంటుంది. ఈ కారణంగా బీజేపీ తన భావజాలపరమైన ఉత్సాహాన్ని నియంత్రించుకుని రాజ్యాంగాన్ని ప్రశ్నించే పనిని పార్లమెంటు వెలుపల తన మేధో మద్దతుదారులు, సహ ప్రయాణీకులకు వదిలివేసింది. పార్లమెంటులో ప్రధాన మంత్రి భారత రాజ్యాంగ పరిరక్షణకు తన నిబద్ధతను నొక్కి చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తిని పాటించడంలో తమ ప్రభుత్వం అద్వితీయంగా వ్యవహరిస్తోందని ఆయన వివరించిన తీరు ఒక నిరర్థక హాస్య సన్నివేశంగా పరిగణించాలి. ప్రతిపక్షాలకు ఆ ప్రశ్న సైద్ధాంతికంగా ఒక జటిల సమస్యగా, సాంస్కృతికంగా చమత్కారపూరితమైనదిగా అనిపించి ఉండవచ్చు. కనుకనే అవి ఆ ప్రశ్నను నిర్లక్ష్యం చేశాయి. రాహుల్‌గాంధీ తన ప్రసంగంలో సావర్కార్ గురించి ప్రస్తావించినప్పుడు ఆ ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు ఉద్యుక్తుడు అయినట్టు కనిపించాడు కానీ ఆయన దానిపై మనసు పెట్టలేదు. అలా ప్రస్తావించి ఇలా వదిలివేశారు. ఆ చర్చ యథావిధిగా రాజకీయ వాదోపవాదాలుగా, పరస్పరం బురద జల్లుకోవడంగా దిగజారింది.

పాలక ప్రతిపక్షాలు పట్టించుకోనంత మాత్రాన ఆ ప్రశ్న ప్రాధాన్యం కోల్పోతుందా ? రాజ్యాంగం పట్ల భారతీయ జనతా పార్టీ కొత్త శ్రద్ధాసక్తులు, ప్రేమానురాగాలను చూసి మనం మోసపోకూడదు సుమా! మన రాజ్యాంగబద్ధ గణతంత్ర రాజ్యంపై కనిపించీ కనిపించకుండా జరుగుతున్న ఒక దాడి మధ్యలో మనం ఉన్నాం. మరి ఈ దాడికి రాజ్యాంగం న్యాయబద్ధతను ప్రశ్నించడం ఒక అనివార్యత. ఆ సంవిధాన భారతీయతను ప్రశ్నించడమనేది రాజ్యాంగంపై దాడి చేస్తున్న వారి బలమైన ప్రధాన భావజాల అస్త్రం. సందేహం లేదు. అదొక ఆలోచనాత్మకమైన ప్రశ్న. నిబద్ధతతో దానిని తర్కించవలసి ఉంది. మన రాజ్యాంగాన్ని చాలా వరకు మన వలసపాలకుల భాషలో ఆలోచించి రాయడం జరిగింది. ఆధునిక పాశ్చాత్య రాజ్యాంగవాద ఆలోచనా స్రవంతి నుంచి గ్రహించిన అంశాలతో భారత రాజ్యాంగ రచనా నిర్మాణం జరిగింది. ఆ రాజ్యాంగం 'భారతీయ సంప్రదాయానికి 'విరుద్ధమైనది', 'విదేశీయమైనది' అని రాజ్యాంగ సభలోనే పలువురు సభ్యులు ఆక్షేపించారు. దాని 'భారతీయత' గురించి పలు ప్రశ్నలు అప్పుడే లేవనెత్తడం జరిగిందనే విషయాన్ని మనం మరువకూడదు.

ఆధునికతావాద, విశ్వజనీన దృక్కోణం ఈ ప్రశ్నకు సబబైన సమాధానం కాబోదనే వాస్తవాన్ని కూడా అంగీకరిద్దాం. 'ఆధునిక భారత రాజ్యాంగం విధిగా భారతీయ మైనదిగా ఎందుకు ఉండాలి?' అని ప్రశ్నించవచ్చు. అయితే ఇది ఆ ప్రశ్నకు మాటకు మాటమాత్రమే అవుతుంది. ఇటువంటి అనుచిత ప్రతినిందతో ప్రయోజనం వుండదు. ప్రతి రాజ్యాంగ మూ తన సొంత సందర్భంలో సాంస్కృతిక వాస్తవికత అనే పరీక్షలో నిలబడాలి. ఈ ఆధునికతా ప్రతిస్పందన కూడా ప్రతికూలంగా పరిణమించవచ్చనే వాస్తవాన్ని విస్మరించకూడదు. ఆధునిక రాజ్యాంగ నిర్మాతలు గతం నుంచి పూర్తిగా వేరు పడడానికి తీవ్ర ఆసక్తి చూపారు. ఈ కారణంగానే అది భారతీయత నుంచి వేరు పడిందని, మన నాగరికతా విలువలకు పరాయిదిగా ఉన్నదనే భావన చాలా మందిలో ఏర్పడేందుకు దారితీసింది.

అసలు భారతీయత అంటే ఏమి కాదో మొదటచూద్దాం. భారత రాజ్యాంగం భారతదేశ గతం నుంచి ప్రభవించింది కాదు. రాజ్యాంగ నిర్మాతలు దానిని అలా ఉద్దేశించలేదు. 'విదేశీ'మైనది ఏదీ అంటకూడదు, సోకకూడదని కూడా వారు భావించలేదు. దానితో ప్రభవించింది కానేకాదు. ఒక లిఖిత రాజ్యాంగం అవసరమైన ఆధునిక రాజ్య వ్యవస్థ సందర్భాన్ని వారు విస్మరించలేదు. ఈ రీత్యా భారత రాజ్యాంగం అనేది ఒక విరోధాభాస. అనూచానంగా వస్తున్న మన జీవనస్రవంతికి సంబంధించిన ఏదో ఒక లక్షణం ఉన్నంత మాత్రాన అది భారతీయమైనదని చెప్పడానికి వీలులేదు. రాజ్యాంగ లిఖిత ప్రతిపై భారతీయ ఇతిహాసాలు, పురాణగాథలను చిత్రించిన బొమ్మలు దాన్ని

భారతీయమైనది చేయలేదు. భారత శిక్షా స్మృతికి భారతీయ న్యాయసంహితగా పునః నామకరణం దాన్ని భారతీయమైనది చేయలేదు. భారత రాజ్యాంగంలో భారతీయతకు అన్వేషణ రెండు రూపాలను తీసుకుంటుంది. ఒకటి మరో దానికంటే మరింత ఎక్కువగా మౌలికమైనది. అభ్యుదయ ఆకాంక్షాభరిత అవతారంలో ప్రామాణికతకు ఒక కొత్త నవీనత అవసరం. భారతీయ తరహా రాజ్యాంగం అంటే పాశ్చాత్య దేశాల నుంచి స్వీకరించిన రాజనీతి చింతనను పూర్తిగా వదిలివేయవలసి ఉంటుంది. మన నాగరికతా వారసత్వం ప్రాతిపదికన రాజ్యాంగ సంస్థలను పూర్తిగా సరికొత్త రీతుల్లో నిర్మించుకోవలసి ఉంటుంది. గాంధీ తన 'హింద్ స్వరాజ్'లో కోరింది ఇదే. కనుకనే శ్రీమన్ నారాయణ్ వంటి గాంధేయవాదులు భారత రాజ్యాంగం భారతీయ మేధాశక్తికి న్యాయం చేయలేదని వాపోవడానికి కారణమయింది. గత శతాబ్దిలో అమలులోకి వచ్చిన ఏ కొత్త రాజ్యాంగమూ (ఇరాన్, బొలీవియాని మినహాయిస్తే) ఈ ప్రామాణికత పరీక్షకు నిలబడలేవు. ప్రత్యామ్నాయ రాజ్యాంగం కోసం అన్వేషణ సహేతుకమైన ఆకాంక్షే కావచ్చుగానీ, అటువంటి రాజ్యాంగానికి సుసంబంధమైన ముసాయిదా అనేది ఏదీ ఎవరి వద్దా లేదు. ఈ దృష్ట్యా సంవిధానపరమైన భారతీయత అనేది ఇంకా రూపుదిద్దుకుంటున్న గుణమే.

మరింత సాధ్యమైన వివరణ రచనాపరమైన మౌలికత. స్వీకరించి అంశాల పునర్ రూపకల్పనలో నవ్యదనం. భారత రాజ్యాంగ భారతీయతను ఈ దృష్ట్యా వివిధ గీటురాళ్లతో పరీక్షించవచ్చు : పాశ్చాత్య రాజ్యాంగ నిర్మాణ సంప్రదాయం నుంచి గ్రహించిన అనేక అంశాలను భారతీయ సందర్భానికి అనుగుణంగా ఎలా పునర్ సర్దుబాటు చేసి మార్చి వేశారు? ఈ కొత్త ఏర్పాటు భారత నాగరికతా ప్రస్థాన ప్రశస్తతను ప్రతిబింబిస్తున్నదా? రాజ్యాంగానికి ప్రాతిపదికగా ఉన్న తాత్త్వికత మన మేధో సంప్రదాయాలతో ఏకీభవించేదిగా ఉన్నదా? ఈ రాజ్యాంగం పనిచేస్తున్న తీరు ఈ భావనలను ధ్రువీకరిస్తున్నదా? ఈ సమంజసమైన, ఉపయుక్తమైన ప్రశ్నలను అడిగినప్పుడు భారత రాజ్యాంగంలోని భారతీయతను మనం చూడగలుగుతాం. మూడేళ్లకంటే తక్కువ వ్యవధిలోనే రాజ్యాంగాన్ని రాసి ఉండవచ్చు. అయితే ఒక శతాబ్దికి పైగా సాగుతున్న ఆలోచనల ద్వారా అది రూపుదిద్దుకున్నది. సారాంశంలో రాజ్యాంగం 'ఆధునిక భారతీయ రాజకీయ చింతన' నుంచి రూపుదిద్దుకున్న మౌలిక శాసనం. ఆ సమున్నత ఆలోచనా స్రవంతి ఏ ఒక్క వాదం లేదా దృక్పథానికి పరిమితమైనది కానందున, భారత్ గురించిన విభిన్న పోటీదాయక దార్శనికతల మధ్య సమతుల్యతను మన రాజ్యాంగం ప్రతిబింబించింది. మన మేధో సంప్రదాయాల విభిన్న, బహుళ రీతుల పట్ల ప్రగాఢ అవగాహనతో అది పరిపుష్టమైంది. వలస పాలన అందించిన ఆధునికత ప్రభావంతో మన రాజ్యాంగం ఒక నవ్య సొంత భారతీయ ఆధునికతను రూపొందించేందుకు ఉద్దేశపూర్వకంగా ప్రయత్నించింది. రాజ్యాంగ నిర్మాణాన్ని ప్రభావితం చేసిన సత్ సంకల్పమది. గత 75 ఏళ్లుగా న్యాయశాస్త్ర మీమాంస, న్యాయ వివాదాల పరిష్కార అనుభవాలు భారత ప్రజలు–రాజ్యాంగం గురించి వినని వారితో సహా – ఈ భారతీయ రాజ్యాంగ నైతికతా స్పృహను కలిగి ఉన్నారని, దానికి నిబద్ధులయి ఉన్నారని చూపుతున్నాయి.

భారత రాజ్యాంగ భారతీయతా గుణం మీకు కనిపించదు. సుపరిచితాలు అయిన వివిధ లక్ష్యాలు, రీతి రివాజులను ఒక కొత్త విశిష్ట మౌలిక శాసనపత్రాన్ని రూపొందించేందుకు కలిపివేయబడ్డాయి. ప్రామాణిక సమాఖ్య రాజ్యానికి బదులుగా 'యూనియన్ ఆఫ్ ఇండియా'గా రూపకల్పన చేయడం ఆధునిక యుగ పూర్వపు రాజ్యవ్యవస్థ బహుళ అంతస్థులకు అనుగుణంగా ఉంది. యూరోపియన్ శైలిలో 'జాతి–రాజ్యం'గా కాకుండా 'రాజ్య–జాతి' (స్టేట్–నేషన్)గా జరిగిన నిర్మాణం సాంస్కృతిక, సామాజిక వైవిధ్యాన్ని సంపూర్ణంగా గౌరవించిన మన ప్రాచీన సంప్రదాయాన్ని ప్రతిబింబించింది. భారత రాజ్యాంగ లౌకికవాద లక్షణాలు అమెరికన్ లేదా ఫ్రెంచ్ తరహా లౌకికవాదానికి ప్రతిరూపాలు కావు. 'సూత్రబద్ధ దూరం'ను పాటించే భారతీయ తరహా లౌకికవాదం మైత్రీ సంప్రదాయం నుంచి స్ఫూర్తి పొందింది. సర్వ ధర్మ సంభవ అనే భావం ఆదర్శానికి అది సన్నిహితంగా ఉన్నది. భారత రాజ్యాంగ 'సామ్యవాద' లక్షణాలు కరుణ లేదా క్రియాశీల దయ అనే సూత్రానికి కొనసాగింపు. అవును, కుల వ్యవస్థ, అస్పృశ్యత దురాచారాల తిరస్కృతి సుదీర్ఘ సామాజిక, మత సంస్కరణల సంప్రదాయాల ప్రాతిపదికన జరిగింది. భారత్‌లో పరంపర అనేది గతాన్ని పరిరక్షించుకోవడం గురించి కాదు. అది మన వర్తమానాన్ని పునర్ చైతన్య పరచుకుని, పునశ్శక్తిమంతం చేసుకోవడం గురించి. ముందటి తరాల నుంచి గ్రహించిన వివేకంలోని మంచిని స్వీకరించి, దానికి కొత్త గుణాత్మక రూపమివ్వడం. చెడు లేదా కాలం చెల్లిన దాన్ని త్యజించడం ఆధారంగా జరిగడమే పరంపర పరమార్థం. ఇదే మన రాజ్యాంగం చేసింది. భారత రాజ్యాంగ భారతీయత బ్రెడ్ పకోడా లాంటిదని చెప్పవచ్చు. విదేశీ తెల్ల రొట్టెను ప్రామాణికమైన భారతీయ ఆహారంగా మార్చివేసింది. లేదూ, గ్రహించిన సాంకేతికతను భారతీయ స్ఫూర్తి, విలువలను ప్రతిబింబించే ఒక కళారూపాన్ని నిర్మించేందుకు ఉపయోగించే భారతీయ సినిమా లాంటిది. బ్రెడ్ పకోడా లేదా భారతీయ సినిమాలా భారత రాజ్యాంగమూ మన దేశీయ ప్రతిభకు ఒక నిదర్శనం–అది చాలా ఆధునికమైనది, విలక్షణంగా భారతీయమైనది. ❑

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)

# భారత రాజ్యాంగం.. బౌద్ధం




- పిళ్ళా కుమారస్వామి

**భారతదేశ తాత్విక చింతనను మలుపు తిప్పింది బౌద్ధం. ఆ బౌద్ధం బోధించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం, అహింస, సహనం వంటి ఆధునిక విలువలపైన ఆధారపడి భారతదేశ రాజ్యాంగం రూపొందించబడింది. భారత రాజ్యాంగం రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బౌద్ధమతం నుంచి ప్రేరణ పొందారు. ఆయన సామాజిక న్యాయం, కుల వివక్ష నిర్మూలన వంటి విలువలను నొక్కి చెప్పారు. రాజ్యాంగం ఈ ఆదర్శాలను ప్రతిబింబిస్తుంది. వ్యక్తిని గౌరవించే లౌకిక రాజ్యాన్ని ప్రోత్సహిస్తుంది.**

**భా**రత రాజ్యాంగం 3వ భాగంలో సమానత్వపు హక్కు ప్రకటించబడింది. 15వ అధికరణం కుల, మత, లింగ వివక్ష తలకు తావే లేదని ప్రకటించింది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఇన్ని దశాబ్దాల తర్వాత కూడా ఈ దేశంలో ఇంకా బహిష్కృతులున్నారు. నిషిద్ధ మానవులున్నారు. వారి ఇళ్లు ఇంకా ఊరి బయటే ఉన్నాయి. వారి జీవనం ఇంకా వెలివాడల్లోనే మగ్గిపోతూ ఉంది. సమాజం ఇంకా ఆధునికం కాకపోవడం వల్లే ఇంకా బుద్ధుని బోధనలు గాని రాజ్యాంగం చెప్పిన, రాజ్యాంగంలో రాసుకున్న విలువలు గాని ఇంకా ప్రజలు అందుకోలేకపోతున్నారు. నడిస్తే నేల మీద పాదముద్రలు పడకూడదని, వారి నీడ తమను తాకకూడదని, ఎక్కడా ఉమ్మడానికి వీల్లేదని తాటాకులు, ఉమ్మి ముంతలు కట్టుకొని తిరిగేలా 'మనుధర్మం' దళితులను శాశ్వత నేరస్తులుగా చేసి శిక్షలు ఖరారు చేసింది. ప్రత్యేకంగా ఏ నేరం చేయనక్కరలేదు. మాదిగ కులంలోనో, మాల కులంలోనో, మరో దళిత కులంలోనో పుడితే చాలు !

బౌద్ధం వీటన్నిటిని తిరస్కరించి అతని వృత్తిని, కులాన్ని బట్టి కాకుండా అతని మానసిక నిర్మలత్వాన్ని బట్టి బౌద్ధ భిక్షువు కావచ్చని బౌద్ధం చెప్పింది. వృత్తిని బట్టి పవిత్రతను కులాన్ని బట్టి అతని హోదాను గుర్తించకుండా మనిషిని మనిషిగా చూడాలని కమ్యూనిజం చెప్పింది. ఈ ఆధునిక భావాల వెలుగులో భారత రాజ్యాంగం పురుడు పోసుకుంది.

డాక్టర్ అంబేద్కర్ యూరోపియన్ రాజ్యాంగాల నుంచి ప్రేరణ పొందినట్లు చెబుతుంటారు. కాని, ఆయనే స్వయంగా 25




నవంబరు 1949 నాటి తన ప్రసంగంలో ఇది పూర్తిగా బౌద్ధం నుంచి స్వీకరించినట్లు చెప్పారు.

భారత రాజ్యాంగం యొక్క తుది ముసాయిదాను 1950 జనవరి 26న సమర్పిస్తూ భారతదేశం బౌద్ధ కాలం నాటి పార్లమెంటరీ ప్రజాస్వామ్య భారతదేశంగా మారిందని చెప్పారు. బౌద్ధానికి, ప్రజాస్వామ్యానికి ఎంతో సంబంధం వుంది. బుద్ధుని కాలంలోనే బౌద్ధ భిక్షు సంఘాలు పార్లమెంటరీ విధానాలు పాటించాయి. ఆధునిక కాలానికి తెలిసిన పార్లమెంటరీ ప్రక్రియకు సంబంధించిన అన్ని నియమాలను ఆ సంఘాలు ఆనాడే పాటించాయి. భిక్షువుల సీటింగ్ ఏర్పాట్లకు సంబంధించిన నియమాలు, మోషన్లు, తీర్మానాలు, కోరం, విప్, ఓట్ల లెక్కింపు, బ్యాలెట్ ద్వారా ఓటింగ్, సెన్సర్ మోషన్, రెగ్యులరైజేషన్, రెస్ జ్యుడికాటా (పునఃసమీక్షకు అవకాశం లేని తుది తీర్పు) మొదలైన వాటికి సంబంధించిన నియమాలన్నీ బౌద్ధ సంఘంలో ఉన్నాయి. ఈ పార్లమెంటరీ విధాన నియమాలను బుద్ధుడు ప్రవేశపెట్టాడు. ఆనాటి గణ సమాజాలలో ఉన్న నియమాలతోపాటు కొత్త నియమాలను చేర్చాడు. స్వేచ్ఛాలోచనకు, స్వయం ప్రతిపత్తికి బౌద్ధ సంఘాలు మద్దతు ఇచ్చాయి. ఇవన్నీ వినయ పిటకంలో పొందుపరిచారు.

ప్రముఖ చరిత్రకారుడు ఎరిక్ హాబ్స్‌బామ్ భారతదేశంపై

బౌద్ధమత చారిత్రక ప్రభావంను వివరిస్తూ డాక్టర్ అంబేద్కర్ రాజకీయ ఆలోచనలపై బౌద్ధం అపారమైన ప్రభావాన్ని చూపించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ బౌద్ధమతాన్ని ప్రజాస్వామ్యయుత మతంగా భావించారు.

1954 అక్టోబరు 3న రేడియో ప్రసంగంలో అంబేద్కర్ ఇలా ప్రకటించారు. "నా సామాజిక తాత్విక చింతనలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం భావాలను ఫ్రెంచ్ విప్లవం నుంచి అరువు తెచ్చుకోలేదు. వాటిని బుద్ధుని బోధనల నుంచి పొందాను. బౌద్ధంలో స్వేచ్ఛ, సమానత్వానికి సౌభ్రాతృత్వానికి అత్యున్నత స్థానం ఉంది. సోదరభావానికి, మానవత్వానికి మరో పేరే బౌద్ధం". బౌద్ధంలో ప్రజాస్వామ్యం గురించి అంబేద్కర్ చెబుతూ ఇలా అంటాడు. "భిక్షు సంఘానికి అత్యంత ప్రజాస్వామ్య రాజ్యాంగం ఉంది. బుద్ధుడు భిక్కులలో ఒకరు మాత్రమే. ఆయన కేబినెట్‌లో ప్రధానమంత్రిగా ఉండేవారు. ఆయన ఎప్పుడూ నియంత కాదు. ఆయన మరణానికి ముందు ఎవరినైనా ఒకరిని నియమించమని రెండుసార్లు భిక్షువులు అడిగారు. సంఘానికి అధిపతి తాను కాదని ధర్మం సంఘానికి సుప్రీం కమాండర్ అని చెప్పాడు. అతను నియంతగా ఉండటానికి నిరాకరించాడు. నియంతను నియమించడానికి నిరాకరించాడు. పాశ్చాత్య ప్రజాస్వామ్యంకు సంబంధించిన ఆదర్శం, సమగ్రత, గౌరవానికి ప్రాధాన్యతనిస్తూ, ధర్మంలోని అనేక లక్షణాలు, అంతర్దృష్టులతో నిండి ఉంది బౌద్ధం. ధర్మం లేని నిజమైన ప్రజాస్వామ్య రాజకీయం ఉంటుందా ? ప్రజా జీవితంలో ధర్మంకంటే మరేదైనా అవసరమా ? సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలను "రాజ్యాంగ నైతికత" దృక్పథం నుంచి చూడాల్సిన అవసరం నేడు ఉంది. దలైలామా బౌద్ధమతం, ప్రజాస్వామ్యం రెండూ ఒకే దృక్కోణాన్ని పంచుకుంటాయని నమ్ముతారు". బౌద్ధమతం, ప్రజాస్వామ్యం అనుకూలంగా ఉండటమే కాదు. అవి ప్రతి వ్యక్తి సమానత్వాన్ని అంగీకరిస్తాయి. అప్పటి సంఘం ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేసిందని అతను భావించాడు. భారత రాజ్యాంగంలోని అధికరణం 14 చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పింది. చట్టం నుంచి ప్రజలందరికీ సమాన రక్షణ లభిస్తుంది. పౌరులకు గల ఈ హక్కును ప్రభుత్వం ఏ పౌరునికి నిరాకరించరాదని రాజ్యాంగం చెబుతుంది. పౌర దర్శకత, స్వావలంబన అనేవి నిజానికి బౌద్ధ విలువలు. కానీ అవి సార్వత్రికమైనవి కూడా.

బౌద్ధమతం, ప్రజాస్వామ్యం ఒకదానికొకటి అవసరం అని డేవిడ్ కాజిన్స్కీ అభిప్రాయపడ్డారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన మైన హక్కులను, అవకాశాలను వాగ్దానం చేసింది. అయినప్పటికీ కొందరు సర్వ హక్కులనూ యధేచ్ఛగా అనుభవిస్తున్నారు. ఇంకొందరు తమ కనీస హక్కులను సాధించుకోవడానికి నిరంతర పోరాటం చేయాల్సి రావడం స్వతంత్ర భారతంలో విషాదం. స్వేచ్ఛ, సమానత్వం అనేవి రాజ్యాంగంలో ఉన్నా వాటి ఉనికి సమాజంలో లేదు. అందుకని - రాజ్యాంగం హామీ ఇచ్చినా చాలా మంది ఆ హామీని నమ్మి హాయిగా, స్వేచ్ఛగా ఈ దేశంలో బతకలేకపోతు న్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రజలకు అందేలా చూసే బాధ్యత ప్రభుత్వాలది. ప్రభుత్వాలు సమాజాన్ని చైతన్యవంతం చేయాలి. ప్రజల హక్కులను బాధ్యతలను-అందరికీ అర్థం అయ్యేలా చేయాలి. తరతరాలుగా ఉన్న సామాజిక అంతరాల కారణంగా కొన్ని కులాల వారి మనస్సుల్లో పేరుకొని పోయి ఉన్న 'ఉన్నత' భావన - కొన్ని కులాల వారి మనస్సుల్లో ఉన్న తక్కువ భావన చెరిగిపోవాలి. అలాంటి మానసిక పరివర్తన సమాజంలో రాకుండా 'సమానత్వం' సాధ్యం కాదు.

అందుకే ఎండ్లూరి సుధాకర్ తన నల్ల ద్రాక్ష పందిరి కవితలో ఇలా చెప్తాడు "నేనేనాటికైనా నలుగురి మధ్య స్వేచ్ఛగా బతగ్గల నా ? నలుగురూ కలిసి నా వృషణాల మీద తన్నినప్పుడు నా జాతి మర్మాంగాలను క్రూరంగా కోసేసినపుడు నా స్త్రీలని రాక్షసంగా చెరచి చంపినపుడు నన్నింకా తుంగలో తొక్కి సంచుల్లో కుక్కుతున్నప్పుడు లోలోపల అంటరానితనపు ఫర్మానాలు అచ్చు వేసుకుంటున్నప్పుడు నమ్మకమంటే నాకింకా అనుమానమే" మన దేశ రాజ్యాంగంలో అత్యంత ప్రధానమైనది పీఠిక. ఈ పీఠికను ఎవరూ మార్చడానికి వీలు లేదు. ఈ పీఠిక ఇలా ఉంది. భారత ప్రజలమైన మేము, భారతదేశాన్ని సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి, పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనల స్వాతంత్ర్యాన్ని, అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చడానికి, వారందరిలో వ్యక్తిత్వ గౌరవాన్ని, జాతీయ సమైక్యతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించ డానికి మన ఈ రాజ్యాంగ పరిషత్‌లో 1949, నవంబరు 26వ తేదీన ఎంపిక చేసుకొని, శాసనంగా రూపొందించుకున్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము. బుద్ధుడు తన సంఘంలో ప్రజాస్వామ్యాన్ని గణతంత్రాన్ని సామ్యవాదాన్ని అమలు చేశాడు. బౌద్ధాన్ని పూర్తిగా ఆకలింపు చేసుకున్న అంబేద్కర్ ఈ భావాలను రాజ్యాంగ పీఠికలోనే పొందుపరిచాడు. పౌరులందరికీ సమాన హోదాను, సమాన అవకాశాలను, ప్రజల మధ్య సౌభ్రాతృత్వం పెంచడానికి రాజ్యాంగం దోహద పడుతుంది. అయితే రాజ్యాంగంలోని ఆశయాలకు, ఆదర్శాలకు సామాజిక వాస్తవానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. వైరుధ్యం వుంది. దేశంలో సామాజిక రాజకీయ సంక్షోభాలు ఏర్పడిన పుడు ఈ వైరుధ్యం తీవ్రతరం అవుతుంది.

"రాజ్యాంగానికి, సామాజిక వాస్తవానికి మధ్య పూర్తిగా అంతరం ఉన్నప్పుడు ప్రజల దృష్టిలో అది ఒక కల్పనగానే

ఉంటుంది. ఈ అంతరం ఏ మేరకు తగ్గుతుందో లేదా తొలగి పోతుందో ఆ మేరకు రాజ్యాంగం వాస్తవంగా ఉంటుంది" అని లెనిన్ అన్నాడు. బుద్ధుని కాలం వేరు. సైన్సు ఎంతో అభివృద్ధి చెందిన నేటి కాలం వేరు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెంది నప్పటికీ దేశంలో రాజకీయ రంగంలో సమానత్వం ఉన్నప్పటికీ, సామాజిక, ఆర్థిక రంగంలో అసమానతలు కొనసాగుతూ ఉన్నాయి. రాజకీయాల్లో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉంది. కానీ సామాజిక, ఆర్థిక జీవితంలో సమానత్వం లేకుండా ఎంతకాలం ఉండగలం ? ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాజకీయ ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడుతుంది. ఎంత తొందరగా ఈ వైరుధ్యాన్ని రూపు మాపగలిగితే అంత మంచిది. అలా కాకపోతే అసమానత్వంతో బాధపడుతున్న వారు ఏ ప్రజా స్వామ్యాన్ని రాజ్యాంగ సభ రూపొందించిందో దాన్ని బద్దలు కొడతారంటారు ప్రొ. శేషయ్య. బుద్ధుడు సమాజంలోని దుఃఖాన్ని రూపుమాప డానికి అష్టాంగ మార్గాలు సూచించాడు. పంచశీల బోధించాడు. కానీ ప్రజల ఆకలిని పోగొట్టడానికి రాజ్యాంగం పని హక్కును ఒక ప్రాథమిక హక్కుగా, ఒక చట్టంగా రూపొందించలేక పోయింది. అంటరానితనాన్ని నిర్మూలించలేక పోయింది. దీన్ని ఎండ్లూరి సుధాకర్ తన కవితలో ఇలా చెపుతాడు.

"బుక్కెడు బువ్వకోసమో – దోసెడు గంజికోసమో
ఆ పిల్ల మా గుడిసెల ముందు బౌద్ధ భిక్షువయ్యేది –
పేగులు ఏడుస్తున్నాయో పెదవులు నవ్వుతున్నాయో
నాలుగు ముఖాల వాడు కూడా నుదురు చూసి చెప్పలేడు
అన్నానికి కళ్లు లేవు గానీ ఉంటే
ఎండిన మెతుకులు కూడా చెమ్మగిల్లి ఉండేవి
అంటరానితనానికి ఆకలికి మధ్య
ఆ పిల్ల చెరువెండిన చేప పిల్లలా గిల గిలా తన్నుకునేది"
(నల్లద్రాక్ష పందిరి).

బుద్ధుడు తన ఆరామాన్ని సంఘాన్ని వివిధ వనాలలో, ప్రకృతి మధ్య ఏర్పాటు చేశాడు. బుద్ధుడు పర్యావరణానికి పెద్దపీట వేశాడు. భూటాన్, లడఖ్ వంటి బౌద్ధ ప్రభావిత ప్రాంతాలు పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇది బౌద్ధ తత్వాల ఆధునిక ప్రస్తుతతను చాటుతుంది. మన పొరుగు దేశం భూటాన్ బౌద్ధ దేశం. ఆ దేశం పర్యావరణానికి పెద్దపీట వేసి అంతర్జాతీయంగా ఎన్నో ప్రశంసలు పొందింది. కార్బన్ న్యూట్రల్ కంట్రీగా ప్రపంచంలో గుర్తింపును తెచ్చుకొంది. ఆ విధంగా భారతదేశంలోని లద్దాఖ్ కూడా కార్బన్ న్యూట్రల్ ఎన్‌టిటిగా అభివృద్ధి చేయాలి. ఇది దేశానికి ఒక హాల్‌మార్క్‌గా సృష్టించడమే మనం బుద్ధునికి ఇచ్చే గొప్ప నివాళి.

బౌద్ధం పురుషులతోపాటు మహిళలకూ సమాన హక్కులు కల్పించిన తొలి తాత్విక ధార్మిక పద్ధతిగా చరిత్రలో నిలిచింది. బుద్ధుడు తన కాలంలోనే సాంఘికంగా నిరాదరించబడిన మహిళలకు బిక్షుణిగా జీవించే అవకాశాన్ని కల్పించాడు. సమానత్వం, అహింస, సహనం, స్వేచ్ఛ, వివక్షారహితంగా ఉండటం వంటి ఆదర్శాలు బౌద్ధ ధర్మంలో కేంద్ర బిందువులుగా నిలిచాయి.

ఈ తాత్విక ప్రభావం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగంలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. రాజ్యాంగం భారతదేశ పౌరులందరికీ ఆర్టికల్ 15 ద్వారా కుల, మత, లింగ, జాతి, ప్రాంత వివక్షలు లేకుండా – సమాన హక్కులు, విధులు కల్పిస్తుంది. మన రాజ్యాంగం చూపిన మార్గమే బౌద్ధ ధర్మం చూపిన మార్గం.

ఉదాహరణకు ఈ విశ్లేషణ ఆర్టికల్ 19(1) (a) ప్రకారం రచయితకు ఏర్పడిన హక్కులో భాగంగా రాయబడినట్లుగా గమనించవచ్చు. ఇక్కడ చర్చించిన అంశాలు చారిత్రక, తాత్విక విశ్లేషణలు బౌద్ధ ధర్మం బోధించిన సామాజిక సమానత్వ భావనలపైన, రాజ్యాంగం కల్పించిన బలమైన నైతిక పునాదులపైన చర్చగా మనం చూడొచ్చు. చాలా మంది భారత రాజ్యాంగం ఇతర దేశాల రాజ్యాంగాల నుంచి కాపీ చేసిందని భావిస్తారు. కానీ, వాటిలోని ప్రాథమిక విలువలు స్వాతంత్యం, సమానత్వం, న్యాయం, మానవ హక్కులు అన్ని బౌద్ధ ధర్మ మూల సూత్రాల నుంచే పుట్టినవేనని చరిత్ర, తాత్విక విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ మూలసారాన్ని పునరావిష్కరించడమే భారత రాజ్యాంగంలో జరిగింది. అందుచేత భారత రాజ్యాంగాన్ని ఒక పునర్నూతన బౌద్ధ ధర్మసూత్రంగా చూడవచ్చు.

భారత రాజ్యాంగంపైన కాకుండా భారత దేశ జెండాపైన బౌద్ధం ప్రభావం ఉంది. బౌద్ధం ప్రభావం ప్రపంచంలో అతి కొద్ది చక్రవర్తులలో ప్రజారకం ప్రజారంగకంగా పరిపాలించిన అశోకుని ధర్మచక్రాన్ని భారత దేశ జెండాపైన స్వీకరించారు. ఇది బౌద్ధమతాన్ని స్వీకరించిన అశోక చక్రవర్తి స్థాపించిన ధర్మచక్రం. ధర్మచక్రంలోని 24 చువ్వలు బుద్ధుని బోధనలను సూచిస్తాయి. అవి నైతిక సూత్రాలను నొక్కి చెబుతాయి. ఇవే మరో రకంగా ఆదేశిక సూత్రాలుగా వచ్చి చేరాయి. ఇవి పాలకుల నైతిక జీవనశైలికి, సమాజ నిర్మాణానికి మార్గదర్శక సూత్రాలయ్యాయి.

భారతదేశ జెండాలో అశోకచక్రాన్ని చేర్చడం ద్వారా న్యాయం, ధర్మం, శాంతియుత సహజీవనానికి దేశ నిబద్ధతను సూచిస్తుంది. సమాజంలో మానసిక పరివర్తన, చైతన్యం లేనంత వరకు రాజ్యాంగ ఆదర్శాలు పూర్తిగా సాకారం కావు. ఇది బౌద్ధం ద్వారానే సాకారమౌతుంది. ప్రభుత్వం, సామాజికవేత్తలు ప్రజలు కలిసి ఈ అంతరాన్ని తగ్గించడానికి కృషిచేయాలి. అప్పుడే బౌద్ధం, రాజ్యాంగం సూచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం వాస్తవ రూపం దాల్చగలవు. ❑

# శ్రమ జీవుల 'ప్రజా రిపబ్లిక్' ఉద్యమం



- డి.వి.వి.యస్.వర్మ

1950 జనవరి 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. దేశం రిపబ్లిక్‌గా అవతరించింది. నాటి నుంచి ప్రభుత్వపరంగా రిపబ్లిక్ దినోత్సవాలు జరుగుతున్నాయి. అవి ప్రభుత్వ శాఖలు, సంస్థలకే పరిమితమై, ప్రజల భాగస్వామ్యం లేకుండా సాగిపోతున్నాయి. రాజ్యాంగం మనందరిదీ. మనకు మనమే సమర్పించుకున్న రాజ్యాంగం. ఈ రాజ్యాంగానికి మనమే యజమానులం. దేశంలో అత్యధిక సంఖ్యాకులు శ్రమజీవులు. పరిశ్రమలలో కార్మికులుగా, అసంఘటిత రంగ శ్రామికులుగా, వృత్తి సంఘాల సభ్యులుగా, వ్యవసాయ కూలీలుగా, కౌలు రైతులుగా, స్వయంగా సాగు చేస్తున్న రైతులుగా పలు రంగాల్లో వున్నారు. అలాగే వివిధ రంగాల్లో సమాజానికి సేవలు అందిస్తున్న వారు వున్నారు. దేశ సంపద ఉత్పత్తిలో ఈ శ్రమ జీవులే కీలకపాత్ర పోషిస్తున్నారు. దేశంలో అన్ని రంగాలకు శిరోధార్యంగావున్న రాజ్యాంగ కార్యకలాపాల్లో ప్రజల భాగస్వామ్యం వుండి తీరాలి. అలాంటి భాగస్వామ్యాన్ని మనకు మనమే కల్పించుకోవాలి. ప్రజా రిపబ్లిక్ దినోత్సవం మన కోసం మనమే నిర్వహించుకోవాలి. ఆర్థిక రంగంలో సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తున్న సకల రంగాల శ్రమజీవులు రాజకీయ రంగంలో కేవలం ఓటర్లుగానే మిగిలి పోకూడదు. రాజ్యాంగం మీద రాజకీయంగా జరుగుతున్న దాడిని రాజకీయంగా ప్రతిఘటించడానికి సిద్ధపడాలి. కేంద్రంలో అధికారంలో వున్న మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరిచి, దానిని మార్చడానికి అడుగులు వేస్తున్నది. మోదీ ఎలాంటి దాపరికం లేకుండా తనకు తాను హిందూ జాతీయవాదినని ప్రకటించుకున్నారు. మెజారిటీ జాతీయవాదానికి వీలుగా పౌరసత్వ చట్టాలను తెచ్చారు. మత విద్వేష రాజకీయాలు చేస్తున్నారు.

బీజేపీ మాతృసంస్థ ఆర్‌ఎస్‌ఎస్ బహిరంగంగానే రాజ్యాంగాన్ని సవాలు చేస్తున్నది. హిందూ రాష్ట్ర నినాదం త్వరలోనే సాకారం కానున్నదని ప్రకటించింది. భారత రాజ్యాంగం పట్ల ఆర్‌ఎస్‌ఎస్ వైఖరి అందరికీ తెలిసిందే. రాజ్యాంగం ఆమోదించినప్పుడే వారు వ్యతిరేకించారు. ఇది అతుకుల బొంత రాజ్యాంగం అన్నారు. దీనిలో జాతీయత లేదన్నారు. అంతటితో సరిపెట్టుకోలేదు. ప్రపంచ ప్రశంసలు పొందిన మనుధర్మ శాస్త్రమే దేశానికి తగిన రాజ్యాంగం అని ప్రకటించారు. ఇప్పుడు జరుగుతున్నది రాజ్యాంగానికి, ఆర్‌ఎస్‌ఎస్ హిందూ రాష్ట్ర నినాదానికి మధ్య సంఘర్షణ. రాజ్యాంగాన్ని మట్టు పెట్టాలనే ఈ సంఘర్షణలో శ్రమజీవులు పాత్రధారులు కావాలి. ఆర్‌ఎస్‌ఎస్ హిందూ రాష్ట్ర నినాదం దేశాన్ని మత రాజ్యంగా మారుస్తుంది. మత రాజ్యాలలో రాజ్యాంగాలు వుండవు. మత గ్రంథాలే రాజ్యాంగం పాత్ర నిర్వహిస్తాయి. హిందూ రాష్ట్రలో మనుధర్మ శాస్త్రం రాజ్యాంగం అవుతుంది.

శ్రమ జీవులు పని విభజన అర్హతను బట్టి కాకుండా కులాలను బట్టి నిర్ణయం అవుతుంది. హిందూ రాష్ట్రలో శ్రమజీవులు శాశ్వతంగా కట్టు బానిసలౌతారు. కుల విభజన శ్రమజీవుల ఐక్యతకు భంగం కలిగిస్తుంది. మత రాజ్యాలలో ప్రజాస్వామ్యం వుండదు. పౌరహక్కులు వాటికి చట్టబద్ధత వుండదు. శిక్షలు తప్పును బట్టి కాకుండా కులాల ఆధారంగా వుంటాయి. మత రాజ్యాలలో ఓటు హక్కు, ఎన్నికలు వుండవు. నియంతలే వుంటారు. ప్రస్తుతం ఓటు హక్కు వున్నందునే వివిధ పథకాలు పేరుతో రాజకీయం శ్రమజీవులను పట్టించుకోక తప్పడం లేదు. ప్రభుత్వాలను మార్చే శక్తి మన ఓటులో వుంది. మత రాజ్యాలలో వివక్ష వుంటుంది. మైనారిటీ మతస్థులు సమాన హక్కుల లేని రెండో తరగతి పౌరులు అవుతారు. మహిళలు, దళితులు, బహుజనుల పట్ల వివక్ష కొనసాగుతుంది.

అందువల్ల శ్రమజీవులు సమైక్యంగా రాజ్యాంగ రక్షణకు పూనుకోవాలి. హిందూ రాష్ట్ర నినాదాన్ని రాజకీయంగా ఎదుర్కొనాలి. ఆర్‌ఎస్‌ఎస్ హిందూ రాష్ట్ర నినాదం దాడి నుంచి రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ఎంత అవసరమో రాజ్యాంగ ఫలాలను దక్కించుకోడానికి తగిన విధంగా దానిని అమలు చేయించడానికి ఉద్యమించడమూ అంతే అవసరం. ఈ ఉద్యమానికి కూడా ప్రజా రిపబ్లిక్ దినోత్సవం వేదిక కావాలి.

రాజ్యాంగం పీఠిక ప్రజలందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పించాలని ప్రకటించింది. కాని సామాజిక రంగంలో కుల వివక్ష, మహిళల పట్ల వివక్ష, మైనారిటీల పట్ల వివక్ష నేటికీ కొనసాగుతున్నది. అమానుషమైన దాడులు, అత్యాచారాలు, హత్యాకాండ సాగిపోతున్నది. వివక్ష వున్నచోట సమానత్వం వుండదు. ప్రజాస్వామ్య విలువలు వుండవు. సమాన అవకాశాలు వుండవు. శ్రమజీవులు వివక్షకు తావు లేని ప్రజా రిపబ్లిక్‌ను సాధించుకోవాలి. రాజ్యాంగం అందరికీ ఆర్థిక న్యాయం జరగాలని ప్రకటించింది. దీనికి సమాజంలో అంతరాలు తగ్గాలి. అందరికీ అవకాశాలు లభించాలి. కాని గత 11 ఏళ్లలో అంతరాలు విపరీతంగా పెరిగాయి.

ఒక శాతం మంది కార్పొరేట్లు, బిలియనీర్ల దగ్గర 46 శాతం దేశ సంపద పోగుపడింది. పది శాతం మంది దగ్గర 78 శాతం దేశ సంపద గుట్ట పడింది. ఈ కార్పొరేట్లకే కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కోట్ల రూపాయలు పన్ను రాయితీలు, రుణమాఫీలు ఇచ్చింది. 60 శాతంగా వున్న సామాన్యులు, పేదల దగ్గర కేవలం ఐదు శాతం సంపద మాత్రమే వుంది. అత్యధిక ఆర్థిక అంతరాలున్న దేశాల్లో మన దేశం అగ్రస్థానంలో వుంది. దేశ ప్రజలకు ఆర్థిక న్యాయం అన్నది అర్థరహితంగా మారింది. సకల తరగతుల శ్రామికులు కేవలం నెల జీతగాళ్ళు, రోజు వారీ కూలీలు మాత్రమే కాదు. వీరే సరుకులను, సంపదను, సేవలను సృష్టిస్తున్నారు. ఈ సంపదలో తగిన వాటా వారికి దక్కడం లేదు.

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల ప్రకారం దేశ సంపద, సహజ వనరులు ప్రజలందరికీ చెందాలి. దీనికి విరుద్ధంగా మోదీ ప్రభుత్వం అడవులను, గనులను, సముద్ర తీరాలను తన కార్పొరేట్ మిత్రులకు ధారాదత్తం చేసింది. వాటి నుంచి కోట్లాది సంపదను ప్రైవేటు వ్యక్తులు సొంతం చేసుకుంటున్నారు.

మరో ఆదేశిక సూత్రం ప్రకారం సంపద కొద్ది మంది దగ్గర పోగుపడకూడదు. కాని పోగుపడింది. దానిని వికేంద్రీకరించాలి. ఈ సంపదలలో తగిన వాటా శ్రమజీవులకు దక్కాలి. కార్పొరేట్ల దగ్గర పోగుపడ్డ సంపదను పునఃపంపిణీ చెయ్యాలి. కార్పొరేట్ పన్ను పెంచడం, వారసత్వ పన్ను, సంపద పన్ను విధించడం ద్వారా దాదాపు 20 లక్షల కోట్ల రూపాయల అదనపు ఆదాయం సమకూరుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ అదనపు నిధులతో జాతీయ సంక్షేమ నిధిని ఏర్పాటు చెయ్యాలి. ఈ సొమ్ముతో శ్రమ జీవులందరికీ హక్కుగా నివాసం, ఆహార భద్రత, విద్య-వైద్య సదుపాయాలు, కనీస మౌలిక ఆదాయం కల్పించాలి. ఈ నిధుల నుంచి రైతుల పంటలకు లాభసాటి ధరలు, నిరుద్యోగానికి శాశ్వత పరిష్కారాలు సాధించాలి. ఆదేశిక సూత్రాలలో కార్మికులకు పరిశ్రమల యాజమాన్యంలో భాగస్వామ్యం కల్పించాలని సూచిస్తే దానికి విరుద్ధంగా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను ఈ ప్రభుత్వం తెచ్చింది. కార్మికులకు హేతుబద్ధమైన పని గంటలు వుండాలని ఆదేశిక సూత్రాలు ఘోషిస్తుంటే ఈ ప్రభుత్వం 12-16 గంటల పనిదినానికి జెండా ఊపింది. ఈ తరహా రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమైన ప్రతి చర్య ను శ్రమజీవులు ప్రతిఘటించాలి. ప్రజా రిపబ్లిక్ అన్నది శ్రమ జీవుల రాజకీయ నినాదం. బీజేపీ, ఆర్ఎస్ ఎస్‌ల రాజకీయా లను, భావజాలాలను ఓడించడం ఒక లక్ష్యం. కార్పొరేట్ల దగ్గర పోగుపడ్డ సంపద పునఃపంపిణీ ద్వారా శ్రమ జీవులందరికీ గౌరవప్రదమైన స్వతంత్ర జీవనాన్ని సాధించడం మరో లక్ష్యం.

దోపిడీ, వివక్షలు లేని సమాజాన్ని సాకారం చేసుకునే అంతిమ లక్ష్యానికి సాగిపోవాలి. పలు రంగాలలో చీలిపోయిన శ్రమ జీవులు, వివక్ష తరగతుల సమూహాలు ఒక్కటైతే అది ప్రజా ఉద్యమం అవుతుంది, ఉప్పెనగా మారుతుంది. అసాధ్యాలను సుసాధ్యం చేస్తుంది. ❑ **(విశాలాంధ్ర సౌజన్యంతో)**



## 'హిందూ రాష్ట్ర రాజ్యాంగం' సంకల్పాలు

**- సంజయ్ పాండే**

2025 ఫిబ్రవరి 2 వసంత పంచమి రోజున మహా కుంభ మేళాలో శాంభవి పీఠాధిపతి స్వామి ఆనంద్ స్వరూప్ మహా రాజ్ ఓ ప్రకటన విడుదల చేశారు. వివిధ రంగాలకు చెందిన 21 మంది సనాతన పండితులు 501 పేజీల 'హిందూ రాష్ట్ర' రాజ్యాంగాన్ని మనుస్మృతి, కౌటిల్యుని అర్థశాస్త్రం, రామరాజ్యం లోని ధర్మాల ఆధారంగా రూపొందించారని తెలిపారు.

- 'హిందూ రాష్ట్ర రాజ్యాంగం ప్రకారం.. సనాతన ధర్మ అనుయాయులకు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే హక్కు.
- హిందువులకు, జైన, సిక్కు, బౌద్ధ మతాల అనుచరులకు మాత్రమే ఎన్నికలలో ఓటు హక్కు. ఇతరులకు వుండదు.
- 'ధర్మ సంసద్' (పార్లమెంటుకు) పోటీ చేసే అభ్యర్థులు వేద గురుకుల(పాఠశాల) విద్యార్థి అయి ఉండాలి.
- నచ్చని ప్రజా ప్రతినిధిని వెనకకు పిలిచే హక్కు'.
- ఏకసభ్య శాసనసభ 'రాజ్యాంగం'.
- ప్రతి పౌరుడికి సైనిక సేవ తప్పనిసరి.
- వ్యవసాయ ఆదాయానికి పూర్తి పన్ను మినహాయింపు
- 'హిందూ' న్యాయ వ్యవస్థ అమలు.
- దేశంలో ప్రాచీన వేద గురుకుల విద్యా విధానాన్ని అనుసరించి, అన్ని ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు గురుకులాలుగా మార్పు.
- రాష్ట్ర ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న అన్ని మదర్సాలు (ఇస్లామిక్ పాఠశాలలు) మూసివేత.
- ఏకపత్నీ వ్రతం అమలు. కుల వ్యవస్థ రద్దు.
- ఉమ్మడి కుటుంబ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది.
- క్రైస్తవులు, ముస్లింలు, యూదుల దేశాలు ఉన్నాయి. కానీ హిందువుల దేశం లేదు' అని ఆయన అన్నారు. ❑

# దేశభక్తి

దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

పాడి పంటలు పొంగిపొరలే
దారిలో నువు పాటు పడవోయ్
తిండి కలిగితే కండ కలదోయ్
కండ కలవాడేను మనిషోయ్

ఈసురోమని మనుషులుంటే
దేశమే గతి బాగుపడునోయ్
జల్దుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరకులు నింపవోయ్

వెనక చూసిన కార్యమేమోయ్
మంచి గతమున కొంచెమేనోయ్
మందగించక ముందు అడుగేయ్
వెనుకపడితే వెనకే నోయ్

పూను స్పర్థను విద్యలందే
వైరములు వాణిజ్యమందే
వ్యర్థ కలహం పెంచబోకోయ్
కత్తి వైరం కాల్చవోయ్

దేశాభిమానం నాకు కద్దని
వొట్టి గొప్పలు చెప్పుకోకోయ్
పూని ఏదైనాను ఒక మేల్
కూర్చి జనులకు చూపవోయ్

సొంత లాభం కొంత మానుకు
పొరుగు వానికి తోడుపడవోయ్

దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుషులోయ్

చెట్టపట్టాల్ పట్టుకొని
దేశస్థులంతా నడువవలెనోయ్
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నియు మెలగవలెనోయ్

మతం వేరైతేను యేమోయ్
మనసు లొకటై మనుషులుంటే
జాతమన్నది లేచి పెరిగి
లోకమున రాణించునోయ్



**- గురజాడ అప్పారావు**

# పాడుదమా స్వేచ్ఛా గీతం

పాడుదమా స్వేచ్ఛాగీతం
ఎగరేయుదమా జాతిపతాకం
దిగంతాలు నినదించి విశ్వ విఖ్యాతి నొందగా జాతి గౌరవం
॥ పాడుదమా ॥

జలియన్ వాలా బాగు దురంతపు
నెత్తుటి ధారలు గొత్తుకొని
ఉరికొయ్యల చెరసాలల గోడల
దారుణాలు తలకెత్తుకొని
పొగిడిన కాలం పోరాడిన కాలం
మరి మరి ఒకపరి తలచుకొని
మృతవీరుల గాధలు తెలుసుకొని
॥ పాడుదమా ॥

వందేమాతరమని నినదించిన
వీరుల శౌర్యం తలచుకొని
స్వాతంత్రం నా జన్మహక్కని
గర్జించిన గళమందుకొని
పోరాట ఫలం స్వాతంత్ర ఫలం
కలకాలం కాపాడుకొని
కడు గర్వంగా కొనియాడుకొని
॥ పాడుదమా ॥


మన్యం గుండెల మంటై రగిలిన
విప్లవ జ్యోతి స్ఫూర్తియని
గుండు కెదురుగా గుండె నిలిపిన
తెలుగు సింగముల తెగువగని
చీకటి గుండెల బాకై మెరిసిన
గరిమెళ్లను గురుతుంచుకొని
మన తెలుగు తేజమును నింపుకొని
॥ పాడుదమా ॥

జనగణమనముల జాగృతినింపిన
జెండా గాథలు చెప్పుకొని
జయహే జయజయహే జననీ యని
జయ గీతమ్ములు పాడుకొనీ
పావన చరితం పరిమళభరితం
అఖండ భారత ఖండమని
అది అక్షయ అమృతభాండమనీ
॥ పాడుదమా ॥



**రచన : గంటేడ గౌరునాయుడు**


శ్రీమారుతి విద్యాసంస్థల వారి
9441636336
08819-222278, 99890 76252
శ్రీ మారుతి E.M. స్కూల్
( Recognized by Govt of A.P)
NURSERY
to
X Class
బొమ్మల వీధి,
తణుకు
తణుకు నుండి
అన్ని గ్రామాలకు
బస్సు
సదుపాయం కలదు.
08819-222278 99890 76252
శ్రీ మారుతి జూనియర్ కాలేజ్
బొమ్మలవీధి, తణుకు.
గ్రూపులు: M.P.C., Bi.P.C., M.E.C., C.E.C. (EM & TM)
IIT-JEE, EAPCET, NEET, CA FOUNDATION
సెల్: 99893 63632, 99890 76252
శ్రీ మారుతి డిగ్రీ కాలేజ్
( ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ సంస్థ)
శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడివీధి, నరేంద్ర సెంటర్, తణుకు.
B.Sc (MATHEMATICS) B.Sc (CHEMISTRY) B.Sc (PHYSICS),
B.Sc (COMPUTER SCIENCE) B.Sc (BOTANY) B.Sc (ZOOLOGY),
B.Com (GENERAL) B.Com (COMPUTERS) B.C.A
కళాశాల ఛైర్మన్
యస్.వి.వి. సత్యనారాయణ (నాని)


IIT
NEET
Foundation
School
ADMISSION
IN PROGRESS
Joyful
Learning
Pre - KG to X Class (E.M)
roots
School of Essential Faculties
TANUKU
(08819) 225988
94408 64017
96523 92277
2023 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక స్థాయిలో నిలిచి,
ఎ.రమ్యశ్రీ - 588 మార్కులు సాధించగా, 580 కి పైగా 7గురు , 570 కి పైగా 15 మంది, 560 కి పైగా
27 మంది, 550 కి పైగా 35 మంది, 500 కి పైగా 94 మంది విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారు
మా స్కూల్ ప్రత్యేకతలు
నిపుణులైన అధ్యాపక బృందం
క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యం
మినరల్ వాటర్ సదుపాయం
నిష్ణాతులైన వ్యక్తిత్వ వికాస నిపుణులచే శిక్షణ
మెంటల్ ఎబిలిటీ మరియు రీజనింగ్ స్కిల్స్
Seminar, Common Gathering and Quiz నిర్వహణ
6 నుండి 10వ తరగతి వరకు అబాకాస్ ట్రైనింగ్
నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందంచే IIT మరియు NEET ఫౌండేషన్
ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన
Smart Classes లో విద్యాబోధన
విశాలమైన ఆటస్థలం
Director Cum Principal
Name: L.K.Tripathy
Qualification : M.Sc., M.Phil., B.Ed.
Contact: 94408 64017
Director
Name: B.Vidhya Kant
Qualification : M.Sc., B.Ed.
Contact: 98489 23868
Director
Name: N.V.S.S.Sudhakar Varma
Qualification : M.Sc., B.Ed.
Contact: 83745 52277

*With best Compliments from:*

# S.V.K.P. ARTS & SCIENCE COLLEGE ASSOCIATION

**PENUGONDA – 534 320, W.G.Dt., A.P. (ESTD 1974)**



Sri Tadi Nagi Reddy
President



Dr. K. Ramachandra Raju, M.D.
Secretary & Correspondent



Sri Vuddagiri Lavakumar, B. Com.
Treasurer

AND GOVERNING BODY MEMBERS & GENERAL BODY MEMBERS

OUR INSTITUTIONS:

## S.V.K.P. & Dr. K.S. RAJU ARTS & SCIENCE COLLEGE (A)

Recognised by UGC as "College with Potential for Excellence"

Accredited by NAAC with 'A'

Phones : 08819-246126, 246926,9066365365. Email: svkp.penugonda@gmail.com

**ATTACHED WOMEN'S HOSTEL and SC & BC MEN'S HOSTEL**



**Dr. Y.V.V. APPA RAO,** M.Sc., Ph.D.,
Principal

*Courses Offered*

UG : B.A., Honours - (History), B.A., Honours - (Economics)
B.Sc., Honours - (Physics), B.Sc., Honours - (Chemistry)
B.Sc., Honours - (Computer Science) B.Sc., Honours - (Botany)
B.Sc., Honours - (Biotechnology), B.Sc., Honours - (Data Science)
B.Sc., Honours - (Mathematics)
B.Sc., Honours - (Electronics)
B.Sc., Honours - (Zoology),
B.Sc., Honours - (Artificial Intelligence)
B.Sc., Honours - (Quantum Technologies)
B.Com. Honours - (Computer Applications), BCA., Honours, B.Com., Honours - (General)

PG : MCA, MBA, M.Sc., Organic Chemistry, Zoology, Botany & Aquaculture

## S.V.K.P. & PITANI VENKANNA JUNIOR COLLEGE

Phones: 9441746125. Attached SC & BC Men's & Women's Hostel



Intermediate Courses : MPC (EM & TM), BiPC (EM & TM), HEC (EM & TM), CEC (EM & TM),

Vocational Courses : ACCOUNTING & TAXATION, ELECTRICAL TECHNICIAN (ET)
COMPUTER SCIENCE & ENGINEERING (CSE), PRINTING TECHNOLOGY (PTG)
ELECTRONICS & ENGINEERING TECHNICIAN (EET),
MEDICAL LAB TECHNICIAN (MLT), MULTIPURPOSE HEALTH WORKER (MPHW-F)

**K.V.R. SURYANARAYANA,** Principal



## S.V.K.P. & S.K.V.R GIRLS HIGH SCHOOL (TM & EM)

**I. PADMAVATHI,** B.Com., B.A., B.Ed.,
Head Mistresses

Phone : 08819-246931

Estd. 1986

# MONTESSORI SCHOOL & JUNIOR COLLEGE

RESIDENTIAL ENGLISH MEDIUM

**TANUKU,** Ph : 224255, 227556, 93942 24255

Director : **ANAPARTHI PRAKASA RAO**